ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -234 | పేజీలు - 12 | వెల - 03/- | గురువారం 4 డిసెంబర్ 2025



# దద్దరిల్లిన ఛత్తీస్‌గఢ్ అడవులు

**బస్తర్ అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్**

**12 మంది మావోయిస్టుల మృతదేహాలు స్వాధీనం**

**కాల్పుల్లో ముగ్గురు డీఆర్‌జీ జవాన్లు మృతి**

బస్తర్ **డిసెంబర్ 3, (రిపబ్లిక్ న్యూస్):** ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ డివిజన్‌లో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భీకరమైన ఎదురుకాల్పులు జరిగాయి. బీజాపూర్-దంతేవాడ అంతర్ జిల్లా సరిహద్దుల్లో జరిగిన ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఈ ఆపరేషన్‌లో ముగ్గురు డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ) సిబ్బంది కూడా ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు.



# ఆర్టీసీలో దివ్యాంగులకు ఉచిత ప్రయాణం

**అన్ని కమిటీల్లో దివ్యాంగులకు ఒకరికి అవకాశం**

**దివ్యాంగుల పెన్షన్ 6వేలకు పెంచిన ఘనత మాదే**

**రాష్ట్ర స్థాయిలో అమరావతిలో 'దివ్యాంగ్ భవన్' ఏర్పాటు**

**ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి**



విజయవాడ,**డిసెంబర్ 3, (రిపబ్లిక్ న్యూస్):** : ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ఇకపై దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కూటమి ప్రభుత్వం తరపున సీఎం.. 7 వరాలు ప్రకటించారు. స్థానిక సంస్థలు, కార్పొరేషన్లు, పబ్లిక్ సెక్టార్ ఎంటర్ ప్రైజెస్‌లో కనీసం ఒక దివ్యాంగ ప్రతినిధిని నామినేట్ చేస్తామని తెలిపారు. ఆర్థిక సబ్సిడీ పథకాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అందించినట్టుగానే దివ్యాంగులకు మళ్లీ ప్రారంభిస్తామని అన్నారు. శాప్ ద్వారా అన్ని క్రీడా కార్యక్రమాలు, టాలెంట్ డెవలప్‌మెంట్ స్కీములు దివ్యాంగులకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడతామన్నారు. దేశంలో ఎక్కడా కూడా పింఛన్లకు రూ.6 వేలు ఇచ్చే ప్రభుత్వం లేదని.. ఒక్క ఏపీలో మాత్రమే ఉందని చంద్రబాబు నాయుడు అన్నారు. రూ.3 వేల పింఛన్‌ను రూ.6వేలకు పెంచామని గుర్తుచేశారు. మిగతా 2లో...

# సంచార్ సాథీ యాప్‌పై వెనక్కి తగ్గిన కేంద్రం

**విపక్షాల ఆందోళన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం**

**ప్రీ-ఇన్‌స్టలేషన్ తప్పనిసరి కాదని స్పష్టీకరణ**

**ఈ యాప్ ద్వారా ఫోన్‌లలోని వ్యక్తిగత గోప్యతకు భంగమన్న విపక్షాలు**




**డిసెంబర్ 3, (రిపబ్లిక్ న్యూస్):** మొబైల్ ఫోన్‌లలో సంచార్ సాథీ యాప్ ప్రీ-ఇన్‌స్టలేషన్‌పై కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ప్రతిపక్షాల నుంచి వ్యతిరేకత వ్యక్తమైన నేపథ్యంలో, ఈ యాప్ ప్రీ-ఇన్‌స్టలేషన్ తప్పనిసరి కాదని కేంద్రం స్పష్టం చేసింది. ఈ మేరకు ముందస్తు ఇన్‌స్టలేషన్ ఉత్తర్వును వెనక్కి తీసుకుంది.
కొత్త స్మార్ట్‌ఫోన్‌లలో, అలాగే ఇప్పటికే ఉన్న పరికరాల్లో మిగతా 2లో...

# వలసలపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆ దేశాలే నష్టపోతాయి

**అమెరికా, ఐరోపా దేశాల్లో వలసలపై ఆంక్షలను తప్పుబట్టిన జైశంకర్**



**డిసెంబర్ 3, (రిపబ్లిక్ న్యూస్):** నైపుణ్యం కలిగిన ఉద్యోగుల ప్రవాహం ఇరుదేశాలకు ప్రయోజనమన్న జైశంకర్ పశ్చిమ దేశాలలోని వలస వ్యతిరేక విధానాలపై విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,మిగతా 2లో...



# విమానయాన రంగాన్ని కుదిపేసిన టెక్ గ్లిచ్..

**అమాడియస్ సాఫ్ట్‌వేర్ గ్లిచ్‌తో ఎయిర్‌పోర్టుల్లో జాప్యం**

**45 నిమిషాల పాటు నిలిచిపోయిన చెక్-ఇన్ సేవలు**

విమానయాన రంగానికి డిజిటల్ వెన్నెముక లాంటిది ఈ సాఫ్ట్‌వేర్
ఓ ప్రధాన విమానయాన సాఫ్ట్‌వేర్ సిస్టమ్‌లో కేవలం 45 నిమిషాల పాటు తలెత్తిన సాంకేతిక లోపం (గ్లిచ్) విమానాశ్రయాల్లో గందరగోళానికి దారితీసింది. చెక్-ఇన్ ప్రక్రియలు నెమ్మదించడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం సిస్టమ్ స్థిరంగా ఉందని, విమానాలు షెడ్యూల్ ప్రకారమేమిగతా 2లో...

# అమరావతి పేరుతో రియల్ వ్యాపారం

**తొలివిడత భూములతో రాజధాని ఎక్కడ**

**అప్పుడే రెండో విడతలో భూసేకరణ ఎవరి కోసం**

**చంద్రబాబు తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్ షర్మిల**



# గ్రామస్థాయి నుంచి అభివృద్ధి కమిటీలు

**అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి**

**జనసేన నేతల సమావేశంలో పవన్ దిశానిర్దేశం**



**మంగళగిరి,డిసెంబర్ 3, (రిపబ్లిక్ న్యూస్):** జనసేన పార్టీ నాయకులు, శ్రేణులు తమ పంచాయతీల నుంచి పార్లమెంట్ నియోజకవర్గం వరకు అభివృద్ధిలో భాగం కావాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో పార్టీ ముఖ్యనేతలతో పవన్ సమావేశం నిర్వహించారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడారు.మిగతా 2లో...

# కల్తీ మద్యం కేసు: జోగి రమేశ్‌కు 16 వరకు రిమాండ్

**ములకలచెరువు నకిలీ మద్యం కేసులో జోగి సోదరులను కోర్టుకు హాజరుపర్చిన పోలీసులు**

**రమేశ్‌కు 16 వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించిన కోర్టు**

**నెల్లూరు జైలు నుంచి పీటీ వారెంట్‌పై తంబళ్లపల్లెకు తరలింపు**




# ప్రధాని మోదీతో రేవంత్, భట్టి భేటీ... గ్లోబల్ సమిట్‌కు ఆహ్వానం

**కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తోనూ భేటీ అయిన తెలంగాణ బృందం**

**మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీని కూడా సదస్సుకు ఆహ్వానిస్తున్న సర్కార్**

**డిసెంబర్ 3, (రిపబ్లిక్ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దేశ రాజధాని ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా వారు తాజాగా ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ నెల 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించతలపెట్టిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్'కు మిగతా 2లో...




# ఇకమహానరగంగా హైదరాబాద్

**జిహెచ్‌ఎంసిలో 27 మున్సిపాటలిటీల విలీనం**

**మున్సిపల్ రికార్డులను స్వాధీనం**

**సిబ్బంది వివరాలు తెలియచేయాలని సూచనలు**

**జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ప్రత్యేక ఆదేశాలు జారీ**



# రైతు సమస్యలపైనే ప్రధాన దృష్టి

**రైతన్నకు అండగా ఉండడమే మా విధానం**

**నీటి వనరులు పెంచేందుకు అనేక ప్రయత్నాలు**

**గోదావరి జలాలను కృష్ణా నదికి కలిపి చూపాం**

**వైసిపి హయాంలో వ్యవసాయ రంగాన్ని భ్రష్టు పట్టించారు**

**నల్లజర్లలో రైతన్నా మీకోసంలో సిఎం చంద్రబాబు**



కాకినాడ,**డిసెంబర్ 3, (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఆధారిత రాష్ట్రం కనుక రైతుల సమస్యలపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నాం అని సిఎం చంద్రబాబు అన్నారు. రైతన్నకు అండగా ఉంటామనేది మా మొదటి నినాదం అన్నారు.. నీటి వనరులు పెంచేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు.మిగతా 2లో...

# గ్రామస్థాయి నుంచి అభివృద్ధి కమిటీలు

(మొదటి పేజీ తరువాయి)

తమ ప్రాంత అభివృద్ధిలో అక్కడ అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో క్రియాశీలకంగా వ్యవహరించేలా పార్టీ శ్రేణులను ముందుకు తీసుకువెళ్దామన్నారు. జనసేన పార్టీ కమిటీల నిర్మాణంలో భాగంగామన్నారు. గ్రామ స్థాయిలో అయిదుగురు సభ్యులతో కమిటీని నియమించాలని, వారు గ్రామాభివృద్ధిలో భాగమయ్యేలా చేద్దామని తెలిపారు. అదే విధంగా మండల, అసెంబ్లీ, లోక్ సభ నియోజకవర్గాల అభివృద్ధిపై ఆయా కమిటీలు దృష్టి కేంద్రీకరించేలా ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్ర స్థాయి వరకూ జనసేన పొందిన నామినేటెడ్ పదవుల వివరాలను పరిశీలించారు పవన్ కల్యాణ్. మిగిలిన పదవుల భర్తీపై పలు సూచనలు చేశారు. కూటమి ధర్మాన్ని అనుసరించి ముందుకు వెళ్లడంతోపాటు, పార్టీ కోసం చిత్తశుద్ధితో పని చేసినవారికి వివిధ దశల్లో గుర్తింపు, బాధ్యతలను అందించే దిశగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. పార్టీ కమిటీల నియామకంపై పవన్ పలు సూచనలు ఇచ్చారు. పవన్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ స్థాయి నుంచి నియోజక వర్గ స్థాయి వరకూ పార్టీ కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలకు అయిదుగురు చొప్పున సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేయాలి. ఆ సభ్యులు స్థానికంగా అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలి. ఇప్పటికే పైలెట్ ప్రాజెక్ట్ గా పిఠాపురంలో నియోజకవర్గ స్థాయిలో అయిదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటైంది.. ఆ కమిటీ పని తీరును మదింపు చేసి రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, మండల, నియోజకవర్గ కమిటీలు రూపకల్పన చేయాలి. పార్టీ అంతర్గత వ్యవహారాలకు సంబంధించి నెలకొనే అంశాలను పరిష్కరించేందుకు ఉద్దేశించిన కాన్ ఫ్లిక్ట్ మేనేజ్మెంట్ విభాగాన్ని కేంద్ర కార్యాలయం నుంచే పర్యవేక్షించాలి. ఈ విభాగంలో 11 మంది వరకు సభ్యులను నియమించాలి. ఈ విభాగం ముందుకు వచ్చే అంశం ప్రాధాన్యం, తీవ్రతను బట్టి ముగ్గురు లేదా మొత్తం విభాగంలోని సభ్యులు చర్చించి పరిష్కరించాలని పార్టీ అధినేత పవన్ దిశానిర్దేశర చేశారు. ఇకపై ప్రతి కమిటీలో మహిళలకు స్థానం కల్పించాలని స్పష్టం చేశారు. అయిదుగురు సభ్యులు ఉండే కమిటీలో తప్పనిసరిగా ఒకరు, గరిష్టంగా ఇద్దరు వీర మహిళలు సభ్యులుగా ఉండాలి.. 11మంది సభ్యులు ఉండే కమిటీ ముగ్గురు వీర మహిళలకు స్థానం ఇస్తూ కమిటీలు ఉండాలని నిర్ణయించారు.

# దద్దరిల్లిన ఛత్తీస్‌గఢ్ అడవులు

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమ బస్తర్ డివిజన్ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలపై సమాచారం అందడంతో భద్రతా బలగాలు కూంబింగ్ ప్రారంభించాయి. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు హతమయ్యారు. ముగ్గురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. మృతదేహాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరణించిన జవాన్లను హెడ్ కానిస్టేబుల్ మోను వాదారి, కానిస్టేబుల్ దుకారు గొండే, జవాన్ రమేష్ సోడిగా గుర్తించారు. గాయపడిన మరో ఇద్దరు సిబ్బందిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు.ఘటనా స్థలం నుంచి ఎస్ఎల్ఆర్, ఇన్సాస్, 303 రైఫిళ్లు వంటి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతాన్ని భద్రతా బలగాలు చుట్టుముట్టి, అదనపు బలగాలతో గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. ఈ ఆపరేషన్‌పై బీజాపూర్ ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్ మాట్లాడుతూ, ప్రస్తుతం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నందున పూర్తి వివరాలను వెల్లడించలేమని తెలిపారు.

# సంచార్ సాథీ యాప్‌పై వెనక్కి తగ్గిన కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

పరికరాల్లో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ ద్వారా సంచార్ సాథీ యాప్‌ను ప్రీ-ఇన్‌స్టాల్ చేయాలని టెలికమ్యూనికేషన్స్ విభాగం (డీవోటీ) నవంబర్ 28న ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ఈ నిర్ణయంపై ఇప్పుడు కేంద్రం వెనక్కి తగ్గింది.సైబర్ నేరాల నుంచి రక్షణ కోసం సంచార్ సాథీ యాప్‌ను ముందస్తుగానే ఇన్‌స్టాల్ చేసి ఇవ్వాలన్న కేంద్రం ఆదేశాలు దుమారం రేపాయి. ఇది ప్రజల వ్యక్తిగత జీవితాల్లోకి చొరబడటమేనని ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేశాయి. అయితే, యాప్‌ను ఇన్‌స్టాల్ చేసినప్పటికీ, వినియోగదారులు తొలగించుకోవచ్చని, రిజిస్టర్ అయిన తర్వాతే అది పనిచేయడం ప్రారంభిస్తుందని ప్రభుత్వం వివరణ ఇచ్చింది. అయినప్పటికీ, ప్రతిపక్షాలు తమ ఆందోళనను కొనసాగించాయి. ఇదిలా ఉండగా, ఇప్పటికే 1.5 కోట్ల మందికి పైగా సంచార్ సాథీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు.

## వలసలపై ఆంక్షలు విధిస్తే ఆ దేశాలే నష్టపోతాయి

(మొదటి పేజీ తరువాయి)

అమెరికా, ఐరోపా దేశాల్లో వలసలపై ఆంక్షలను తప్పుబట్టారు. వలసలు, నైపుణ్యం కలిగిన ఉద్యోగులపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆయా దేశాల సొంత ప్రయోజనాలే దెబ్బతినే అవకాశం ఉందని, వారే నష్టపోతారని హెచ్చరించారు.చాలా సందర్భాల్లో వారే ఈ సమస్యను సృష్టించారని, కాబట్టి స్వయంగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతిభా ప్రవాహానికి అడ్డంకులు ఏర్పరచడం సరికాదని అభిప్రాయపడ్డారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగుల రాకపోకలకు, ఆయా దేశాల్లోని సంక్షోభానికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. వలసలకు సంబంధించి అమెరికా, ఐరోపా దేశాల్లో ఏమైనా ఆందోళనలు ఉంటే అవి ఆ దేశాలు అమలు చేసిన దీర్ఘకాలిక విధానాల ఫలితమే అన్నారు.గత రెండు దశాబ్దాలలో ఉద్దేశపూర్వకంగా, అన్నీ తెలిసే తమ వ్యాపారాలను వ్యూహాత్మకంగా విదేశాలకు విస్తరించాయని ఆయన పేర్కొన్నారు. కాబట్టి ఈ సమస్యకు స్వయంగా వారే పరిష్కార మార్గాలు చూపించాలని అన్నారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగుల ప్రవాహం ఇరు దేశాలకు ప్రయోజనమని వారు గుర్తించాలని ఆయన అన్నారు. ప్రపంచం ఆధునాతన తయారీ రంగం వైపు మళ్లుతున్న కొద్దీ, నైపుణ్యం కలిగిన ప్రతిభ అవసరం పెరుగుతుందని అన్నారు. ఏ దేశం కూడా స్వయంగా సరిపడా సంఖ్యలో నిపుణులను వేగంగా తయారు చేయలేదని అన్నారు

## ప్రధాని మోదీతో రేవంత్, భట్టి భేటీ...

(మొదటి పేజీ తరువాయి)

హాజరు కావాలని ప్రధానిని వారు సాదరంగా ఆహ్వానించారు.

అంతకుముందు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తోనూ భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఢిల్లీ పర్యటనలో భాగంగా మరికొందరు కేంద్ర మంత్రులను, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కూడా కలిసి సదస్సుకు ఆహ్వానించనున్నారు.కాగా, మంగళవారం రాత్రి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ఆయన నివాసంలో కలిసిన రేవంత్ రెడ్డి, గ్లోబల్ సమిట్‌కు తప్పకుండా హాజరు కావాలని కోరారు. తెలంగాణ ప్రతిష్ఠను ప్రపంచానికి చాటేలా ఈ సదస్సును విజయవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృతంగా ఏర్పాట్లు చేస్తోంది.

# ఇకమహానరగంగా హైదరాబాద్

హైదరాబాద్,**డిసెంబర్ 3, (రిపబ్లిక్ న్యూస్):** ):గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో 27 మున్సిపాలిటీల విలీనం పక్రియ వేగవంతం అయింది. ఇప్పటికే ప్రభుత్వం పంపిన ఆర్డినెన్సుకు గవర్నర్ ఆమోదం తెలిపారు. ప్రత్యేక ఆదేశాలను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ జారీ చేశారు. 27 మున్సిపాలిటీల్లో రికార్డులను స్వాధీనం చేసుకోవాలని డిప్యూటీ మున్సిపల్ కమిషనర్లకు ఆదేశాలు ఇచ్చారు. జోనల్ కమిషనర్ పర్యవేక్షణలో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్లు రికార్డ్స్ స్వాధీనం చేసుకోవడంతో పాటు ప్రత్యేకంగా రికార్డ్స్ ప్రొఫార్మ రూపొందించాలని తెలిపారు. ఇక, 27 మున్సిపాలిటీల్లో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్, జోనల్ కమిషనర్ల బాధ్యతల జాబితాను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రేటర్ లో విలీనం అయ్యే 27 మున్సిపాలిటీలలో ఉన్న సిబ్బంది వివరాలను తక్షణమే అందించాలని పేర్కొన్నారు. రెగ్యులర్ ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది పూర్తి వివరాలు సమర్పించాల్సిందిగా లేఖ రాశారు. జీహెచ్ఎంసీలో మున్సిపాలిటీల పక్రియ వేగవంతం చేసేందుకు అత్యవసరంగా ఈ డేటాను కోరినట్లు కమిషనర్ లేఖలో స్పష్టం చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది.

# విమానయాన రంగాన్ని కుదిపేసిన టెక్ గ్లిచ్..

(మొదటి పేజీ తరువాయి)

నడుస్తున్నాయని ఎయిర్ ఇండియా తర్వాత ధ్రువీకరించింది.విమానయాన పరిశ్రమలో విస్తృతంగా ఉపయోగించే 'అమాడియస్' అనే సాఫ్ట్‌వేర్‌లోనే ఈ సమస్య తలెత్తినట్లు విమానయాన సంస్థలు తెలిపాయి. ప్రపంచంలోని అతిపెద్ద ట్రావెల్-టెక్నాలజీ ప్లాట్‌ఫామ్‌లలో అమాడియస్ ఒకటి. టికెట్ బుకింగ్, చెక్-ఇన్, సీట్ల కేటాయింపు, బోర్డింగ్, డిపార్చర్ కంట్రోల్ వరకు అన్ని కీలక కార్యకలాపాలను నిర్వహించడానికి విమానయాన సంస్థలు దీనిపైనే ఆధారపడతాయి. ఇది విమానయాన సంస్థలకు ఒక డిజిటల్ వెన్నెముక లాంటిది.ప్రక్రియపై ప్రభావం పడుతుంది. ప్రస్తుతానికి సమస్య పరిష్కారమైనప్పటికీ, ఆధునిక విమాన ప్రయాణాలు ఇలాంటి సంక్లిష్ట టెక్నాలజీపై ఎంతగా ఆధారపడి ఉన్నాయో ఈ సంఘటన స్పష్టం చేస్తోంది.

# ఆర్టీసీలో దివ్యాంగులకు ఉచిత ప్రయాణం

(మొదటి పేజీ తరువాయి)

63లక్షల 50వేల మందికి ప్రతి నెలా ఒకటో తేదీనే ఇళ్లకు వెళ్లి పెన్షన్ ఇస్తున్నామని వివరించారు. దివ్యాంగులపై తమ ప్రభుత్వానికి ఉన్న కమిట్‌మెంట్ ఇదని పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతులు కాబట్టే... అనేక రంగాల్లో రాణిస్తున్నారని చెప్పుకొచ్చారు.బహుళ అంతస్తులు కలిగిన ప్రభుత్వ హౌసింగ్ ప్రాజెక్టుల్లో దివ్యాంగులకు గ్రౌండ్ ఫ్లోర్ కేటాయిస్తామని వెల్లడించారు. బాపట్లలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కాలేజీతో పాటు వినికిడి లోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక డిగ్రీ కాలేజీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలు, హాస్టల్స్‌లో చదివే దివ్యాంగ విద్యార్థులకు అదే చోట సామాజిక భద్రతా పెన్షన్ పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర స్థాయిలో అమరావతిలో 'దివ్యాంగ్ భవన్' ఏర్పాటు చేస్తామన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం నిర్వహించారు. 'ఏడాదికి రూ.6వేలకోట్లు పెన్షన్ రూపంలో అందిస్తున్నాం. బ్యాక్ లాగ్ పోస్టులకు స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ పొడిగిస్తున్నాం.ఎన్ని అడ్డంకులు ఉన్నా వైకల్యం అడ్డుకాదని ఇక్కడ ఉన్న కొంతమంది నిరూపించారు. అలాంటి ఆదర్శవంతులను అభినందించాలి. ఆశీర్వదించాలి. దృష్టి లోపం ఉన్నా కరుణా కుమారి పట్టుదలతో రాణించి అవార్డు సాధించారు. అంతర్జాతీయ ప్రపంచ కప్ క్రికెట్ 42 పరుగులు సాధించి భారత్‌కు కప్ అందించింది. ఆమె ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్‌లో చదివి ఈ స్థాయికి చేరిందంటే నేను గర్విస్తున్నా. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని స్ఫూర్తి పొందాలి. అజయ్ కుమార్ రెడ్డి అర్జున అవార్డు సాధించడం గొప్ప విషయం. కర్ణాటక తరపున ఆడిన దీపిక మన రాష్ట్రంలో పుట్టారు. కంటి చూపు పోయినా అధైర్య పడకుండా క్రికెట్‌లో, వంద మీటర్ల పరుగులో రాణించారు.నేడు మెగాడీఎస్సీ ద్వారా 2వేలకు పైగా పోస్టులను భర్తీ చేస్తున్నాం. ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా బస్సు ప్రయాణం సదుపాయం కల్పిస్తున్నాం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'విశాఖపట్నంలో నేషనల్ సెంటర్ పర్ డిజేబుల్ స్పోర్ట్స్‌ను ఏర్పాటు చేస్తున్నాం. కరుణ కుమారికి ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ తరపున రూ. 5లక్షలు, మరో రూ. 5 లక్షలు, అంధుల క్రికెట్ అసియేషన్ ఒక లక్షతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.15లక్షలు, ఇళ్లు కట్టిస్తున్నాం. అజయ్ కుమార్ రెడ్డికి ప్రభుత్వం తరపున రూ.2 లక్షలు, ఎసీఏ తరపున లక్ష ఇస్తున్నాం. దీపికకు రూ.10 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది. ఇంద్రధనస్సు రంగుల్లా మీ జీవితాలు బాగుండాలని, ఏడు వరాలు ఇస్తున్నాం. దివ్యాంగులు అందరికీ ఉచిత ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నాం. స్థానిక సంస్థల్లో గెలుస్తారు.. ఓటమి చెందితే.. ఎక్స్ అఫీషియో సభ్యులుగా ప్రాధాన్యత ఇస్తాం.ప్రజాసేవకు దివ్యాంగులు అన్ని విధాలా సమర్థులని చెప్పేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాం. ఎస్సీ, ఎస్టీ మైనారిటీలకు ఇచ్చేలా దివ్యాంగులకు కూడా రూ.19 కోట్లు కేటాయించి రుణాలు ఇస్తాం. క్రీడల్లో రాణించేలా అన్ని విధాలా ప్రోత్సహిస్తాం. టిడ్కో ఇళ్లు ఎక్కడ ఇచ్చినా.. గ్రౌండ్ ఎ÷-లోర్‌లో ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం. వినికిడి లోపం ఉన్న వారికి ప్రత్యేక డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేస్తాం. రెసిడెన్షియల్ విద్యార్థులు ఎక్కడ ఉంటే అక్కడకు వచ్చి పెన్షన్ ఇచ్చే ఏర్పాటు చేస్తాం' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అమరావతితో సహా అన్ని జిల్లాల్లో విభిన్న ప్రతిభావంతుల కోసం ఒక భవనం ఏర్పాటు చేస్తాం. విభిన్న ప్రతిభావంతుల భవన్‌లో మీరు కార్యక్రమాలు చేసుకోవచ్చు. ప్రజా రాజధాని అమరావతిలో స్వేచ్ఛగా తిరిగేలా ఏర్పాట్లు చేస్తాం. మీకు అండగా, తోడుగా నేను ఉంటా.. మిమ్మలను ముందుకు నడిపిస్తా. ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లండి.. మిమ్మలను ఆదుకునే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ఎంత బిజీగా ఉన్నా మీతో మమేకం అయ్యి, మీకు ధైర్యం చెప్పాలనే ఉద్దేశంతోనే ఈకార్యక్రమానికి వచ్చాను. 2019 నుంచ 2024 మధ్య ఎప్పుడైనా ఇలాంటి కార్యక్రమాలు చూశారా.. దివ్యాంగులకు సభ పెట్టారా అని అడుగుతున్నా. ఒక్క రూపాయి అయినా మీకు సాయం చేశారా ఆలోచన చేయండి. దివ్యాంగులపై కక్ష కట్టి దాడులు చేశారు తప్ప.. మిమ్మలను ఆదుకోలేదు. నేను మీకు అండగా ఉంటాను.. తప్పకుండా మీకు ప్రభుత్వం అన్ని విధాలా చేయూతను ఇస్తుంది' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.కార్యక్రమంలో సీఎంతో పాటు మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి, పెద్దఎత్తున విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారు.

# అమరావతి పేరుతో రియల్ వ్యాపారం

**చంద్రబాబు తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్ షర్మిల**

విజయవాడ,**డిసెంబర్ 3, (రిపబ్లిక్ న్యూస్):** :మింగ మెతుకు లేదు..మీసాలకు సంపెంగ నూనెలా ఉంది ముఖ్యమంత్రి చంద్రబాబు గారి తీరు అని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించారు. తొలి విడత సేకరించిన 54 వేల ఎకరాల్లో వరల్డ్ క్లాస్ నగరం అమరావతి ఎక్కడ అన్నారు. ఐకానిక్ సముదాయాల నిర్మాణాలేవి? రైతుల నుంచి తీసుకున్న 34 వేల ఎకరాల్లో 29 వేల మంది రైతులకు ఇచ్చిన హామీల సంగతేంటని ప్రశ్నించారు. 217 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఒక్క కిలోమీటర్ అయినా నిర్మాణం జరిగిందా అన్నారు. కళ్ళముందు సింగపూర్, జపాన్, ఢిల్లీ నగరాలు కనిపిస్తున్నట్లు, అమరావతి విశ్వనగరంలో ఇక భూములు లేనట్లు అప్పుడే రెండో విడత 16 వేల ఎకరాల భూ సేకరణ మొదలు పెడతారా ? ఇది రియల్ ఎస్టేట్ మాఫియా కాకుంటే మరేంటని నిలదీసారు. అదానీ,అంబానీ కి బాకీ పడ్డారని భూములు సేకరిస్తున్నారా అని నిలదీసారు. ముంబాయి ఛత్రపతి విమానాశ్రయం 1850 ఎకరాలు.. భోగాపురం 2200 ఎకరాలు. మరి అమరావతికి 5 వేల ఎకరాలు ఎందుకని అన్నారు. బీజింగ్,లండన్ లలో ఒలంపిక్స్ నిర్వహించే స్పోర్ట్స్ సిటీలు 150 ఎకరాల విస్తీర్ణమే. మరి అమరావతి స్పోర్ట్స్ సిటీకి 2500 ఎకరాలు ఎందుకు ? గడిచిన 11 ఏళ్లలో ఒక్క పరిశ్రమ రాని అమరావతిలో స్మార్ట్ ఇండస్ట్రీల కోసం భూములు అంటే నమ్మశక్యమేనా ?రాజధాని భూములపై వెంటనే శ్వేతపత్రం ఇవ్వాలి. మలివిడత భూ సేకరణపై అనుమానాలను నివృత్తి చేయాలి. అఖిలపక్షాన్ని వెంటనే పిలవాలి. అమరావతి విశ్వనగరం అవ్వాలనేది మా ఆకాంక్ష. తొలివిడతలో సేకరించిన భూముల్లో రాజధాని కట్టకుండా మలి విడత భూములు ఇవ్వాలని, లేకుంటే మున్సిపాలిటీ అవుతుందని రైతులను బ్లాక్ మెయిల్ చేయడం దారుణం. ఇది భూములు ఇచ్చిన 29 వేల మంది రైతులను మోసం చేయడమే. రెండో విడత భూ సేకరణను కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. రాజధానికి లక్ష కోట్ల అప్పులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. అమరావతి నిర్మాణం కేంద్రం భాద్యత. రాజధాని విభజన హామీ. స్వయంగా కేంద్ర ఆర్థిక మంత్రి గారు రాష్ట్రానికి వస్తే, రాజధానికి సహాయం అడగాల్సిన పేరు శాలువాలు కప్పి, ఆహా ఓహో అని డప్పు కొడతారా ? అమరావతి పేరుతో చేసే అప్పులు జీవితాలలో తీరేవేనా అని సూటిగా ప్రశ్నించారు.

# కల్తీ మద్యం కేసు: జోగి రమేశ్‌కు 16 వరకు రిమాండ్

**ములకలచెరువు నకిలీ మద్యం కేసులో జోగి సోదరులను కోర్టుకు హాజరుపర్చిన పోలీసులు**

**రమేశ్‌కు 16 వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించిన కోర్టు**

**నెల్లూరు జైలు నుంచి పీటీ వారెంట్‌పై తంబళ్లపల్లెకు తరలింపు**

విజయవాడ,**డిసెంబర్ 3, (రిపబ్లిక్ న్యూస్):** నకిలీ మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్, ఆయన సోదరుడు జోగి రామును పోలీసులు తంబళ్లపల్లె కోర్టులో హాజరుపరిచారు. ములకలచెరువు నకిలీ మద్యం కేసుకు సంబంధించి విచారణ జరిపిన న్యాయమూర్తి, జోగి సోదరులిద్దరికీ ఈనెల 16వ తేదీ వరకు జ్యుడీషియల్



రిమాండ్ విధించారు. ఇటీవల ఈ కేసులో జోగి రమేశ్‌ను ఏ-32గా, ఆయన సోదరుడు రామును ఏ-33గా చేర్చిన ఎక్సైజ్ పోలీసులు, తంబళ్లపల్లె జూనియర్ సివిల్ కోర్టులో మెమో దాఖలు చేశారు. దీంతో కోర్టు పీటీ వారెంట్‌కు అనుమతినిచ్చింది. దీంతో ఇప్పటికే ఇబ్రహీంపట్నం నకిలీ మద్యం కేసులో అరెస్టయి నెల్లూరు సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న జోగి సోదరులను, పీటీ వారెంట్‌పై భారీ భద్రత మధ్య తంబళ్లపల్లె కోర్టులో హాజరుపర్చారు. విచారణ అనంతరం న్యాయాధికారి ఉమర్ ఫరూక్ రిమాండ్ విధించడంతో, వారిని తిరిగి నెల్లూరు జైలుకు తరలించారు. ఈ సందర్భంగా జోగి రమేశ్‌ను కలిసేందుకు తంబళ్లపల్లె వైసీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, మదనపల్లె వైసీపీ ఇన్‌చార్జి నిస్సార్ అహమ్మద్ కోర్టు వద్దకు చేరుకున్నారు. నిందితులతో మాట్లాడొద్దని పోలీసులు సూచించినా, కోర్టు నుంచి బయటకు వస్తున్న రమేశ్‌ను ఎమ్మెల్యే పలకరించారు.

# రైతు సమస్యలపైనే ప్రధాన దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

తూర్పు గోదావరి జిల్లా నల్లజర్లలో సీఎం చంద్రబాబు బుధరం పర్యటించారు. 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో భాగంగా రైతులు, రైతు కుటుంబాలతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. ప్రభుత్వ పంచ సూత్రాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించి.. అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం పరిశీలించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడారు. అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చాం.. అమలు చేస్తున్నాం. ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం. సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అయ్యింది. గోదావరి జలాలను కృష్ణా నదికి కలిపాం. రాబోయే రోజుల్లో గోదావరిని వంశధారకు కలుపుతాం. పెన్నా వరకూ తీసుకెళ్తాం. విద్యుత్ ఛార్జీలను పెంచేది లేదని మరోసారి స్పష్టం చేస్తున్నా. ఛార్జీలను పెంచకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తాం అని అన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఈ సదర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో వ్యవసాయం అస్తవ్యస్థం అయ్యిందని విమర్శలు చేశారు. వైసీపీ హయాంలో భూ రికార్డులు తారుమారు చేశారని ఆరోపించారు. ఇష్టం ఉంటే భూరికార్డులు అలాగే ఉంచారని.. భూములు కబ్జా చేయాలనుకుంటే 22ఏ విధానం అనుసరించారని ఆరోపించారు. వైసీపీ నేతలు ప్రభుత్వ భూములను ఆక్రమించారని విమర్శించారు. గత జగన్ ప్రభుత్వం పశువులకు దాణా కూడా ఇవ్వలేదు. వైసీపీ అక్రమాలను అరికట్టేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పవన్ కల్యాణ్‌లతో కూటమి కట్టి ఎన్నికలకు వెళ్లామని గుర్తుచేశారు. చరిత్రలో ఎప్పుడు లేనంతగా రికార్డు సీట్లను తమకు ప్రజలు ఇచ్చారని




చెప్పుకొచ్చారు. 90 శాతం సీట్లను తమకు ప్రజలు ఇచ్చారని గుర్తుచేశారు. మొదటగా రైతుల సమస్యలు పరిష్కరించాలని అనుకున్నామని దాని తర్వాత మిగతా సమస్యలపై దృష్టి సారించామని తెలిపారు. వ్యవసాయంలో ప్రభుత్వానికి ఆదాయం వస్తోందని పేర్కొన్నారు. వ్యవసాయం ద్వారా రాష్ట్రానికి ఆరు శాతం ఆదాయం వస్తుంది. వ్యవసాయంలో ఖర్చులెక్కువ ఆదాయం తక్కువ. వ్యవసాయమే మన బలం.. ఈరంగంలో అనేక సమస్యలు వస్తున్నాయి. వ్యవసాయంలో జూదం వద్దు. సమస్యలు అన్ని ఒకేసారి పరిష్కారం అయిపోతాయని భావించి ముందుకు వెళ్తే, నష్టపోయే పరిస్థితి వస్తుంది. రైతుల్లో కూడా మార్పు రావాలి. మేము రూపాయి ఇస్తే, మీరు రుపాయి ఖర్చుపెట్టాలి. చదువుకునే పిల్లలు కూడా వ్యవసాయం అంటే పొలాల నుంచే నేర్చుకోవాలి. ప్రస్తుతం వ్యవసాయ పనులు చేయడానికి ప్రజలు ముందుకు రావడం లేదు.. అందుకే యాంత్రికరణ జరగాలి. మీరు పండించే పంట విలువ ఇక్కడ పరిస్థితిపై ఆధారపడి ఉండదు. ఇతర దేశాలు, ఇతర ప్రాంతాల్లో జరిగే పరిణామాలపై ఆధారపడి ఉంటాయి. రైతులకు గిట్టుబాటు ధర రావాలి.. ఆదాయం పెరగాలి. ఇప్పుడు ఉభయ గోదావరి జిల్లాల వాసులతో పాటు రాయలసీమ వాసులకు డయాబెటిస్



వస్తోంది. రాష్ట్రాన్ని ఒక మోడల్ స్టేట్‌గా మారుస్తాం. విశాఖపట్నం సమ్మిట్‌లో ఎప్పుడూ రానంత పెట్టుబడులు వచ్చాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.. జఠిలమైన వ్యవసాయ సమస్య పరిష్కరించడానికి ఐదు సూత్రాలు అమలు చేస్తున్నాం. ఇందులో భాగంగానే నీటి భద్రత కల్పించాలని భావించాం. గంగా, కావేరి నదులను అనుసంధానం చేయాలని అప్పుడే నిర్ణయించాం. ఇప్పట్లో సాధ్యం కాదని, కనీసం మన రాష్ట్రంలో నదులను అనుసంధానం చేయాలని నిర్ణయించాం. గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు ఎట్టి పరిస్థితుల్లోనైనా తరలిస్తాం. భూమిని జలాశయంగా చేసి, భూగర్భ జలాలు పెంచితే నీటి సమస్య ఉండదు. నేను చాలా సమస్యలు పరిష్కరించగలను. రైతుల సమస్యలు పరిష్కరించడానికి కొంత సమయం పడుతుంది. గతంలో రాష్ట్రాన్ని అస్తవ్యస్థం చేశారు. కరెంటు చార్జీలను పెంచబోం. గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేస్తున్నాం. పెన్నా నది వరకు తీసుకువెళ్తాం. ప్రతీ ఎకరానికి నీరు అందేలా చేస్తాం. ఏపీలో తాగడానికి, వ్యవసాయానికి, పారిశ్రామికరంగానికి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటాం' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంతెరి అచ్చన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

## దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి ఫరూక్.

**1000 మంది దివ్యాంగులకు నూతన దుస్తుల పంపిణీ**

**కుట్టు మిషన్లు, చక్రాల కుర్చీలు, వినికిడి యంత్రాలు, చంక కర్రల పంపిణీ.**

**దివ్యాంగ విద్యార్థులకు ఉపకార వేతనాలు**

**ప్రత్యేక పాఠశాలల బాలలకు 300 నిత్యావసర వస్తువుల కిట్ల పంపిణీ**

**దీర్ఘకాలిక జబ్బుల దివ్యాంగులకు నెలవారీ మందులు, ఐఎంఏ ఉచిత ఆరోగ్య కార్డులు పంపిణీ**

**సహకారం అందజేసిన ఐఎంఏ నంద్యాల వైద్యులు, లయన్స్ క్లబ్ నంద్యాల సభ్యులు, పట్టణ ప్రముఖులు**







**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 3,(రిపబ్లిక్ న్యూస్):** బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని, స్థానిక ఎన్టీఆర్ పురపాలక టౌన్ హాల్ నందు నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, ఐఎంఏ నంద్యాల,లయన్స్ క్లబ్ నంద్యాల సహకారంతో భారీ సేవా కార్యక్రమాలు నిర్వహించారు.నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, అధ్యక్షులు ఎం.పీ.వి. రమణయ్యల నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు 1000 మంది దివ్యాంగులు నంద్యాల జిల్లా పలు ప్రాంతాల నుండి ఉత్సాహంతో వచ్చి పాల్గొన్నారు.

ఐదు లక్షల రూపాయల విలువ చేసే సేవా కార్యక్రమాలు:

1000 మందికి నూతన దుస్తుల,ఆరు కుట్టు మిషన్లు, 5 చక్రాల కుర్చీలు,5 వినికిడి యంత్రాలు,10 మందికి చంక కర్రలు, 11 మంది దివ్యాంగ విద్యార్థులకు 1500 చొప్పున ఉపకార వేతనాలు, దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న 20 మంది దివ్యాంగులకు 20వేల రూపాయల విలువ చేసే నెలవారి మందులు, నంద్యాల పరిసర ప్రాంతాల్లో ఉన్న ఆరు ప్రత్యేక పాఠశాలల బాలలకు 300 నిత్యావసర వస్తువుల కిట్లు , ఐఎంఏ ఉచిత ఆరోగ్య కార్డులు పంపిణీ చేశారు.


ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. ప్రభుత్వంలోకి రాగానే 3000 రూపాయల దివ్యాంగుల పెన్షన్ 6000కు పెంచడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిధులు అన్ని స్థాయిలలో ఐదు శాతం నిధులు దివ్యాంగుల సంక్షేమానికి ఖర్చు చేయవలసిన అవసరం ఉందని అన్నారు. నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ద్వారా డాక్టర్ రవి కృష్ణ, రమణయ్య దివ్యాంగుల కోసం పాతిక సంవత్సరాలుగా చేస్తున్న కృషి విశిష్టమైనదని ప్రశంసించారు. దివ్యాంగులకు ఇండ్లు ఇళ్ల స్థలాల కేటాయింపులో వారికి ప్రత్యేక కేటాయింపు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, ప్రాజెక్ట్ టైగర్ ఫీల్డ్ డైరెక్టర్ విజయకుమార్,రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ గోపాలకృష్ణ, వైస్ గవర్నర్ విరూపాక్ష రెడ్డి, మాజీ ఆంధ్ర ప్రదేశ్ లయన్స్ చైర్మన్ ఏవిఆర్ ప్రసాద్,ఐఎంఏ నంద్యాల మాజీ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు, అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ, రాష్ట్ర ఎన్నికల కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్,జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భవనాశి నాగ మహేష్,ప్రముఖ వైద్యులు సహదేవుడు, లక్ష్మీ సౌజన్య, నాగమణి,మాధవి, వసుధ, అరిఫా భాను, అరుణకుమారి,డాక్టర్ రవి కృష్ణ సతీమణి సునంద పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు మాట్లాడుతూ దివ్యాంగుల సేవ విశ్వ మానవ సేవగా భావించాలని, మానవసేవే మాధవ సేవ అని , దివ్యాంగుల పట్ల జాలి పడడం కాకుండా వారు ఆత్మవిశ్వాసంతో స్వశక్తితో పైకి రావడానికి సమాజం తన వంతు చేయూత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. దివ్యాంగులు నిరుత్సాహపడకుండా ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలని కోరారు.నంద్యాల జిల్లా దివ్యాంగుల

సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ,అధ్యక్షులు ఎంపీ వి రమణయ్య మాట్లాడుతూ

దివ్యాంగుల సంక్షేమ సంఘం 365 రోజులు దివ్యాంగులకు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించడమే కాకుండా లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ పర్యటన సందర్భంగా పలు ఉపకరణాలు అందజేస్తున్నామని, ప్రతినెలా దీర్ఘకాలిక జబ్బులతో బాధపడే దివ్యాంగులకు ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి, దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి సంఘం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.ప్రభుత్వం ద్వారా అందవలసిన సహాయ సహకారాలు అందుకోవడానికి అవసరమైన సలహాలు సూచనలు కార్యాలయంలో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

సేవా కార్యక్రమాలకుసహకరించిన దాతలు: డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి, డాక్టర్ మధుసూదనరావు, వెదుర్ల రామచంద్రరావు,డాక్టర్ లక్ష్మీ సౌజన్య, డాక్టర్ కల్పన, డాక్టర్ రాకేష్ రెడ్డి, డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి,భవనాసి వాసు, నాగ మహేష్ ,డాక్టర్ పనీల్, వర్ధన్ శెట్టి రాజారాం, డాక్టర్ నర్మద, లాలి స్వామి, తోట శ్రీనివాస్ ,రామన్న, పోసిన సుబ్బారావు, రవి ప్రకాష్, సిరిగిరి రమేష్, డాక్టర్ తారకేశ్వర్ రెడ్డి, డాక్టర్ వినోద్, వెంకటేశ్వర్లు, డాక్టర్ అనిల్ కుమార్ ,డాక్టర్ భార్గవర్ధన్ రెడ్డి, మహేశ్వరరెడ్డి ,డాక్టర్ విజయబాబు, డాక్టర్ పాండురంగారావు, కసెట్టి చంద్రశేఖర్ , కసెట్టి వేణుమాధవ్ ,శ్రీకాంత్, డాక్టర్ హరినాథ్ రెడ్డి ,పబ్బ తులసి కృష్ణ, డాక్టర్ భార్గవరెడ్డి , సిసింద్రీ ఆసుపత్రి డాక్టర్ మధుసూదన్ రెడ్డి ,డాక్టర్ సురేంద్రనాథ్ రెడ్డి, ఉదయానందా ఆసుపత్రి డాక్టర్ భార్గవరెడ్డి, కృష్ణమోహన్, మలేపాటి రాజశేఖర్, స్వామి రెడ్డి ,డాక్టర్ సోమశేఖర్ రెడ్డి ,డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, డాక్టర్ పెసల అశోక్ కుమార్, డాక్టర్ సునీల్ కుమార్ రెడ్డి, డాక్టర్ మహమ్మద్ రఫీ.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, జోన్ చైర్మన్ నిజాముద్దీన్, అధ్యక్షులు సోమేశులు నాగరాజు , కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర్ రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్,దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యదర్శి రామలింగం, ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి ,వెంకటరావు, కార్యాలయ కార్యదర్శి ఆలా మధు,రామకృష్ణ,వెంకటరావు , హనీఫ్ ఖాన్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.





### రామకృష్ణ డిగ్రీ కళాశాల ఎన్ సి సి క్యాడేట్ల ప్రశంసనీయమైన సేవలు

కార్యక్రమ నిర్వహణలో రామకృష్ణ డిగ్రీ కళాశాల ఎన్ సి సి క్యాడేట్ల సేవలు పలువురి ప్రశంసలు అందుకున్నాయి.

### మధ్యాహ్న భోజన వితరణ

ఓంకార క్షేత్రంలోని శ్రీ కాశి నాయన ఆశ్రమం తరపున దివ్యాంగులకు భోజన వసతి కల్పించారు.

**ఆత్మీయ సత్కారాలు:**

కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు, దాతలకు నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం తరఫున శాలువా జ్ఞాపికలతో ఆత్మీయ సత్కారం అందజేశారు.

---

## బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కోవిడ్ సమయాల్లో దేశానికి చేసిన సేవలకు గుర్తింపు ఇవ్వాలని కేంద్రాన్ని కోరిన ఎంపీ**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 3)** బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో జీరో అవర్‌లో ప్రస్తావించారు. ప్రకృతి విపత్తులు, జాతీయ అత్యవసర పరిస్థితులు, కోవిడ్ వంటి క్లిష్ట కాలాల్లో బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు దేశానికి అంకితభావంతో సేవలు అందించారని గుర్తుచేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయినా వారి సేవలకు సరైన గౌరవం, గుర్తింపు లభించకపోవడం ఆవేదనకరమని వ్యాఖ్యానించారు.ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు, వృత్తిపరమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. థర్డ్ పీఆర్సీ అమలు డిమాండ్ సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉండటం, రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ సవరణ కూడా పరిష్కారం కాకపోవడం ఉద్యోగుల జీవనాధారంపై ప్రభావం చూపుతోందని చెప్పారు.థర్డ్ పీఆర్సీ అమలుకు అవసరమైన అర్హత మినహాయింపును ఇవ్వాలని, పెన్షన్ సవరణను లాభ%-%నష్టాల ఆధారంగా కాకుండా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్ల విధానం ప్రకారం అమలు చేయాలని కోరారు. అలాగే బీఎస్ఎన్ఎల్ స్థాపనకు ముందు డి.ఓ.టి ద్వారా నియమితులైన ఉద్యోగులకు సీఈఎస్ నిబంధనలు%-%1972 ప్రకారం ఒకేసారి ఎంపిక ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడం అంటే దేశ సేవను గౌరవించడం అని ఎంపీ బస్తిపాటి నాగరాజు స్పష్టం చేశారు.

---

## పెద్దటేకూరు గ్రామంలో రైతన్నా మీకోసం

### మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాణ్యం ఎమ్మెల్యే

**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 3, ( రిపబ్లిక్ న్యూస్)**

కల్లూరు మండలం పెద్దటేకూరు గ్రామం లో రైతు-సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన "రైతన్నా- మీకోసం" వర్క్ షాప్ లో ముఖ్య అతిథులుగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పాల్గొని రైతులకు పంటలు సాగు చేసే విధానాలను అవగాహన కనిపించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతులకు అవగాహన కల్పించడానికి "రైతన్నా- మీ కోసం" కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం లో మన రాష్ట ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు అని ఎమ్మెల్యే తెలిపారు, అంతే కాకుండా అగ్రిటెక్ సాగుకు టెక్నాలజీ తోడైతే ఇక మన రైతులకు తిరుగుండదు. అందుకే అగ్రి టెక్ ను ప్రోత్సహిస్తున్నాం. రాష్ట్రంలో ప్రతీ రైతుకు ఏపి ఫార్మర్ రిజిస్ట్రే పథకంలో 'యూనిక్ ఐడి'ల నమోదుతో ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తున్నాం. డ్రిప్, స్ప్రింక్లర్ ల సేద్యాన్ని విస్తరించి, నీటి వినియోగ సామర్థ్యాన్ని 40-50% వరకు పెంచి రైతు ఉత్పాదకతను పెంచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఎస్సీ, ఎస్టీ రైతులకు బిందు సేద్యం పై గత ప్రభుత్వం రద్దు చేసిన 100 శాతం సబ్సిడీని ఈ ప్రభుత్వం పునరుద్ధరించింది. అలాగే



ప్రకాశం, రాయలసీమ జిల్లాల మధ్యతరగతి (10 ఎకరాల లోపు) రైతులకు గత ప్రభుత్వం సబ్సిడీని తగ్గించగా దాన్ని ఈ ప్రభుత్వం 90 శాతానికి పెంచింది. యంత్రాలు, టెక్నాలజీ వాడుకతో వ్యవసాయంలో పెట్టుబడి తగ్గుతుంది. అందుకే వ్యక్తిగతంగా రైతులకు యంత్రాలు సరఫరా చేస్తోంది, కిసాన్ డ్రోన్ సేవలు అందిస్తోంది. పంటల విస్తీర్ణం తెలుసుకోడానికి, పంటల ఆరోగ్య స్థితి అంచనా వెయ్యడానికి శాటిలైట్ టెక్నాలజీ వాడుతున్నాం అని ఎమ్మెల్యే చరిత రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ శాఖ మండల అధికారి విష్ణు వర్ధన్ రెడ్డి,సింగిల్ విండో ప్రెసిడెంట్ ఉలిందకొండ ఈవీ రమణ,మాజీ ఎంపీపీ వాకటి మాదేశ్, పెద్దటెకూరు సర్పంచ్




పద్మావతి గ్రామ నాయకులు వెంకటప్ప,ఎంపీటీసీ ముని స్వామి,నాగరాజు,జగన్నాథం,రఘురాముడు,దొడ్డి పాడు భాష,పుసులూరు సుధాకర్ రెడ్డి,మరియు పశు సంవర్ధక శాఖ అధికారులు,సచివాలయ ఉద్యోగులు, కూటమి పార్టీ నాయకులు గౌరు వెంకట్ రెడ్డి అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం



# హాలహర్వి పోలీస్ స్టేషన్‌పై జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ వార్షిక తనిఖీ

### కేసుల దర్యాప్తు పురోగతిని సమీక్షించిన ఎస్పీ
### డ్రంకెన్ డ్రైవ్, ప్రాపర్టీ కేసులు, సైబర్ నేరాలపై కఠిన చర్యలకు ఆదేశాలు








**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 3)**
కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ బుధవారం హాలహర్వి పోలీసు స్టేషన్‌ను సందర్శించి వార్షిక తనిఖీ నిర్వహించారు. స్టేషన్‌లో నమోదైన కేసుల రికార్డులు, పెండింగ్ స్థితిగతులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తు పురోగతి వంటి అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు, డ్రంకెన్ డ్రైవింగ్ మరియు ఒపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక దృష్టితో కఠిన తనిఖీలు జరపాలని ఎస్పీ ఆదేశించారు. కేసులు నమోదు చేసి తప్పిదులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు.

అదే విధంగా ప్రాపర్టీ కేసులను త్వరగా చేధించి రికవరీలు చేయాలని, ప్రాంతంలో విజిబుల్ పోలీసింగ్‌ను పెంచాలని సూచించారు. స్టేషన్‌ను ఆశ్రయించే బాధితులకు తక్షణ పరిష్కారం అందించాలని అధికారులు ఆదేశించారు.

సైబర్ నేరాలు మరియు మహిళల చట్టపరమైన హక్కులపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

ఈ కార్యక్రమంలో పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య, ఆలూరు సీఐ రవి శంకర్ రెడ్డి, డీసీఆర్‌బీ సీఐ గుణశేఖర్ బాబు, ఎస్సైలు మారుతి, మన్మథ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మకాలజీ జాతీయ సదస్సులో కే.యాం.సి విద్యార్థినికి ప్రథమ బహుమతి

### -న్యాప్టికాన్-2025లో Dr. S. జ్యోత్స్న ప్రతిభకు ప్రశంసలు



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 3)**కోయంబత్తూరులో నవంబర్ 28, 29 తేదీల్లో నిర్వహించిన జాతీయ స్థాయి ఫార్మకాలజీ సదస్సు న్యాప్టికాన్ 2025 లో కర్నూలు వైద్య కళాశాలకు చెందిన ఫార్మకాలజీ పీజీ విద్యార్థిని డా. ఎస్. జ్యోత్స్న పేపర్ ప్రెసెంటేషన్ విభాగంలో జాతీయ స్థాయిలో మొదటి బహుమతిని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ %ు% కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. కె. చిట్టి నరసమ్మ , విజేత విద్యార్థినితో పాటు ఫార్మకాలజీ విభాగాధిపతి డా. పుసులూరి రాజేష్ ని అభినందించారు. విద్యార్థులు డా. జ్యోత్స్నను ఆదర్శంగా తీసుకుని మరింత ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఫార్మకాలజీ విభాగ అధ్యాపకులు డా. రాజేశ్వరమ్మ, డా. రవిరాజ్, డా. హరిత, డా. భాను ప్రకాష్, డా. అల్తాఫ్ హుస్సేన్ తో పాటు పీజీలు పాల్గొన్నారు.

# రైతులకు ప్రత్యక్ష లాభం చేకూరే విధంగా పంటలపై సలహాలు: కలెక్టర్ డాక్టర్ ఏ సిరి





**ఏమ్మిగనూరు, డిసెంబర్, 03,(రిపబ్లిక్ న్యూస్)** మండలం పరధి లోబనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి కృషి విజ్ఞాన కేంద్రం బనవాసిని సందర్శించారు. ఈ సందర్భంగా కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కే. రాఘవేంద్ర చౌదరి కేంద్రం చేపడుతున్న పరిశోధనలు, రైతుల కోసం అమలు చేస్తున్న సాంకేతిక శిక్షణ కార్యక్రమాలు, ప్రదర్శనల ఫలితాలు మరియు జిల్లా వ్యవసాయ అభివృద్ధికి కేవీకే చేస్తున్న కృషిని వివరిస్తూ సవివరంగా ప్రెజెంటేషన్ ఇచ్చారు. కలెక్టర్ శాస్త్రవేత్తలతో చర్చించి, పంటలలో కొత్త సాంకేతికతలు, వాతావరణ మార్పులు%–%పంట నిర్వహణ, నీటి సంరక్షణ, పోషక నిర్వహణ, పురుగుల సమగ్ర నిర్వహణ వంటి ముఖ్య అంశాలపై జిల్లాకు అనువైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించే దిశగా సూచనలు చేశారు. రైతులకు ప్రత్యక్ష లాభం చేకూరే విధంగా ప్రాంగణ ప్రదర్శనలు, ఫీల్డ్ విజిట్లు, డిజిటల్ ఎక్స్టెన్షన్ సేవలను మరింత విస్తరించాల్సిన అవసరాన్ని కలెక్టర్ వివరించారు. జిల్లాలో వ్యవసాయ%–%తోటల రంగ సామర్థ్యాన్ని పెంచడానికి కేవీకే, వ్యవసాయ శాఖ, తోటల శాఖ మరియు మైదాన స్థాయి అధికారులతో సమన్వయం బలపరచాలని వెల్లడించారు. కేవీకే తీసుకుంటున్న నవీన కార్యక్రమాలను అభినందిస్తూ, భవిష్యత్‌లో మరింత ప్రభావవంతమైన సాంకేతిక సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమం లో ఏ డి ఏ మొహమ్మద్ ఖాద్రి ,ఏమ్మిగనూరు ఏ ఓ శివశంకర్ , ఉద్యానవన శాఖ అధికారి బి. వాణి, మరియు కేవీకే శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# లెదర్ సొసైటీ షేర్ హెూల్డర్స్ రిలే నిరాహార దీక్ష





**ఎమ్మిగనూరు, డిసెంబర్, 3,(రిపబ్లిక్ న్యూస్):** ఎమ్మిగనూరులో 70 సంవత్సరాలుగా లెదర్ సొసైటీ షేర్ హెూల్డర్స్ న్యాయం కోసం బుధవారం సోమప్ప సర్కిల్లో రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు. దళిత షేర్ హెూల్డర్న్ మోసం చేసిన చైర్మన్ రఘునాథ తారకేస్పై జైభీమ్ ఎమ్మార్పీఎస్ టౌన్ నాయకులు కదిరికోట రాజు, సంధ్య హనుమంతు మద్దతు తెలిపారు. బాధితులకు ఆర్థిక పరిహారం, ఉపాధి, న్యాయం కల్పించే వరకు అమరావతి వరకు పోరాటం కొనసాగిస్తామని వారు ప్రకటించారు. న్యూ లైఫ్ స్వచ్ఛంద సేవసంస్థ నిర్వాహకులు సామెల్, నేతలు గురజాల జాన్, అశోకు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి చూపాలి

### అన్నదాతలకు హోంమంత్రి అనిత సూచన




**అనకాపల్లి,డిసెంబర్ 3, (రిపబ్లిక్ న్యూస్):**
రైతుల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని హోంమంత్రి అనిత అన్నారు. రైతుల సంక్షేమం లక్ష్యంగా చంద్రబాబు అనేక కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నారని అన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవడంతో పాటు, రైతులు ప్రకృతి వ్యవసాయానికి మళ్లాలని అన్నారు. అనకాపల్లి జిల్లా ఎస్. రాయవరం మండలం గుడివాడ గ్రామంలో 'రైతన్నా మీ కోసం' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. స్థానిక రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హోంమంత్రి ప్రారంభించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయంపై రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి చూపాలని అన్నదాతలకు సూచించారు. రైతుల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేట నియోజవర్గంలో సుమారు 30 వేల మంది రైతులకు రూ. 25 కోట్ల మేర సాయం అందించినట్లు చెప్పారు. తుపానులో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.

# మొండి బకాయిదారుల ఆస్తులు జప్తు చేస్తాం

### పన్ను ఎగవేత దారులపై కొరడా - రెండు వ్యాపార సముదాయాలు సీజ్







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 3)**
నగరపాలక సంస్థకు సంవత్సరాల తరబడి పన్నులు చెల్లించకుండా కాలయాపన చేసే మొండి బకాయిదారులపై కఠిన చర్యలు తప్పవని అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ హెచ్చరించారు. బుధవారం ఆయన, డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్ రెడ్డి మరియు రెవెన్యూ శాఖ సిబ్బందితో కలిసి నగరంలోని రెండు భారీ బకాయి ఉన్న వ్యాపార సముదాయాలను సీజ్ చేశారు.

ముజఫర్‌నగర్ సమీపంలోని న్యూడిల్స్ తయారీ పరిశ్రమకు చెందిన యస్.రాధాకృష్ణమూర్తిపై రూ. 8,33,761లు, ఆటోనగర్‌లోని స్టార్ మోటార్స్‌పై రూ. 4,96,566ల ఆస్తిపన్ను బకాయిలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. అనేక నోటీసులు ఇచ్చినప్పటికీ స్పందించకపోవడంతో వారి సముదాయాలను సీజ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.

అదనపు కమిషనర్ మాట్లాడుతూ, కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశాల మేరకు నగరపాలక శాఖ మొండి బకాయిదారులపై నిరంతరం ప్రత్యేక దృష్టి పెడుతోందన్నారు.

"పన్నులు చెల్లించడం ప్రతి పౌరుడి మూల బాధ్యత. పన్నుల రూపంలో లభించే ఆదాయంతో రోడ్లు, డ్రైనేజీలు, శానిటేషన్, వీధి దీపాలు, మౌలిక వసతుల అభివృద్ధి జరుగుతుంది" అని స్పష్టం చేశారు.

పన్ను చెల్లింపులను సులభతరం చేయడానికి మున్సిపల్ శాఖ ఆన్‌లైన్-ఆఫ్‌లైన్ విధానాల్లో అనేక సౌకర్యాలు కల్పించినట్టు చెప్పి, వ్యాపారులు మరియు సముదాయ యజమానులు సకాలంలో పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఏళ్ల తరబడి బకాయిలు పేరుకుపోవడం మున్సిపల్ సేవలపై తీవ్ర ప్రభావం చూపుతుందని, ఇకపై పన్ను ఎగవేతను అసలు సహించబోమని హెచ్చరించారు.

సీజ్, జప్తు చర్యలు నిరంతరంగా కొనసాగుతాయని తెలిపారు. పన్నులు చెల్లిస్తున్నవారే నగర అభివృద్ధికి నిజమైన భాగస్వాములని పేర్కొన్నారు.

బకాయి ఉన్న వారు వెంటనే తమ పన్నులు క్లియర్ చేసుకోవాలని, అందరికీ అందుబాటులో ఉన్న చెల్లింపు విధానాలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.




కార్యక్రమంలో ఆర్‌ఓలు జునైద్, వాజీద్, ఆర్‌ఐలు జిఎం.శ్రీకాంత్, భార్గవ్, రాజు, సుహైల్, శివశంకర్, కె.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# టెక్నాలజీ అనుసంధానంతో రైతుల ఆదాయం పెంపు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

**ఎమ్మిగనూరు, డిసెంబర్, 03, (రిపబ్లిక్ న్యూస్)**
రైతుల ఆదాయం పెంపు, ఖర్చుల తగ్గింపు, భూమి సారవంతం పెంపు దిశగా ప్రకృతి వ్యవసాయం కీలక భూమిక పోషిస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. బుధవారం తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల రైతు సేవా కేంద్రంలో రైతన్నా మీకోసం కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్న సందర్భంగా ఎమ్మిగనూరు మండలం కడిమెట్ల గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారాన్ని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి వీక్షించి అనంతరం గ్రామ రైతులతో సంభాషించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులతోమాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం పంటల ఆరోగ్యం, నేల ప్రాంతీయ జీవ వైవిధ్యాన్ని కాపాడుతుందని తెలిపారు. రసాయనాల వినియోగం తగ్గించే, నేలలో జీవ క్రియాశీలత పెంచే విధానాలను రైతులు అమలు చేస్తే అధిక దిగుబడి సహజంగానే వస్తుందని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వినియోగం గురించి మాట్లాడుతూ%ౌ%తక్కువ నీటితో అత్యధిక లాభం పొందే మార్గం ఇదేనని, ముఖ్యంగా ఉల్లి, బొప్పాయి, చీనీ, ఉద్యాన పంటల తోటల వంటి పంటల్లో డ్రిప్ సాగు పద్ధతులు రైతులకు మంచి ఆదాయం అందిస్తున్నాయని



తెలిపారు. వర్షపాతం అనిశ్చిత పరిస్థితుల్లో డ్రిప్ వ్యవసాయం రైతులకు రక్షణగా నిలుస్తుందని అన్నారు.

సాయిల్ హెల్త్ కార్డులు, వాతావరణ సూచనలు, మొబైల్ యాప్స్, డ్రోన్ స్ప్రేయింగ్ వంటి ఆధునిక సాంకేతిక పద్ధతులను వ్యవసాయంతో అనుసంధానించడం వల్ల ఖర్చులు తగ్గి, సమయానికి సరైన నిర్ణయాలు తీసుకోవడానికి వీలు పడుతుందని అన్నారు. రైతు సేవా కేంద్రాల విధి విధానాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు, సబ్సిడీ పరికరాలు, పంటల ఇన్సూరెన్స్, మార్కెట్ లింకేజింగ్ వంటి అంశాలను రైతులకు వివరించి, వారి సమస్యలను పరిష్కరించడానికి సంబంధిత అధికారులకు సూచనలు తెలియజేశారు. జిల్లాలో ఏ పంట వేసినా శాస్త్రీయ పద్ధతులే పాటించాలని, సహజ వనరులను సంరక్షించే విధంగా వ్యవసాయం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో సబ్ కలెక్టర్ (ఇంచార్జి) అజయ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి ఖాద్రీ, తహశీల్దార్ శేషఫణి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధికి కూటమి అండ

## ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు -గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తాం

## రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే అమిలినేని - కేంద్రం మార్గదర్శకాలతో క్వారీలకు అనుమతుల ఇస్తారు

**అనంతపురం,(కళ్యాణదుర్గం), డిసెంబర్ 03,(రిపబ్లిక్ న్యూస్),**
రాష్ట్రంలో గత ప్రభుత్వంలో అధికారులు ఏ ఒక్కరు కూడా ప్రజల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదు, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అధికారుల్లో మార్పు వచ్చింది ప్రతి అధికారి కూడా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. బుధవారం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతన్నా.. మీకోసం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు హాజరయ్యారు. అందులో టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేనికి గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి, మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం




రైతులకు అండగా నిలబడి వారికి అవసరమైన వ్యవసాయ పరికరాలు కానీ, డ్రిప్పు, స్పింక్లర్లు, పైపులు అన్ని సబ్సిడీ ద్వారా అందిస్తోందని తెలియజేశారు. ఇప్పటికే రెండు విడతలు రైతుల ఖాతాల్లోకి అన్నదాత సుఖీభవ నగదు జమ చేయడం జరిగిందని, ప్రతి రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం బాగుంటుందని వారి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి అరటి రైతులను కూడా ఆదుకుంటోందని తెలిపారు. నాణ్యమైన విత్తనాలు అందించే చిన్న పరిశ్రమ ఏర్పాటు చేయడానికి గ్రామానికి చెందిన తిమ్మక్క అనే మహిళా రైతుకు బ్యాంకు ద్వారా లోన్ ఇప్పిస్తామని, అందుకు తన వంతుగా రూ. 50 వేల రూపాయలు అందిస్తానని హామీ ఇచ్చారు. బీటీపీ ప్రాజెక్టు కూడా ముఖ్యమంత్రి పూర్తి చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారని తెలియజేశారు. గ్రామానికి రహదారి, గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంక్ ఏర్పాటు, డ్రైనేజి కాలువలు నిర్మిస్తామని, గ్రామంలో బోరుకు మోటారు లేకపోవడంతో తాగునీటికి ఇబ్బంది ఉందని గ్రామస్థులు చెప్పగా వారంలోగా మోటారు వేయించి నీటికి ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. కొందరు అవగాహన లేని వ్యక్తులు అనవసరపు, అసత్య ఆరోపణలు చేస్తున్నారు. ఎక్కడైనా సరే ఏవైనా పెద్ద ప్రాజెక్టులు, పెద్ద వర్కులు వచ్చినప్పుడు కంకర కోసం కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో ఇక్కడ గనుల శాఖ వారు క్వారీల ఏర్పాటుకు అన్ని అనుమతులు ఇస్తారని తిరిగి వాటిని నడుపుకోవచ్చు అయినా ఎస్సార్సీ సంస్థ వర్కులు పూర్తయిన వెంటనే వాటిని తొలగిస్తారని, కానీ ఏమాత్రం అవగాహన లేని వారు ఎదో ఒకటి మాట్లాడుతున్నారు. ఇక వైన్ షాపుల గురించి మాట్లాడుతున్నారు అందులో ఒక్క రూపాయి కూడా నాకు సంబంధం లేదు షాపు ఎవరైతే ఓనర్లు ఉన్నారో వారే నిర్వహించుకుంటున్నారు అది తెలియకుండా మాట్లాడటం సరికాదన్నారు.

# విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహిద్దాం

**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 03,(రిపబ్లిక్ న్యూస్):**



నగరంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభా వంతుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో బుధవారం రుసా హాల్, ఎస్ ఎస్ బి ఎన్ డిగ్రీ కళాశాల నందు జరిగింది. ఈ కార్యక్రమంలో ఆసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్ ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న ప్రతిభా వంతులు ఎందులోను తీసిపోరని వారికి ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అమలు జరుగుతున్నాయాని తెలిపారు. అనంతరం రాజశేఖర్, సెక్రటరీ, న్యాయ సేవా సదన్ వారు మాట్లాడుతూ విభిన్న ప్రతిభా వంతులకు ఉచిత న్యాయ సేవలను అందిస్తున్నామని తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి మలోల జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలతో విభిన్న ప్రతిభా వంతులకు ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికను కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేశామన్నారు. వీరిలో ఎంతో శక్తి, సామర్థ్యాలు ఉన్నాయని తెలిపారు. జి. అర్చన ప్రతి జిల్లా కార్యాలయంలో గ్రీవెన్స్ అధికారిని నియమించామని తెలిపారు. ఉమ్మడి అనంతపురము జిల్లా వాసి అయిన కుమారి దీపికా ఆధ్వర్యంలో మొదటి అంధ మహిళలల టి - 20 క్రికెట్ ప్రపంచ కప్ ను గెలిచి మన ఉమ్మడి జిల్లాకు గర్వకారణంగా నిలిచారని తెలిపారు. అలాగే సంఘాల నాయకులు వారికి రావాల్సిన రిజర్వేషన్ల గురించి అధికారుల ముందు చెప్పి వాటిని అమలు చేసే దిశగా చేయాలని కోరారు. మాకు ఇవ్వవలసిన రిజర్వేషన్ తప్పక పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చదువుతున్న దివ్యాంగులకు ల్యాప్ టాప్ లు, ఆటల పోటీల నందు గెలుపొందిన దివ్యాంగ విజేతలకు ఆర్డిఓ, డి ఎల్ ఎస్ ఏ వారిచే మెడల్స్, సర్టిఫికెట్లనుప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో జి. అర్చన, సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, శైలజ ప్రాజెక్టు డైరెక్టర్ డిఆర్డిఏ, డి ఎం ఏపీఎస్ఆర్టీసీ, అరుణ కుమారి మహిళ శిశు సంక్షేమ శాఖ, విశ్వ జ్యోతి ప్రాజెక్టు డైరెక్టర్ ఎం ఈ పి ఎం ఏ, రఫీ ఆర్డిటి డైరెక్టర్, సీనియర్ న్యాయవాది హరి కుమార్ , ఆర్ ఏ ఎస్ ఎస్ ట్రైడ్ స్కూల్స్ నిర్వాహకులు, విభిన్న ప్రతిభా వంతుల సంక్షేమ శాఖ సిబ్బంది, విభిన్న ప్రతిభావంతుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దర్గా ఉరుసు వేడుకల్లో ఇమామ్ కు ఘన సన్మానం

## -అందరి వాడికి అభినందనలు వెల్లువ




**శ్రీ సత్య సాయి (పెనుగొండ), డిసెంబర్ 03,(రిపబ్లిక్ న్యూస్):**
శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ శ్రీ బాబయ్య స్వామి దర్గా 753వ గంధం, ఉరుసు మహోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ (కేకేసి) రాష్ట్ర అధికార ప్రతినిధి, ముస్లిం మైనార్టీ డెవలప్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు యం.యం.డి. ఇమామ్ పాల్గొన్నారు. స్థానికంగా ప్రతియేట జరిగే (38వ) సర్వమత సమ్మేళనంలో హిందూ, ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, జైన్ సోదరులు సామాజిక వేత్త ముస్లిం నగరా అధ్యక్షులు ఉమర్ ఫరూక్ ఖాన్ తో కలసి పాల్గొన్నారు. అనంతరం సమాజంలో కుల, మతాలకు అతీతంగా చేస్తున్న ఉత్తమ సేవలను గుర్తిస్తూ ప్రజల సమక్షంలో పెనుకొండ దర్గా మాజీ పీఠాధిపతి తాజ్ బాబా, దర్గా మొదటి పీఠాధిపతి సజ్జాద్ బాబా వారి చేతుల మీదుగా యం.యం.డి.ఇమామ్ కు దుశ్శలువాతో, మేమోంటో, ఫలహారములను అందజేస్తూ పూల హారంతో సందల్ మహల్ నందు ఘనంగా సన్మానించి ఆశీస్సులు అందజేశారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు, సామాజిక వేత్తలు, ఫకీర్లు, ప్రజలు శుభాకాంక్షలు తెలియజేయడం పై ఆయన అందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ 141వ జయంతి

**గుత్తి డిసెంబర్ 03 : (రిపబ్లిక్ న్యూస్ )**



అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, వైస్ ప్రెసిడెంట్ షైక్షా వళి ఆధ్వర్యంలో బుధవారం బాబు రాజేంద్రప్రసాద్ 141 వ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా బాబు రాజేంద్రప్రసాద్ చిత్ర పటానికి కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, సెక్రటరీ రామ్ మోహన్ పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ లక్ష్మీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడు ,భారత రాజ్యాంగ నిర్మాణ శిల్పి, భారత తొలి రాష్ట్ర పతి ,భారత రత్న బాబు రాజేంద్రప్రసాద్ గారి జయంతి సందర్భంగా వారి సేవలను కొనియాడారు .వీరు రెండు సార్లు భారత రాష్ట్రపతి పదవినలంకరించిన ఏకైక వ్యక్తి. వీరి తల్లి కమలేశ్వరీ దేవి వీరికి ఎప్పుడు రామాయణ గాథ బోదిస్తూ ఉండేవారు. రాజేంద్రప్రసాద్ గారు విద్యార్థి దశ లో తన అన్నతో కలిసి ఈడెన్ హిందూ హాస్టలలో వుండేటప్పుడు తన అన్నతో కలిసి స్వదేశీ ఉద్యమాన్ని నడిపారు. భారత దేశంలో మొదటిసారి ఏర్పడిన ఈ సంస్థ చంపారన్ ఉద్యమం ,సహాయ నిరాకరణ ఉద్యమం లో ముఖ్య పాత్ర పోషించిన నాయకులైన అనుగ్రహ నారాయణ్ సిన్హా ,కృష్ణ సింగ్ లను వెలుగులో కి తెచ్చింది. 1931లో జరిగిన ఉప్పు సత్యాగ్రహం ,1941లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని నందుకు జైలు శిక్ష అనుభవించారు అని కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ షైక్షా వళి,సెక్రెటరీ రామ్ మోహన్,కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు,నారాయణరెడ్డి,దేవదాస్, లక్ష్మీ నారాయణరెడ్డి, గోవిందప్ప, చెన్నారెడ్డి, నారాయణ శెట్టి, శామ్యూల్, మద్దులేటి, నరసింహులు పాల్గొన్నారు.

# గుత్తి రైల్వేషెడ్ మెగా రక్తదాన శిబిరం.

**గుత్తి డిసెంబర్ 03 : (రిపబ్లిక్ న్యూస్)**


అనంతపురం జిల్లా గుత్తి డీజిల్ ఎలక్ట్రికల్ లోకో షెడ్ 62 వార్షికోత్సవ సందర్భంగా బుధవారం రక్తదాన శిబిరం క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఏడిఎంఈ జాన్ సబ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వేడుకలకు ముఖ్యఅతిథిగా డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా హాజరవుతున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డి ఎం ఈ రమేష్,ఎస్ఎస్సి జనరల్ మెకానికల్ శ్రీనివాస్, ఎస్ఎస్సి జనరల్ ఎలక్ట్రికల్ గోవిందరాజులు, అనంతపూర్ గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ పూజిత వారి సిబ్బంది కార్మిక సంఘ ప్రతినిధులు కార్మికులు పాల్గొన్నారు.

# రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఆధ్వర్యంలో స్పార్క్ శిక్షణ

**అనంతపురం జేఎన్టీయూ, డిసెంబర్ 03,(రిపబ్లిక్ న్యూస్),**
అనంతపురం జేఎన్టీయూలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఆధ్వర్యంలో స్పార్క్ మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. స్టార్టప్‌లపై ఆసక్తి ఉన్న యువత, సైన్స్, ఇంజనీరింగ్ విద్యార్థులు, ఔత్సాహిక అంకురార్పణలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాల నుండి వచ్చిన విద్యార్థులు నూతన ఆలోచనల అభివృద్ధి, స్టార్టప్ స్థాపన దిశగా మార్గదర్శకత అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేఎన్టీయూఏ వైస్ చాన్సలర్ డా.హెచ్.సుదర్శన్ రావు, జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డిఐసి జిఎం శ్రీనివాస్ యాదవ్, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ప్రతాప్ రెడ్డి, ఎస్కేయు ఏఐసి ప్రతినిధి చంద్రమౌళి, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సిబ్బంది హాజరయ్యారు. అతిథులు తమ





ప్రసంగాల్లో ఇన్నోవేషన్, స్టార్టప్ ఎకోసిస్టమ్, కొత్త వ్యాపారాల్లో అవకాశాలు, సాంకేతికత ప్రాధాన్యం వంటి అంశాలపై పాల్గొనేవారికి విలువైన సూచనలు అందించారు. యువత సృజనాత్మక ఆలోచనలను స్టార్టప్‌లుగా మలచేందుకు ప్రోత్సాహం అందిస్తూ భవిష్యత్ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుకోవాలని



పిలుపునిచ్చారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ నిర్వాహకులు మాట్లాడుతూ, స్పార్క్ కార్యక్రమం ద్వారా ప్రాంతీయ యువతలో సృజనాత్మక ఆలోచనల పట్ల ఆసక్తి పెంపొందుతుందని, స్టార్టప్ రంగంలో వీరికి మార్గదర్శకత అందించడంలో ఈ వేదిక కీలక భూమిక పోషిస్తోందని పేర్కొన్నారు.

# ఎస్ఆర్ఎల్, వైరల్ లోడ్ లాబరేటరీలకు రాష్ట్రస్థాయి ప్రతిభా అవార్డులు




**అనంతపురం వైద్యం, డిసెంబర్ 03,,(రిపబ్లిక్ న్యూస్):**
హెచ్ఐవి వ్యాధి నిర్ధారణ పరీక్ష కేంద్రాలు స్టేట్ రిఫరెన్స్ లాబొరేటరీ, వైరల్ లోడ్ లాబొరేటరీలకు రాష్ట్ర స్థాయి ఉత్తమ ల్యాబ్ గా ప్రతిభా అవార్డు లభించింది. అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాల నందు మైక్రోబయాలజీ విభాగంలో 2025 సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీలో ల్యాబ్ సర్వీసులు నందు ప్రతిభ కనపరిచినందుకు ఈ అవార్డు దక్కింది. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో డిసెంబర్ 1 న జరిగిన కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా మైక్రోబయాలజీ విభాగంలో పనిచేస్తున్న అసోసియేట్ ప్రొఫెసర్లు, స్టేట్ రిఫరెన్స్ లేబరేటరీ, వైరల్ రోడ్ లాబరేటరీ ఇన్చార్జిలు డాక్టర్ హైమావతి, డాక్టర్ శైలజ, టెక్నికల్ ఆఫీసర్లు డాక్టర్ పరిటాల అనురాధ, డాక్టర్ నాగమణి ప్రశంసా పత్రం, మేమెంటో అందుకున్నారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కే ఎల్ సుబ్రహ్మణ్యం మైక్రో బయాలజీ విభాగాధిపతి ఆచార్య డాక్టర్ బి శాంతి రెడ్డి గారికి మైక్రో బయాలజీ అధ్యాపకులకు, ఎస్ ఆర్ ఎల్ మరియు వైరల్ లోడ్ ల్యాబ్ సిబ్బంది డాక్టర్ అనురాధ,డాక్టర్ నాగమణి, దామోదర్, చంద్రమోహన్ , గురు ప్రసాద్, నరేశ్ లకు అభినందనలు తెలిపారు. రాబోయే సంవత్సరం మరిన్ని విభాగాలలో ఉత్తమ అవార్డులు అనంత వైద్య కళాశాలకు వచ్చేలా ప్రతి ఒక్కరూ మైక్రో బయాలజీ విభాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలని కోరారు. అందులో భాగంగా ఈ సంవత్సరం హెచ్ఐవి టెస్టింగ్ లేబరేటరీలకు ఎన్ఏబీఎల్ ప్రశంసా పత్రం అందడం గమనార్హం.

# కౌలు రైతుల ఆత్మహత్యల నివారణకై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

## ఏపీ కౌలు రైతుల సంఘం జిల్లా సమితి డిమాండ్

**అనంతపురం వ్యవసాయం, డిసెంబర్ 03,(రిపబ్లిక్ న్యూస్):**
కౌలుకు భూములు తీసుకొని పంటలు సాగుచేసే కౌలు రైతులు అత్యదికంగా ఉన్నారని వేసిన పంటలు పండగ గిట్టుబాటు ధర రాక కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తక్షణమే ప్రభుత్వం చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని ఏపీ కౌలు రైతుల సంఘం జిల్లా సమితి డిమాండ్ చేసింది. బుదవారం అనంతపురం జిల్లా కేంద్రంలోని నీలం రాజశేఖరరెడ్డి భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు వి. టి. రామాంజనేయులు, కార్యదర్శి నీళ్ల పాల రామకృష్ణ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కౌలుకు పంటలు సాగుచేసే రైతులు అత్యదికం




కానీ భూములు కౌలుకు చేయాలంటే భూ యజమానికీ పంటలు పండక ముందే కౌలు గుత్త డబ్బులు వేలకు వేలు ముందే చెలించాలన్నారు. అప్పులు చేసి పంటలు పండిస్తే గిట్టుబాటు ధరలు లేక తెచ్చిన అప్పుల, వడ్డీలు అధికమై అనేకమంది కౌలు రైతులు జిల్లా వ్యాప్తంగా ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి కౌలు రైతులను ఆదుకున్న పాపాన పోలేదన్నారు. కౌలు రైతుకు సహాయ సహకారాలు ఇవ్వకుండా చోద్యం చూస్తూ ఉండడం చాలా బాధాకరం ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిబంధనలు సడలించి ధాన్యం,మొక్కజొన్న,పత్తి పంటలను మద్దతు ధరలకు అదనంగా రాష్ట్రప్రభుత్వం బోనస్ కలిపి కొనుగోలు చేయాలన్నారు. భూమి లేని కౌలురైతులందరికి అన్నదాత సుఖీభవ పథకంతో పాటు బ్యాంకు రుణాలు, వ్యవసాయ, ఉద్యాన తదితర అన్నిరకాల పథకాలు అమలు చేయాలనీ పేర్కొన్నారు. మార్కెట్ లో ధరలు పడిపోయి నష్ట పోతున్న అరటి,నిమ్మ,బత్తాయి రైతులను వెంటనే ఆదుకోవాలన్నారు. మొంథా తుపాను, అధిక వర్షాలు,వరదలు, కరువు వలన పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు,కౌలురైతులకు వెంటనే ఇన్ పుట్ సబ్సిడీని చెల్లించాలని కోరారు. రబీ పంట కాలంలో సాగు చేసిన పంటలన్నిటికి ఉచిత పంటల బీమా పథకం అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒక పర్యాయము వ్యవసాయ రుణాలు అన్నిటిని మాఫీ చేయాలని కోరారు. వ్యవసాయ అప్పుల బాధలతో ఆత్మహత్య చేసుకున్న ప్రతి రైతు, కౌలు రైతు కుటుంబాలకు రూ. 10 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, ఎం రాము, మదుయాదవ్, ఎన్. గోపాకృష్ణ, లలితమ్మ, రామాంజనేయులు, నారప్ప, గోపాల్ నాయక్,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# రామకుప్పం మండలంలో FPO రైతు సంఘాల ఏర్పాటుకు ఏఎంసీ చైర్మన్ దిశానిర్దేశం



**రామకుప్పం 03,డిసెంబర్ ( రిపబ్లిక్ న్యూస్ )** చిత్తూరు జిల్లా, రామకుప్పం మండల ఎంపీడీవో కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ అధ్యక్షతన జరిగిన కీలక సమావేశంలో ప్రతి పంచాయతీ, ప్రతి గ్రామంలో ఒక వారం లోపు FPO రైతు సంఘాలు ఏర్పాటు చేయాలని ఏపీఎం, సీసీలు, సంఘమిత్రలు, ఏపీఓలకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచనలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం రైతుల ఆర్థిక ఎదుగుదలకు పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ జిఎం రాజు, డైరెక్టర్లు పవన్ కుమార్, మునీంద్ర నాయక్, టీడీపీ మండల అధ్యక్షులు వెంకటరమణ, కామరాజు నాయక్, నరసింహులు, ఎంపీపీ గుర్రప్ప, రెస్కో డైరెక్టర్లు, ఇన్‌చార్జ్ ఎంపీడీవో, ఏపీవోలు, ఏపిఎంలు, మండల కూటమి నేతలు పాల్గొన్నారు.

# రైల్వే కోడూరులో ఘనంగా దివ్యంగులదినోత్సవం.





**ఓబులవారిపల్లి డిసెంబర్ 3రిపబ్లిక్ న్యూస్.**
మండలకేంద్రం రైల్వే కోడూరులో ని దివ్యంగుల పాఠశాలలో బుధవారం ఘనంగా దివ్యంగుల దినోత్సవం వై యస్ ఆర్ సి పి కోడూరు పట్టణ అధ్యక్షుడుసి హెచ్ రమేష్ బాబు ఆధ్వర్యంలోదివ్యంగుల విద్యార్థిని,విద్యార్థుల సమక్షంలో నిర్వహించడం జరిగింది విద్యార్థిని,విద్యార్థులకు స్వీట్లు పండ్లు పంపిణి చేశారు అనంతరం అయన విద్యార్థుల తో మాట్లాడుతూమీరందరు బాగా చదువుకోవాలని ఉన్నత చదువులు చదివి గొప్ప ఉద్యోగాలు చేయాలన్నారుఏ ప్రభుత్వం వచ్చిన అన్నివిదాల మీకు సహాయ సహకారాలు అందిస్తూ తోడుగా ఉంటుందన్నారుఈ కార్యక్రమంలోరాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి మండల నాగేంద్ర,తన్నీరు ఆంజనేయులు ఎంపీటీసీ. కొప్పల శంకరయ్య. వైసీపీ మండల ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు. వైసిపి బీసీ సెల్ సభ్యులు పెనుగొండ సుబ్బరాయుడు. వాసా బాబు వైసీపీ యూత్ పురుషోత్తం రాయల్ పాల్గొన్నారు

# ఓర్వకల్లు భవితా కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహణ





**ఓర్వకల్లు ప్రతినిధి, డిసెంబర్ 3,(రిపబ్లిక్ న్యూస్)**ప్రపంచ దివ్యంగుల దినోత్సవం. ఓర్వకల్లు మండలం మండల విద్యా వనరుల కేంద్ర పరిధిలోని మండల పరిషత్ పాఠశాల ప్రాంగణంలో కల భవితా కేంద్రమునందు డిసెంబర్ 3 బుధవారం రోజున ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది. కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి శ్రీజి ఓంకార్ యాదవ్ సార్ అధ్యక్షత వహించడం జరిగింది, కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ జి ఓంకార్ యాదవ్ సార్ ప్రసంగిస్తూ దివ్యాంగ విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి సౌకర్యాలను వారి విద్య కోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నటువంటి, ట్రావలింగ్ అలవెన్స్, ఎస్కార్ట్ అలవెన్స్, స్టైఫండ్, రీడర్ అలవెన్స్, ఫిజియోథెరపీ వంటి సౌకర్యాలను గురించి చక్కగా వివరించారు. తర్వాత కార్యక్రమం ఉద్దేశించి మండల పరిషత్ పాఠశాల ఓర్వకల్లు ప్రధానోపాధ్యాయులు హేమంబర్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగ చిన్నారులు ప్రతిరోజు భవిత పాఠశాలకు క్రమం తప్పక హాజరు కావాలని సూచించారు , తర్వాత జిల్లా కేంద్రంలో జరిగిన స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో విజేతలుగా నిలిచిన దివ్యాంగ చిన్నారులకు బహుమతులను అందజేశారు . కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ జి కిరణ్ మనోహర్ , భవిత ఉపాధ్యాయులు సీతారామయ్య, ఆర్వి పుష్పాంజలి , భవిత ఆయా, దివ్యాంగ చిన్నారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉప్పలపాడు గ్రామంలో శనగ పంటపై అవగాహన నూతన రకాలపై రైతులకు సూచనలు







**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 3, ( రిపబ్లిక్ న్యూస్)**
బుధవారం,ఓర్వకల్ మండలం ఉప్పలపాడు గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో శనిగ పంటపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ సిరియా సహా పలువురు అధికారులు నూతన రకం శనిగ పంట ప్రయోజనాలు, సాగు విధానాలు, పురుగుమందుల వినియోగం వంటి అంశాలపై రైతులకు వివరించారు. కొత్త పంట రకాలపైనా రైతులు అవగాహన పెంపొందించుకోవాలని అధికారులు సూచించారు.

# మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

## : ఓర్వకల్ ఎస్ఐ సునీల్ కుమార్





**ఓర్వకలు ప్రతినిధి, డిసెంబర్ 3, ( రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్ పోలీసులు మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై ప్రత్యేక డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని సోమవారం రోజు ఎస్ఐ సునీల్ కుమార్ హెచ్చరించారు. ప్రజల ప్రాణ భద్రత కోసమే ఈ చర్యలు చేపడుతున్నామని, రూల్స్‌ను ఉల్లంఘించే వారికి కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు.

# కుప్పంలో పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహణ









**కుప్పం ప్రతినిధి, 03,డిసెంబర్( రిపబ్లిక్ న్యూస్ )**
చిత్తూరు జిల్లా కుప్పం మండలం దాసేగానూరు పంచాయతీ పరిధిలోని బలమంద కొట్టాల దళితవాడలో ప్రతి నెల 30వ తేదీన నిర్వహించే పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం సోమవారం డిప్యూటీ తాసిల్దార్ సూర్య ప్రకాశ్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంటరానితనం మరియు అస్పృశ్యత వంటి అమానవీయ అవస్థలను పూర్తిగా నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిదని అన్నారు. దళితుల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డ్రైనేజ్ సదుపాయాలు, గృహనిర్మాణ సమస్యలు, పింఛన్ల మంజూరు, దళితుల భూములకు దారుల కల్పన, అలాగే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై విస్తృత అవగాహన కల్పించారు.
కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి, ఎస్సై రామకృష్ణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్, హౌసింగ్ శాఖకు చెందిన అభిషేక్, సోషల్ వెల్ఫేర్ అధికారి మీనాక్షి, వీఆర్వో, పంచాయతీ సెక్రటరీ, ఎమ్మార్పీఎస్ చిత్తూరు జిల్లా అధ్యక్షులు ఎం.పి. ప్రకాశ్ మాదిగ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కుప్పం మండల అధ్యక్షులు రాజేష్ మాదిగ, సురేష్ మాదిగ, చంద్రమ్మతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అన్ని వసతులు ఉన్న రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి.

## జె ఏ సి డిమాండ్.









**ఓబులవారిపల్లి డిసెంబర్ 3 రిపబ్లిక్ న్యూస్.**
అన్నమయ్య జిల్లాకు రాజంపేటను జిల్లాకేంద్రంగా ప్రకటించాలని రాజంపేట రైల్వే కోడూరు నాయకులు ప్రజలు జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది,
ఈ ర్యాలీలో ముఖ్య అతిధిగా రైల్వే కోడూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ఆరవ శ్రీధర్ పాల్గొన్నారుఅనంతరం అయన రైల్వే కోడూరు, రాజంపేట నాయుకులు, ప్రజలు, జేఏసీ నాయకులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నరు ఈ ర్యాలీ రాజంపేటఓల్డ్ బస్టాండ్ నుండి భారీ ర్యాలీగా వెళ్లి సబ్ కలెక్టర్ భావన కి వినతిపత్రం అందజేయడం జరిగింది రాజంపేట పాత బస్టాండ్ కూడలి నుండి సబ్ కలెక్టర్ ఆఫీస్ వరకు రాజంపేటను జిల్లా కేంద్రంగా చేయాలి, మాకు న్యాయం జరగాలి, అన్ని వసతులు ఉన్న రాజంపేటను జిల్లా కేంద్రంగా చేయాలి అంటూ ర్యాలీ లో ప్రజలు నాయకుల నినాదాలతో ర్యాలీ ఆద్యంతం మారు మోగిపోయింది. రాజంపేట సబ్ కలెక్టర్ శ్రీ హెచ్ భావన గారికి రాజంపేట రైల్వే కోడూరు జేఏసీ నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వినతిపత్రం అందజేశారు అనంతరం మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ మాట్లాడుతూ అన్ని వసతులతో కూడిన రాజంపేట జిల్లా కేంద్రంగా ఉండడం సమంజసమన్నారు బ్రిటిష్ కాలం నాటి భవనాలు,మరియు రోడ్డు, రైలు మార్గాలు ఫారెస్ట్ బంగ్లా, ఆర్టీసీ బస్టాండ్ సబ్ రిజిస్టార్ కార్యాలయం ఇలా అన్ని వసతులుఉన్నాయని, ఇలా ప్రజలకు సౌకర్యవంత మైన వసతులు ఉన్న రాజంపేట ను జిల్లా కేంద్రంగా ప్రకటించే విధంగా అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని అయన ఈ సందర్బంగా తెలియజేస్తూ, మంగళవారం నేను నాతోపాటు కడప అన్నమయ్య ఉమ్మడి జిల్లాల అభివృద్ధి అతారిటి చైర్మన్, టిడిపి రైల్వే కోడూరు నియోజకవర్గ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డితో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని కలిసి అన్నమయ్య జిల్లాలో రాజంపేట జిల్లా కేంద్రంగా చేయాలని వినతిపత్రం అందజేయడం జరిగిందని ఈ సందర్బంగా ఆయన సమావేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ ఎల్లటూరు శ్రీనివాసరాజు, రాజంపేట జనసేన పార్టీ పార్లమెంటు సమన్వయకర్త అతికారి కృష్ణ, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర , సంస్కృతిక విభాగం చెర్మన్ పంతగాని నరసింహ ప్రసాద్ మరియు జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# ఖాయిల పడిన ఖనిజ మిల్లులు

## అప్పుల ఊబిలో యజమానులు -వీధిన పడి వలస బాటలో కూలీలు.



బ్లాక్ లిస్ట్ నుంచి మిల్లులను తొలగించాలని MD ని కోరుతున్న మిల్లు యజమానులు,



**ఓబులవారిపల్లి డిశంబర్ 3 రిపబ్లిక్ న్యూస్.**
ప్రపంచంలో ప్రాఖ్యాతి గాంచిన మంగంపేట ని నమ్ముకొని నిర్మించిన ముగ్గురాయి మిల్లులకు ముసలము పట్టింది. గనుల నుంచి వెలికి తీసిన మూడు గ్రేడుల ముగ్గురాయిని ముధీర్ కు ముట్టజెప్పి సంస్థ ఆదాయానికి వేలకోట్లు గండి కొట్టి బారీగా ముడుపులు దండుకోంటున్నట్లు తెలుస్తుంది. వీరి అక్రమ ఆదా యాల కు ఏటా ప్రభుత్వానికి వేల కోట్ల ఆధాయాన్ని గడించి పెట్టే సంస్థకు గండి పడడమే గాకుండా ముగ్గురాయిని నమ్ముకొని నిర్మించిన మిల్లులు ముగ్గురాయి అంధక ఆ యజమానులు ను ఆదుకొనే యాజమాన్యం లేక సుమారు 265 ఖనిజ మిల్లులు ఖాయిలా పడ్డాయి. ఈ నేపథ్యంలో మిల్లుల యజమానులు కనీసం నెల నెల కరెంటు బిల్లులు చెల్లించలేక, అప్పుల ఊబి లో కోరుకపోయారు. వీరి పరిస్థితి ఇలా దాపరించడం తో వీటిలో కూలిపనులు చేసుకొని జీవనం గడిపే కూలీల పరిస్థితి పనులు లేక పొట్టనింపు కోనేందుకు వలసలు వెళుతున్నట్లు తెలుస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద కూలీల వలసలు అరికట్టెందుకు అనేక చర్యలు చేపడుతుంటే, ప్రపంచలోనే ఎందరినో ధనవంతులను, అందనంత ఎత్తుకు అందించిన ఘనతను తెచ్చుకొన్న మంగంపేట, ముగ్గురాయి సంస్థ నేడు పెదకూలీల పొట్టకొట్టి వారికి పనులులేకుండా చేసి పేదల ఆకలి పాపాన్ని వడి గట్టుకున్న పాపాన్ని కూడా మూట కట్టు కుందనే చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేనట్లే తెలుస్తుది. ముగ్గురాయిని మింగే ఆ ముధీర్ ఎవరో, ఆయన ఎక్కడ నుంచి వచ్చాడో తెలియదు గాని ఎప్రభుత్వం మారిన ఎవరు అధికారంలోకి వచ్చిన ఆ ముధీర్ మాటకు ఎదురు లేదు. ఆ యన మంత్రానికి తిరుగు లేదు. యావద్ స్థిర, చారాస్థులను గనుల అభివృద్ధి కోసం గ్రామస్థులు దారాధత్తం చేసి మిల్లులు నిర్మించుకుంటే, కనీసం వారికి మిల్లులు అదేందుకు ముగ్గురాయి కూడా ఇవ్వకుండా వారిపట్ల యాజమాన్యం చూపుతున్న కఠినత్వం ఎంతటిదో చెప్పకనే తెలుస్తుంది. ఎన్నో దశా బ్దాల నుంచి సుమారు 80లక్షల టన్నులు నిల్వ ఉన్న సి అండ్ డి ముగ్గురాయిని ఇంత కాలం మిల్లుల యజమానులకు అధిక రేట్లకు విక్రయించి, ప్రస్తుతం ఏ, బి, గ్రేడుల ఖనిజం ఉత్పత్తి లేని సమయంలో అధిక మొత్తం నిల్వ ఉన్న సి. డి. ఖనిజాన్ని అధిక రేట్లకు విక్రయించి సంస్థకు, ప్రభుత్వానికి ఆధాయాన్ని గడించి పెట్టాలి సిన యాజమాన్యం ముదీరు కు మీలాఖత అయి నిల్వ వున్న ఖనిజాన్ని సుమారు టన్ను పై ?700లు మేర తగ్గించి ముధీర్ కు విక్రయించడం పై సర్వత్ర విమర్శలు వస్తున్నాయి. అయితే పిల్లికి గంట కట్టే ఎలుకలు లేవన్నట్లు మిల్లుల యజమానుల పరిస్థితి ఉన్నట్లు తెలుస్తుంది. దీంతో వారు ఆడిందే ఆట, పాడిందే పాట అన్నట్లు తెలుస్తుంది. మిల్లుల యజమానులు కోనేది రాయే తక్కువ దానికి తోడు పౌడర్ అర్ధర్లు లేక అప్పుల కోసం, లేదా కరెంటు బకాయిల కోసమో రాయి అమ్ముకుంటే వారిని కఠినంగా శిక్షించడమే కాకుండా ఆమిల్లులను బ్లాక్ లిస్టులో పెట్టడం మరీ దారుణం అన్నట్లు యజమానులు ఆవేదన చెందు తున్నారు. ఈ నెపంతో సుమారు 55మిల్లులను గత కొంత కాలంగా బ్లాలిస్టులో పెట్టి వేదిస్తున్నట్లు తెలుస్తుంది. ఆలిస్ట్ నుంచి మిల్లులను తొలగించాలని మిల్లు యజమానులు ఆవేదన చెందుతున్నట్లు తెలుస్తుంది అదే ముధీర్ అయితే ఏకంగా స్థాకు పాయింట్లో ఖనిజాన్ని నేరుగా విక్రాయించుకోవచ్చు సార్ చేస్తే పొరబాటు పిల్లులుచేస్తే తప్పు అన్న చందంగా ఉందని మిల్లుల యజమానులు అంటున్నారు. సంస్థ యార్డులో అత్యంత విలువైన ఖనిజాలు ఏ గ్రేడు సుమారు 35వేల టన్నులు, బి. గ్రేడు 60నుంచీ 70వేల టన్నులు రామారమి ఉండగా సి అండ్ డి ఖనిజం మాత్రం 80నుంచి 90లక్షల టన్నుల వరకు నిల్వ ఉన్నట్లు తెలుస్తుంది.

# అంగవైకల్యం శరీరానికి మాత్రమే-సంకల్పానికి కాదు

## 66వ అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 3)**
అంగవైకల్యం శరీరానికే గానీ సంకల్పానికి కాదని ఉమెన్ డెవలప్మెంట్, చైల్డ్ వెల్ఫేర్, డిజేబుల్, ఓల్డ్ ఏజ్, ట్రాన్స్‌జెండర్ కమిటీ చైర్మన్ మరియు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత అన్నారు. కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహించిన 66వ అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని ఆమె జ్యోతిని వెలిగించి ప్రారంభించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు అన్ని రంగాల్లో రాణిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి అందిస్తున్న పథకాలు మరింత బలోపేతం అయ్యాయని తెలిపారు. పెన్షన్‌ను ?3,000 నుండి ?6,000కు పెంచడం, బ్యాక్లాగ్ పోస్టుల భర్తీ, ప్రభుత్వ కార్యాలయాల్లో ర్యాంపులు%-%లిఫ్ట్‌లు%-%టాయిలెట్ సౌకర్యాలు ఏర్పాటు, వసతి గృహాల పూర్తి తదితర కార్యక్రమాలను త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగస్తుల ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ సమస్యలను పరిష్కరించే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**'2016 చట్టంతో 21 విభాగాల డిజేబిలిటీ గుర్తింపు'** జిల్లా న్యాయ సేవా సాధికారత సంస్థ

సంస్థ సెక్రటరీ లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ, డిజెబిలిటీ చట్టం%-%2016లో 21 అంశాలను చేర్చి చట్టాన్ని బలపరచారని తెలిపారు.



కోర్టు కార్యాలయాల్లో ర్యాంపులు, టాయిలెట్లు, వీల్‌చైర్లు ఏర్పాటు చేశామని వివరించారు.

సుప్రీంకోర్టు జడ్జి విక్రమ్ నాథ్ వెబ్‌నార్ ద్వారా విభిన్న ప్రతిభావంతులకు ఆసుపత్రుల్లో సహాయకుల అవసరం లేకుండానే చికిత్స లభించేందుకు ప్రభుత్వ శాఖలకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.

ఆర్టీసీ బస్సుల్లో సీట్లు రిజర్వేషన్‌పై రాష్ట్రవ్యాప్తంగా ఆదేశాలు వచ్చినట్లు గుర్తు చేశారు.

డయల్ 15100 టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా ఉచిత న్యాయ సేవలు లభిస్తాయని సూచించారు.

**"సర్కార్ సదుపాయాలు గ్రామాల చివరి వ్యక్తికీ చేరాలి"**
**జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్**

విభిన్న ప్రతిభావంతులు ధైర్యవంతులని, వారికి అందుతున్న ప్రభుత్వ పథకాలు గ్రామాల చివరి వ్యక్తికీ చేరేలా అందరూ కృషి చేయాలని అన్నారు.

కార్యాలయాల్లో ర్యాంపులు, టాయిలెట్లు, వెయిటింగ్ రూములు ఏర్పాటు చేశామని, విద్య%-%ఉద్యోగాల్లో



రిజర్వేషన్ అందుబాటులో ఉందని తెలిపారు. అక్షరాస్యత పెరిగినందున అన్ని రంగాల్లో వారు రాణిస్తున్నారని పేర్కొన్నారు.

**అసిస్టెంట్ డైరెక్టర్ ఫాతిమా రయిస్ వివరాలు**

జిల్లాలో విభిన్న ప్రతిభావంతులకు అందిస్తున్న సేవలను వివరించారు.

మేప్మా ద్వారా 3 కోట్లు 80 లక్షల 30 వేల పీఎం స్వానిధి చెక్కులు పంపిణీ

పట్టణ విభిన్న ప్రతిభావంతులకు మేప్మా ఆధ్వర్యంలో భారీ మొత్తంలో పీఎం స్వానిధి చెక్కులు అందజేశారు.

సాంస్కృతిక కార్యక్రమాలు నాయకుల సమస్యల ప్రస్తావన

విభిన్న ప్రతిభావంతుల టీచర్ బాబురావు గానం అందరినీ అలరించారు.

నాయకులు రాఘవయ్య, బాబురావు, అనిల్‌కుమార్, రాధామనోహరి, రాజామణి, ఎల్లప్ప, వీరేష్, డాక్టర్ గ్రేస్ సెలెస్టియల్, భార్గవ్ చౌదరి, సాదిక్ భాషా తదితరులు






తమ సమస్యలను ప్రస్తావించారు.

చివరగా వారికి సన్మానం నిర్వహించారు.

కార్యక్రమంలో పాల్గొన్నవారు

పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ ఫాతిమా రయిస్, డీఆర్డీఏ పీడీ రమణా రెడ్డి, సీఈఓ. సెట్కూరు వేణుగోపాల్, మేప్మా పీడీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# గోరంట్ల అంగన్వాడీ కేంద్రంపై కలెక్టర్ అసంతృప్తి

## పని తీరు లోపాలపై అంగన్వాడీ టీచర్ ఫాతిమా విధుల్లో నుంచి తొలగింపు ఆదేశం

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 3)**
కోడుమూరు మండలం గోరంట్ల అంగన్వాడీ కేంద్రం పని తీరు పట్ల జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. శుభ్రత లేమి, రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించకపోవడం, స్టాక్ వివరాల్లో అనేక తేడాలు వెలుగులోకి రావడంతో అంగన్వాడీ టీచర్ ఫాతిమాను వెంటనే విధుల నుండి తొలగించాలని ఐసీడీఎస్ పీడీ విజయకు కలెక్టర్ ఆదేశించారు.

బుధవారం జరిగిన ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ గర్భిణీ స్త్రీలకు అందించే టేక్ హోమ్ రేషన్, పిల్లలకు అందించే పాలు, గుడ్లు, పోషకాహార పదార్థాలు, రిజిస్టర్ లను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్‌లో 1309 గుడ్లు చూపగా, కేంద్రంలో 1584 గుడ్లు ఉండటం కలెక్టర్ దృష్టికి వచ్చింది. గత నెల మూడో, నాలుగో వారాల్లో వచ్చిన



గుడ్లను టేక్ హోమ్ రేషన్ కింద గర్భిణులు, బాలింతలకు ఎందుకు పంపిణీ చేయలేదని కలెక్టర్ ప్రశ్నించారు.

అదే విధంగా, అటెండెన్స్ రిజిస్టర్‌లో పిల్లలు హాజరు కానప్పటికీ 100 శాతం హాజరుగా నమోదు చేయడం, ప్రీ%-%స్కూల్ కిట్స్ వాడకపోవడం, పిల్లలకు కనీసం ఏ, బి, సి కూడా నేర్పకపోవడం వంటి అంశాలపై కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వయస్సుకు తగిన ఎత్తు, బరువు రిజిస్టర్ చూపించాలని కోరగా, ఆ రిజిస్టర్‌ను అంగన్వాడీ టీచర్ నిర్వహించకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అన్ని లోపాల నేపథ్యంలో టీచర్ ఫాతిమాను విధుల నుండి తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడీలను సక్రమంగా వెరిఫై చేయని సూపర్వైజర్‌కు కూడా నోటీస్ ఇవ్వాలని ఐసీడీఎస్ పీడీకి కలెక్టర్ సూచించారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, వైద్యశాలను తహసీల్దార్లు, ఎంపీడీవోలు తప్పనిసరిగా సందర్శించాలని కలెక్టర్ ఆదేశించారు.

కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ విజయ, తహసీల్దార్ నాగరాజు, సీడీపీఓ వరలక్ష్మి, సూపర్వైజర్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల పునర్నిర్మాణానికి రూ.3.60 కోట్ల మంజూరు

## ఎమ్మెల్యేకు లేఖ పంపిన దేవాదాయశాఖ మంత్రి ఆనం -ముఖ్యమంత్రి చంద్రబాబు , మంత్రి ఆనం కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం సంక్షేమం, డిసెంబర్ 03,(రిపబ్లిక్ న్యూస్):**
అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృషి ఫలించింది. నగరంలోని మొదటి రోడ్డు శ్రీ కాశీవిశ్వేశ్వర-కోదండరామ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ.3.60కోట్ల దేవాదాయశాఖ మంజూరు చేసింది. ఈమేరకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు లేఖ పంపారు. జిల్లాలో అత్యంత ప్రాముఖ్యత కల్గిన ఈ ఆలయం పునర్నిర్మాణం చేపట్టాలని, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మొదటి నుంచి ప్రయత్నాలు చేస్తున్నారు. పురాతనమైన ఈ ఆలయానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న భక్తులు తరలివస్తుంటారు. ఈ నేపథ్యంలో ఆలయ పునర్నిర్మాణం చేయాలన్న కోరిక భక్తుల్లో కూడా ఉంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి దేవదాయ శాఖ దృష్టికి ఈ అంశాన్ని పలుసార్లు తీసుకెళ్లారు. గత అసెంబ్లీ సమావేశాల



నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి మంత్రి ఛాంబర్ కు వెళ్లి వినతి పత్రం అందజేశారు. ఆలయానికి రూ.4.50కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆలయానికి సంబంధించిన ఫోటోలను ఇతర వివరాలను మంత్రికి సమర్పించారు. దీనిపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సానుకూలంగా స్పందించి.. ఆలయానికి నిధులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం, ప్రభుత్వ నిబంధన ప్రకారం రూ.3.60 కోట్లు మంజూరు చేశారు. మిగిలిన 20శాతం నిధులు విరాళాల ద్వారా ప్రజలు అందించాలని తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే దగ్గుపాటికి లేఖ కూడా పంపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, దేవాదాయశాఖ మంత్రి ఆనం కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల అభిప్రాయాలను గౌరవించి.. ఆలయ నిర్మాణానికి సహకరించినందుకు ధన్యవాదములు తెలిపారు. త్వరలోనే ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని.. జిల్లాలోనే ఈ ఆలయాన్ని అద్భుతంగా నిర్మిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# శ్రీ ముక్తీశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా శ్రీనివాసులు





**బండి ఆత్మకూరు, డిసెంబర్ 3, (రిపబ్లిక్ న్యూస్):-**
మండల పరిధిలోని భోజనం గ్రామంలో వెలసిన శ్రీ ముక్తేశ్వర స్వామి నూతన పాలకమండలి నియమించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నాగ ప్రసాద్ తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం దేవదాయ శాఖ నంద్యాల డివిజన్ తనిఖీ అధికారి హరిచంద్ర రెడ్డి ముక్తేశ్వర స్వామి ఆలయంలో నూతన పాలకమండలి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ చైర్మన్ గా గ్రామానికి చెందిన సఖినేల శ్రీనివాసులను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులుగా సుధాకర్ రెడ్డి, పెద్దదేవలాపురం గ్రామానికి చెందిన పెద్ద స్వామి, సుబ్బరాయుడు ,అనసూయ, రాములమ్మ, రత్నమ్మలతో పాటు అర్చకులు వెల్లాల యజ్ఞరామయ్య శర్మను ఎక్స్ అఫీషియల్ మెంబర్గా ఎన్నుకున్నారు. వీరందరి చేత ఆలయ అధికారులు ప్రమాణ శ్రీకారం చేయించి దేవదాయ శాఖ తరపున పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది నాగరాజు పాల్గొన్నారు.

**సంత జూటూరు ఆలయ చైర్మన్ గా నాగ శ్రీనివాసరెడ్డి**

అలాగే మండల పరిధిలోని సంత జుటూరు గ్రామంలో వెలసిన శ్రీ చెన్నకేశవ, ఆంజనేయస్వామి దేవస్థానం ఆలయ చైర్మన్ గా గ్రామానికి చెందిన కె నాగ శ్రీనివాసరెడ్డిని ఎన్నుకున్నారు. దేవదాయ శాఖ అధికారులు ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు. సభ్యులుగా బాల రంగన్న, చిన్న శేషన్న, శారద, రాములమ్మ, పార్థసారథి, జయలక్ష్మి, రఘునాథరెడ్డి, సుబ్రహ్మణ్య గౌతమ్ కుమార శర్మలను నియమించారు. అయితే ఆలయ ఈవో నాగప్రసాద్ ఆధ్వర్యంలో దేవదాయ శాఖ నంద్యాల డివిజన్ తనిఖీ అధికారి హరిచంద్ర రెడ్డి నూతన పాలకమండలి చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. నూతనంగా ఏర్పాటైన పాలకమండలి సభ్యులను దేవస్థానం అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ముమ్మడి కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనతోపాటు ముమ్మడి నాగేంద్ర రెడ్డి, గ్రామ సర్పంచ్ వేలగల రామచంద్రుడు, టిడిపి నాయకులు మహేష్ రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చిప్పగిరి ఆర్ఎస్కే సెంటర్ నందు అన్నదాత సుఖీభవ

**చిప్పగిరి, డిసెంబర్, 3,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి స్థానిక ఆర్ఎస్కే సెంటర్ నందు బుధవారం అన్నదాత సుఖీభవ కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమానికి కేడీసీసీ చైర్మన్ కొండ రామాంజిని, చిప్పగిరి మండల కన్వీనర్ పురుషోత్తం, సర్పంచ్ దాసరి గోవిందరాజులు, కో క్లస్టర్ ఇన్చార్జ్ ప్రభాకర్ పాల్గొన్నారు, కెడిసిసి చైర్మన్ కొండ రామాంజనేయులు మాట్లాడుతూ ప్రతి రైతులకు పరికరాలు పనిముట్లు గోడలు రైతులకు అందే విధంగా చూడాలని కోరారు,



మండల కన్వీనర్ కొండా పురుషోత్తం మాట్లాడుతూ రైతుల నుండి భారీ స్పందన లభించిందని అన్నదాత సుఖీభవ పథకం చిన్న, సన్న కారు రైతులు కుటుంబాలకు ఆర్థిక సాయం కూటమి ప్రభుత్వం అందించందని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆర్ఎస్కే అధికారి రంగస్వామి, ఏఈఓ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ నుంచి పార్లమెంట్ వరకు అభివృద్ధి





**చిప్పగిరి, డిసెంబర్, 3,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి జనసేన మండల కన్వీనర్ కె.చిరంజీవి బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈరోజు ఆలూరు నియోజకవర్గం హోల హర్వి మండలంలో ఎన్డీఏ కూటమి విస్తృతస్థాయి సమావేశం కర్నూలు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు చింత సురేష్ బాబు ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వెంకప్ప ఆధ్వర్యంలో సమావేశం జరిగిందని, సమావేశంలో ప్రతి గ్రామం మండల నియోజకవర్గ స్థాయిలో ఐదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేయాలని పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేసే వారికి వివిధ దశలో గుర్తింపు ఉంటుందని చిప్పగిరి మండలంలో చాలా సమస్యలు ఉన్నాయని త్వరగా ఈ సమస్యలను పరిష్కరించాలని కోరానని తెలిపారు త్వరలో చిప్పగిరి మండలంలో ఎన్డీఏ జనసేన పార్టీ సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారని చిప్పగిరి జనసేన మండల కన్వీనర్ కె. చిరంజీవి తెలిపారు.

# రబిలో ఆరుతడి పంటలు మాత్రమే వేయండి



## -డీఏవో వెంకటేశ్వర్లు




**బండి ఆత్మకూరు, డిసెంబర్ 3, (రిపబ్లిక్ న్యూస్):-** రబీ సీజన్లో వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని ఈర్నపాడు గ్రామంలో జరిగిన రైతన్న మీకోసం గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని ఆయన రైతులతో కలిసి దూరదర్శన్లో వీక్షించారు. ఇందులో భాగంగా వెటర్నరీ శాఖ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఏర్పాటుచేసిన స్టాల్స్ ను ప్రకృతి వ్యవసాయ చక్రమును ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వీటిని డిఏఓ పరిశీలించారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గ చూపాలన్నారు. దీంతో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభదాయకం రావడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. అలాగే పంచ సూత్రాలతో జీవిఏ పెరిగి రైతులకి పెట్టుబడి తగ్గి వ్యవసాయం గిట్టుబాటుగా మారుతుందని తెలిపారు. వివిధ పంటల దిగుబడి యాక్షన్ ప్లాన్ గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. రైతులు వ్యవసాయంతో పాటు పశుపోషణ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ వెంకట లచ్చమ్మ, మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్, ఎంపీడీవో గాయత్రి, పసవైద్యాధికారి డాక్టర్ జోష్న, ప్రకృతి వ్యవసాయ విభాగ అధికారి అబ్దుల్, తెలుగు ప్రాజెక్టు ఏఈ సౌమ్య ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్ లో టెండర్ అగ్రిమెంట్ షరతులు

# ఉల్లంఘిస్తున్న యజమానులు







**ఎమ్మిగనూరు,డిసెంబర్ ,3( రిపబ్లిక్ న్యూస్):** ప్రసిద్ధి పుణ్యక్షేత్రం మంత్రాలయంలో ఏపీఎస్ఆర్టీసీ బస్ స్టాండ్ నందు గత సంవత్సరాలలో టెండర్స్ ఏర్పాటు చేయడం జరిగింది అయితే దానిలో కొంతమంది ప్రభుత్వం టెండర్స్ దక్కించుకోవడం జరిగింది అయితే వారు ప్రభుత్వం చేపట్టిన టెండర్స్ కాకుండా ఇతర కార్యకలాపాలకు వినియోగించుకోవడం జరుగుతుంది మంత్రాలయం ఏపీఎస్ఆర్టీసీ బస్టాండు లోపల ప్రభుత్వము టెండర్ దారుణకు క్యాంటీన్, డార్మెంటరీ అగ్రిమెంట్ చేయించడం జరిగింది కానీ అగ్రిమెంట్ యజమాని ప్రభుత్వము డార్మెంటరీ ఉపయోగించుకోవాలని అగ్రిమెంట్ ఉంటే ఆయన లాడ్జి రూములకు, బాత్రూమ్స్ ఫ్రెష్ నిర్మించుకొని. భక్తాదులను వేలకు వేలు లాగుతూ ఉపయోగించుకోవడం జరుగుతుంది. మరో యజమాని ప్రభుత్వము అగ్రిమెంట్




30ఐ100 ఖాళీ స్థలంలో సప్లయర్స్ నిర్మించుకోవాలని ప్రభుత్వం చేపట్టింది. కానీ అగ్రిమెంట్ యజమాని ఆ ఖాళీ స్థలంలో సప్లయర్స్ బదులుగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్ షాపు, ఎలక్ట్రికల్ షాపు, సిమెంట్ షాపు, ఐరన్ షాపు, సప్లయర్ షాపు గా ఐదు షాపులు నిర్మించడం జరుపుకుంటున్నారు అలాగే సప్లయర్స్ సైకిల్ స్టాండ్ అగ్రిమెంటు ముగిసినది అయినా కూడా షాపులు దర్గా నడుపుతున్నారు. ఒక వ్యక్తి ఏకంగా ఆర్టీసీ 10ఐ20 ఖాళీ స్థలంలో కబ్జా చేసి చెరుకు రసం షాపు నిర్మించుకున్నారు. ప్రభుత్వం లాకర్ యజమానికి వస్తువులు పెట్టుకోవడానికి లాక్ రూము ఏర్పాటు చేశారు. కానీ అగ్రిమెంట్ యజమాని వాటర్ బాటిల్స్, కూల్ డ్రింక్స్, తినుబండారాలు, షాపులు గా నిర్మించడం జరిగింది. షాప్ యజమానులు ఎమ్మార్పీ కాకుండా అధిక ధరలతో వ్యాపారం నిర్వహిస్తున్నారు మరి ఎన్నో షాపులు ఏపీఎస్ఆర్టీసీకి విరుద్ధంగా యజమానులు వ్యాపారం కొనసాగిస్తూ ప్రజలను మరియు అక్కడికి వచ్చే నలమూల రాష్ట్రాల నుంచి వచ్చే భక్తాధులను అధిక ధరలతో మోసం చేస్తున్నారని అలాగే స్థానికులు అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న చర్యలు తీసుకునే నాథుడే లేడు అని స్థానికులు తెలిపారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం



### జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 3, (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటుందని, ప్రతి గ్రామంలో రైతులకు అవసరమైన సేవలు రైతు సేవా కేంద్రాల ద్వారా సమయానికి అందేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. బుధవారం మీకోసం రైతన్న కార్యక్రమంలో భాగంగా నంద్యాల రూరల్ మండలంలోని పెద్దకొట్టాల గ్రామ రైతు సేవా కేంద్రంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రైతులతో కలిసి తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గ నల్లజర్ల రైతు సేవ కేంద్రంలో మీకోసం రైతన్న వర్క్ షాప్ లో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందేశాన్ని ప్రత్యక్ష ప్రసారంగా వీక్షించారు.తదనంతరం కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రబీ సీజన్‌కు సంబంధించిన ఈ–క్రాప్ నమోదు విధానం, ఎరువుల లభ్యత మరియు సరఫరా నిర్వహణపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ప్రస్తావించిన సాగు సమస్యలు, భూ సంబంధిత ఇబ్బందులు, శాఖా సేవల ఆలస్యాలపై విపులంగా చర్చించి, అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కార చర్యలు ప్రారంభించారు. రైతుల విజ్ఞప్తి మేరకు యూరియా ఎరువు తక్షణ సరఫరా కోసం వెంటనే ఆదేశాలిచ్చారు. విత్తనాలు, ఎరువులు, ఇన్‌పుట్లు, సాగు రుణాలు, పంట బీమా వంటి అన్ని రంగాల్లో రైతులకు పూర్తి స్థాయి సహాయాన్ని అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం వల్ల వాటి పరిష్కారం వేగవంతం అవుతుందని, 'మీకోసం రైతన్న' వంటి కార్యక్రమాలు గ్రామీణ వ్యవసాయ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయని కలెక్టర్ అన్నారు.కార్యక్రమంలో %PAC% చైర్మన్ పగిడాల ప్రేమనాథ్ రెడ్డి, సర్పంచ్ కె. వెంకట రమణ, %MPTC% కాలే నాగేశ్వరరావు, వీర కుమార్ రెడ్డి, నాలి మధుసూదన్, నాలి రాజేష్, గ్రామ వ్యవసాయ అధికారి కె. మురలీ మోహన్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

## ఆర్జీఎంలో జేఎన్టీయూ బాస్కెట్బాల్ జట్టు ఎంపిక పోటీలు.



**పాణ్యం ,ప్రతినిధి,డిసెంబర్,03,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** మండలంలోని ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జేఎన్టీయూఏ బాస్కెట్బాల్ జట్టు ఎంపిక పోటీలు ఘనంగా నిర్వహించారు, ఈ పోటీలను జేఎన్టీయూ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ చివరి వారంలో బెంగుళూరులోని క్రైస్ట్ యూనివర్సిటీలో జరిగే జాతీయ బాస్కెట్బాల్ పోటీలలో ఎంపికైన అమ్మాయిలు చెన్నైలోనీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో జనవరిలో జరిగే జాతీయ పోటీలలో అబ్బాయిలు పాల్గొంటారని తెలిపారు. చదువుతోపాటు క్రీడలు ఎంతో ముఖ్యమని క్రీడలతో ఆరోగ్యం పొందవచ్చు అన్నారు. జేఎన్టీయూ పరిధిలోని వివిధ కళాశాలలకు చెందిన 80 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు కళాశాల డైరెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ కమిటీ సభ్యులు శ్రీనివాసరావు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ సభ్యులు, బాస్కెట్బాల్ కోచ్ జగన్నాథరెడ్డి, బాస్కెట్బాల్ ఫెడరేషన్ ఇండియన్ రిఫరీ నరసింహారావు, ఆల్ ఇండియా బాస్కెట్బాల్ ఏపీ పోలీస్ స్పోర్ట్స్ కోచ్ శ్రీనివాస్ నాయుడు, నంద్యాల అర్బన్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మాధవి రెడ్డి, కోచ్ లు నవీన్ కుమార్, పీడీలు వెంకటేష్, చంద్రారెడ్డి, వెంకటేష్ నాయక్, ముని శంకర్, రాము నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## బోయ వాల్మీకులను ఎస్. టి. జాబితాలో చేర్చాలని పార్లమెంట్ లో గళమెత్తిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.




**నంద్యాల డిసెంబర్ 3, (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ లోని బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడం అనేది చాలా నిర్లక్ష్యానికి గురైన సమస్య అని బుధవారం లోక్ సభలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి గలమెత్తారు.లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ మన శాసనాలు ఈ శక్తివంతమైన వేటగాళ్ళ గురించి, వారి ఏకైక వృత్తి వేట అని చెబుతున్నాయని, మన శాసనాలు ఈ శక్తివంతమైన వేటగాళ్ల గురించి ప్రారంభమవుతాయని, వారి ఏకైక వృత్తి వేట, ఇప్పుడు అటవీ ఉత్పత్తులను, వ్యవసాయాన్ని సేకరించడం. వారు ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉన్నారన్నారు. ఈ వ్యక్తులను 1871లో క్రిమినల్ ట్రైబల్ చట్టంలో చేర్చారని మనకు గుర్తు చేయడానికి ఇది ఒక కారణమని, 1961లో, భారత డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ కూడా బోయా కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని పేర్కొన్నారని లోక్ సభ దృష్టికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెచ్చారు. 2017లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో శాసనసభ, మండలిలో కమిషన్ కూడా ఏర్పాటు చేసి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి ఏకగ్రీవంగా అసెంబ్లీ ఒక తీర్మానం ఆమోదించిందని ఆమె గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం బోయకులస్థులను ఎస్. టి జాబితాలో చేరుస్తామని వాగ్దానం చేసి, రాజకీయ లాభాల కోసం వాటిని ఉపయోగించుకొని, ఇది ఒక రాజకీయ జిమ్మిక్ చర్చ కూడా చేశారన్నారు. పొరుగున ఉన్న కర్ణాటక వంటి రాష్ట్రంలో బోయ వాల్మీకులు ఎస్టీ హోదాను కలిగి ఉన్నప్పుడు, ఇతర రాష్ట్రాలు, కొన్ని ప్రదేశాలు ఎస్సీ హోదాను పొందుతున్నాయని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎందుకు ఈ హోదాను పొందకూడదు? అని నిలధీశారు. ఎందుకంటే బోయలు చాలా వెనుకబడిన సమాజం, రోజువారీ జీవితంలో చాలాబాధపడుతున్నారన్నారు. స్పీకర్ మేడం నేను ప్రభుత్వాన్ని ఒక బిల్లును ప్రవేశపెట్టాలని, న్యాయం చేయాలని అభ్యర్థిస్తున్నాను, ఎందుకంటే ఇది రాజకీయపరమైనది కాదు, ఇది న్యాయం, రాజ్యాంగ సమానత్వం యొక్క విషయం. ఈ సమాజానికి దయచేసి న్యాయం చేయమని మంత్రిత్వ శాఖను, కేంద్ర ప్రభుత్వాన్ని నేను అభ్యర్థిస్తున్నాను అంటూ లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రసంగించారు.

## ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం







**నంద్యాల క్రైం, డిసెంబర్ 3, (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష నంద్యాల వారి ఆధ్వర్యంలో బుధవారం నూనెపల్లిలోని పొట్టి శ్రీరాములు స్కూల్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల నందు గల భవితా కేంద్రమునందు అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యా అధికారి జనార్ధన్ రెడ్డి హాజరై దివ్యాంగులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం విద్యాశాఖ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో అందజేస్తున్న పథకాల గురించి దివ్యాంగ బాలబాలికలకు అందజేస్తున్న రవాణా భత్యము ఎస్కార్ట్ అలవెన్స్ ప్రత్యేక విద్యాభవితా కేంద్రాల ద్వారా అందించబడుతున్నాయని ప్రతి ఒక్క తల్లిదండ్రులు అవకాశాలను అందిపుచ్చుకోవాలని దివ్యాంగులకు వివక్ష చూపరాదని వారు కూడా సకలాంగులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సహిత విద్యా సమన్వయకర్త జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు తమ పిల్లలను భవితా కేంద్రాలకు పంపాలని ఈ పిల్లల విద్యాభివృద్ధికి భవితా కేంద్రాలు పనిచేస్తున్నాయని ప్రతి ఒక్క




తల్లిదండ్రులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల విద్యాశాఖ అధికారి శ్రీ బ్రహ్మం గారు మాట్లాడుతూ భవితా కేంద్రాల యందు ఫిజియోథెరపీ స్పీచ్ తెరపి సేవలను సద్వినియోగం చేసుకోవాలని తమ పిల్లల అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. శివరాం ప్రసాద్ మాట్లాడుతూ పిల్లలకు మీరు చేస్తున్న సేవ వెల కట్టలేదని మీ పిల్లలను జాగ్రత్తగా చూసుకుంటూ కుటుంబ భారాన్ని ఒక వైపు నిర్వహిస్తూ ఈ పిల్లలకు ఎలాంటి లోటు కలగకుండా చూసుకుంటున్నారో అర్థమవుతుంది. మీరు భగవత్ స్వరూపులు అని తెలియజేస్తూ అధైర్య పడకుండా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. సహాయ సహిత విద్యా సమన్వయకర్త శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ పిల్లల కొరకు ప్రత్యేకంగా డిసెంబర్ మూడవ తేదీన ప్రపంచవ్యాప్తంగా వికలాంగుల దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని ఇలాంటి దివ్యాంగులకు ప్రపంచ వేదికపై ఇంకా మెరుగైన సేవలను అందించుట కొరకు చర్చించడం దివ్యాంగుల చట్టాలను అమలు చేయడము లాంటివి వంటి వాటి గురించి తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి దివ్యాంగ బాలబాలికలకు తమ చేతుల మీదుగా దాతలు పంపిన మంచాలను అందజేయడం జరిగినది ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలలో విజేతలైన దివ్యాంగులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐ కోఆర్డినేటర్ జగన్మోహన్ రెడ్డి, ఏఎమ్ఓ మాధవి, అలస్కో ప్రసన్న కుమార్, అసిస్టెంట్ అఈ కోఆర్డినేటర్ శ్రీనివాసులు హెచ్ఎం గాలయ్య, ఐఈఆర్టీ అయూబ్, మాధవి పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలి

### -నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి. -వికలాంగులపై సామాజిక వివక్ష చూపరాదు-ఎంఈఓ బ్రహ్మం .







**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 3, (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష నంద్యాల వారి ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని నూనెపల్లి పొట్టి శ్రీరాములు మున్సిపల్ ప్రాథమిక పాఠశాల లో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దివ్యాంగ బాల,బాలికలకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. దివ్యాంగ బాలబాలికల కోసం అందజేస్తున్న రవాణా భత్యం, ఎస్కార్ట్ అలవెన్స్,ప్రత్యేక విద్యా భవిత కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు. దివ్యాంగులకు సామాజికంగా సహాయ సహకారాలు అందిస్తే వారు అన్ని రంగాల్లో రాణిస్తారని అని ఆయన తెలిపారు. సమగ్ర శిక్ష సహిత విద్యా సమన్వయకర్త జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలను భవిత కేంద్రాలకు పంపాలని,పిల్లల విద్యాభివృద్ధికి బవిత కేంద్రాలు పని చేస్తాయని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నంద్యాల ఎంఈఓ బ్రహ్మం నాయక్ మాట్లాడుతూ వికలాంగులపై సామాజిక వివక్ష చూపరాధని,వారికి అన్ని విధాలా ప్రోత్సహించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. భవిత కేంద్రాల లో ఫిజియోథెరపీ,స్పీచ్ థెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తద్వారా తమ పిల్లల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి దాతల సహకారంతో మంచాలను అందజేశారు. అనంతరం ఆటల పోటీల్లో విజేతలైన దివ్యాంగులకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో శివరాం ప్రసాద్ సహాయ సహిత విద్యా సమన్వయకర్త శ్రీనివాసులు, కోఆర్డినేటర్ జగన్మోహన్ రెడ్డి ఏఎమ్ఓ మాధవి,ప్రసన్న కుమార్, అసిస్టెంట్ అయి కోఆర్డినేటర్ శ్రీనివాసులు, హెచ్ఎం గా, ఐఇఆర్టి ఆయుబ్ తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

## రాయికల్ తాసిల్దార్ నాగార్జునను వ్యవసాయ మండల ముక్తేషర్వ్ ను రాయికల్ శివాజీ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో అధికారులకు పూల గుచ్చలు





**రాయికల్ పట్టణం, డిసెంబర్ 03, ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్ సుమర్యాదపూర్వకంగా గోనేకాపు శివాజీ రెడ్డి రాయికల్ సంఘ కార్యవర్గం ఆధ్వర్యంలో అధ్యక్షులు కుంభం శ్రీనివాస్ రెడ్డికలిసి పూల గుచ్చమిచ్చారు తర్వాత మాట్లాడుతూ మా రైతులకు అధిక పంట దిగుబడును సాధించేందుకు తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని అదేవిధంగా ప్రభుత్వపరంగా అందజేయబడే వివిధ వ్యవసాయ సబ్సిడీ పథకాలు అర్హులైన రైతులకు అందివ్వాలని కోరడం జరిగిందని శివాజీ రెడ్డి సంఘ అధ్యక్షులు కుంభం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు అలాగే మండల తాసిల్దార్ నాగార్జున నువ్వు కలిసి పూల కుతుబ్మించారు గుచ్చం సంఘ సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## దివ్యాంగులను దైవ స్వరూపులుగా భావించి ప్రోత్సహించాలి

### -ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గట్టు రమేష్ నరసయ్య

**రాయికల్ పట్టణం డిసెంబర్ 03, ( రిపబ్లిక్ న్యూస్)**దివ్యాంగులను వారికి ఇష్టమైన రంగంలో రాణించేలా ప్రోత్సహించాలని జగిత్యాల జిల్లా రాయికల్ మండల విద్యాశాఖాధికారి యస్ రాఘవులు అన్నారురాయికల్ పట్టణంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా భవిత కేంద్రం ఆధ్వర్యంలో దివ్యాంగ పిల్లలకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యంగ పిల్లలను ఓపికగా చూసుకోవాలని సూచించారుతెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ మాట్లాడుతూ కొన్ని కారణాల వల్ల కొందరు పుట్టుకతో కొందరు ప్రమాదాల వల్ల వికలాంగులు అవుతున్నారని అలాంటి వారిలో చాలా మంది తమలో ఉన్న లోపాలను అధిగమించి ఎన్నో విజయాలు సాధించారని గుర్తు చేశారు .ప్రాథమిక



పాఠశాల ప్రధానోపాధ్యాయులు గట్టు రమేష్ నర్సయ్య మాట్లాడుతూ దివ్యాంగులను దైవ స్వరూపులుగా భావించి తగిన సహాయం చేయాలని కోరారు వారిలో అంతర్గత శక్తులు ఉంటాయని మంచి శిక్షణ ఇస్తే అద్భుతంగా



ఎదుగుతారని అన్నారుఈ కార్యక్రమంలో భవిత కేంద్రం శిక్షకులు పెద్దోళ్ళ సృజన ఉపాధ్యాయులు లక్కాడి రాజరెడ్డి వేల్పుల గంగారాజం పి.శ్రీనివాస్ స్వరూప యండి. రాజమహ్మద్ ఎ.పద్మ,జి.తరంగిణి,ఎ.రజితయస్. శోభ తదితరులు పాల్గొన్నారు

## జగిత్యాల జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ అమలు డీజేలు వాడరాదు

### ఎస్పీ అశోక్ కుమార్ వెల్లడి




**రాయికల్ పట్టణం, డిసెంబర్ 03, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లాలో పోలీసు అమలు,పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం జిల్లాలో నెలరోజులపాటు పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు రాస్తారోకోలు నిరసనలు ర్యాలీలు పబ్లిక్ మీటింగు సభలు సమావేశాలు నిర్వహించరాదని నిబంధనలకు విరుద్ధంగా డీజే వినియోగించరాదని ఎస్పీ తెలిపారు శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పనిసరి అని హెచ్చరించారు డీజే లు వాడారాదని డీజే లకు జిల్లా వాప్తంగా ఎలాంటి పర్మిషన్లు లేవని అశోక్ కుమార్ తెలిపారు

## తిమ్మయ్య పల్లిలోతల్లిపై పోటీకి దిగిన కూతురు

### ఇద్దరికీ ప్రధాన పార్టీల మద్దతు



**రాయికల్ పట్టణం,డిసెంబర్ 03, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లాలోతెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల్లో ఆసక్తికర సన్నివేశాలు చోటుచేసుకుంటున్నాయి జగిత్యాల జిల్లా తిమ్మయ్య పల్లెలో సర్పంచ్ పదవికి తల్లీ,కూతురు ఎదురెదురుగా బరిలో దిగడంతో పోరు రసవత్తరంగా మారింది బీసీ మహిళ రిజర్వేషన్ రావడంతో తల్లి గంగవ్వ, ఆమె కూతురు సుమలత ఇద్దరూ పోటీకి సై అన్నారుఎన్నికల్లో బంధుత్వాన్నీ కూడా పట్టించుకోవడం లేదువచ్చిన అవకాశాన్ని వదిలిపెట్టడం లేదు. పంచాయితీ ఎన్నికల్లో అన్నాతమ్ముళ్లు బావామరుదులువేరు వేరు పార్టీల మద్దతులో తలపడటం ఇప్పటివరకు చూశాందింతో పోరు రసవత్తరంగా మారిందిమరి తల్లి గెలుస్తుందా?కూతురు గెలుస్తుందా? అన్న చర్చ గ్రామస్థుల్లో నడుస్తోంది ఏది ఏమైనా ప్రధాన పార్టీలు బిజెపి కాంగ్రెస్ టిఆర్ఎస్ అభ్యర్థులు బరిలో ఉన్న ఏకగ్రీవం కొరకై ప్రధాన పార్టీలు చర్చలు జరుపుతున్నట్టు వార్తలు నామినేషన్ విత్ డ్రా సమయం డిసెంబర్ ఆరు వరకు ఉంది అంతలో ఏమైనా జరగవచ్చు

## గ్రామలా సర్పంచ్ ఎన్నికలలో మెజారిటీ గ్రామపంచాయతీలో ఏకగ్రీవ ఎన్నిక జరిగేలా చూడాలి

### జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గజేంగి నందయ్యను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ శాలువాతో సత్కరించారు

### జగిత్యాల జిల్లాలో అధిక స్థానాలను సర్పంచులను కాంగ్రెస్ పార్టీ దక్కించుకోవాలని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్య



**రాయికల్ పట్టణం,డిసెంబర్ 03, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా సంజయ్ ని, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య కలిసారు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చిన జిల్లా అధ్యక్షుడు గజేంగి నందయ్య ని శాలువాతో సత్కరించారు ఎమ్మెల్యే డా సంజయ్ జగిత్యాల నియోజకవర్గంలో సర్పంచ్ ఎన్నికలలో మెజారిటీ గ్రామపంచాయతీల్లో ఏకగ్రీవ ఎన్నిక జరిగేలా అభ్యర్థులను ప్రోత్సహించాలని నిర్ణయించారు

## వీరాపూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్గా దుండిగల గంగు రామస్వామి పాలకవర్గం ఏకగ్రీవం

### -8 వార్డులలో ఏకగ్రీవం



**రాయికల్ పట్టణం డిసెంబర్ 03, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వీరాపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవమైంది గ్రామానికి చెందిన దుండిగాల గంగు రామస్వామి ఒక్కరే సర్పంచ్ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు 8 వార్డులో గాను ఒక్కోక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో వాళ్లంతా ఏకగ్రీవమయ్యారు ఒకటో వార్డులో దొమ్మటి లావణ్య రెండో వార్డు నుండి మహమ్మద్ అమీర్చి మూడో వార్డ్ నుండి తొట్లే రాజిరెడ్డి నాలుగో వార్డ్ నుండి చెట్టుపల్లి అంజయ్య ఐదో వార్డ్ నుండి ముక్కెర నరేష్ ఆరో వార్డు నుండి దుంపేట నర్సారెడ్డి ఎడో వార్డు నుండి నీలి మమత 8వ వార్డు నుండి సుందరగిరి మురళి ఈ వార్డులలో నామినేషన్లు వేశారు వీరంతా ఏకగ్రీవంగా అయ్యారు కాగా దు %శీ%డిగాల గంగు గ్రామంలో ఇదివరకే రెండు పర్యాయాలు సర్పంచ్ గా పని చేశారు వీరి ఎన్నికైనట్లు అధికారులు ఇంకా ప్రకటించలేదు

## గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

### వికారాబాద్ జిల్లా ఎన్నికల పరిశీలకులు షేక్ హాష్మీన్ బాష.

**యాలాల..డిసెంబర్ 3..(రిపబ్లిక్ న్యూస్).** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పారదర్శకంగా నిర్వహించాలని వికారాబాద్ జిల్లా ఎన్నికల పరిశీలకులు షేక్ హాష్మీన్ భాష అధికారులకు సూచించారు.బుధవారం వికారాబాద్ జిల్లా యాలాల్ మండలంలోని కమలాపూర్, క్లస్టర్ లలో నామినేషన్ల విత్ డ్రా ప్రక్రియను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి లతో కలిసి వికారాబాద్ జిల్లా ఎన్నికల పరిశీలకులు షేక్ హాష్మీన్ భాష పరిశీలించారు. ఈ సందర్భంగా కమలాపూర్ క్లస్టర్ లో



గల కమాల్పూర్ , విశ్వనాథ్ పూర్, రాఘవ పూర్ గ్రామపంచాయతీలకు సంబంధించిన నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని రిటర్నింగ్ అధికారులు పరిశీలకుల దృష్టికి తీసుకువెళ్లారు.
ఈ సందర్భంగా అధికారులతో రిటర్నింగ్ అధికారుల ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ....గ్రామ ప్రంచాయతీల ఎన్నికలు సజావుగా నిర్వహించే క్రమంలో నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా చూడాలన్నారు. నామినేషన్ల పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని ఆమె సూచించారు. గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుడు ఒకటే నామినేషన్ వచ్చినప్పటికీ ఏకగ్రీవం అని ప్రకటించకుండా నిబంధనలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారులు నడుచుకోవాలని సూచించారు. నామినేషన్ల విత్ డ్రా ప్రక్రియ పరిశీలనలో యాలాల ఎంపిడిఓ శ్రీనిజ, రిటర్నింగ్ అధికారులు శ్వేత, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుతదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టులో పవన్ కళ్యాణ్ పై మంత్రి అడ్లురి లక్ష్మణ్ కుమార్ ఘాటు వ్యాఖ్యలు

**రాయికల్ పట్టణం డిసెంబర్ 03, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టు అంజనేయ స్వామి దేవాలయాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల మనోభావాలను



తీవ్రంగా దెబ్బతీశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోనసీమలో విపత్తు సంభవిస్తే తెలంగాణకు ఏం సంబంధం అంటూ పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు బాధాకరమని మంత్రి అన్నారు.

## న్యాయవాదులు మార్గం చూపే వెలుగు దివ్వేలు

### తాండూర్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ప్రతినిధులు - న్యాయవాదులను సన్మానించిన సీనియర్ సిటిజన్స్





**తాండూరు డిసెంబర్ 3 (రిపబ్లిక్ న్యూస్)**
న్యాయవాదులు మార్గం చూపే వెలుగు దివ్వెలు అని తాండూర్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. డిసెంబర్ 3 న్యాయవాదుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం తాండూర్ పట్టణంలోని బార్ అసోసియేషన్ హాల్ నందు న్యాయవాదుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాండూర్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు హాజరై న్యాయవాదులను సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకారపు శివకుమార్, కార్యదర్శి ప్రకాష్, కోశాధికారి బసవరాజ్ తదితరులు మాట్లాడుతూ..
చట్ట పాలనను బలోపేతం చేయడంలో రాజ్యాంగ పవిత్రను కాపాడడంలో న్యాయవాద వ్యవస్థ పాత్ర కీలకమైందని అన్నారు. కోర్టు రాజ్యాంగాన్ని కాపాడే వ్యవస్థ అయితే న్యాయవాదులు వాటి మార్గాన్ని ప్రకాశవంతంగా చేసే వెలుగు దివ్వెలు అని న్యాయవాదులను కొనియాడారు. అనంతరం పలువురి న్యాయవాదులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్అసోసియేషన్ ప్రతినిధులు జొన్నల బస్వరాజ్ ,మరియు మల్లేశం, భీంశెట్టి మధు, గాజుల బస్వసారాజ్, నాగయ్య,,నర్సిరెడ్డి, నర్సిములు, నాగిరెడ్డి, సాయిరెడ్డి, రాములు, అనంతయ్య, నరహరి, అలంపల్లి సిద్దన్న, రఘువీర్ సింగ్ , తదితరులున్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

### బీజేపీ నాయకుల డిమాండ్ -హిందూ మనోభావాలను దెబ్బతీయడం సరియైన పద్ధతి కాదు

**తాండూరు డిసెంబర్ 3 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక సభలో హిందూ దేవతల పై అపహాస్యం చేస్తూ చేసిన వాక్యాల పై వెంటనే ముఖ్యమంత్రి బేసిరత్తుగా క్షమాపణలు చెప్పాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు.బుధవారం బిజెపి తాండూరు పట్టణ శాఖ అధ్యక్షుడు నాగారం మల్లేశం, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ రజనీకాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శి మిట్టి శ్రీనివాస్, బిజెపి నాయకులు తీవ్రంగా ఖండించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...
హిందూ దేవి దేవతల గురించి మాట్లాడే నైతిక హక్కు కూడా కోల్పోయినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదేవిధంగా ఎంఐఎం నాయకులు నాంపల్లి ఎమ్మెల్యే హిందువులను తరిమితే గల్లీలు కూడా సరిపోవు అని హిందువులకు వ్యతిరేకంగా మాట్లాడిన వీళ్ళు వెంటనే బే షరతుల క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ముస్లింల ఓటు బ్యాంకు కోసం దిగజారుడుతనాన్ని తెలియజేస్తుందనీ అన్నారు. హిందూ దేవతల గురించి



ఇలాంటి మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని. లేదంటే హిందూ ప్రజలు క్షమించారని అన్నారు.

## ఓయూలో విద్యార్థులకు పాడైన అన్నం

### విద్యార్థుల అందోళన కనువిప్ప కావాలి

### సిఎం రేవంత్‌పై హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్,డిసెంబర్3:**
మింగ మెతుకు లేదు.. మీసాలకు సంపంగి నూనె అన్నట్లుగా రేవంత్ పాలన తీరు ఉందని సిద్ధిపేట ఎమ్మెల్యే,బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఓయూలా కాలేజీ మెస్‌లో పాడైపోయిన అన్నం పెడుతున్నారని విద్యార్థులు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేయడం కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ దుస్థితికి అద్దం పడుతోందని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వేయి కోట్లు ఇస్తానని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి గారు.. కనీసం విద్యార్థులకు ఒక పూట మంచి భోజనం పెట్టలేక పోవడం సిగ్గుచేటు అని హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజనంలో



గొడ్డుకారం, గురుకులాల్లో పురుగుల అన్నం, ఇప్పుడు యూనివర్సిటీల్లో పాడైపోయిన భోజనం.. ఇదేనా కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో సాధించిన ఘనత అని నిలదీశారు. అడుగడుగునా యూనివర్సిటీ పర్యవేక్షణలో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. రేవంత్ రెడ్డి గారూ.. మీ చేతగానితనంతో విద్యార్థుల భవిష్యత్తును, ఆరోగ్యాన్ని ఆగం చేయకండి అని హరీశ్‌రావు హితవుపలికారు. ఇప్పటికైనా ప్రగల్భాలు మాని.. విద్యార్థులకు కడుపునిండా మంచి భోజనం పెట్టండని సూచించారు.

-----

# వైయస్సార్ సేవా సంఘం లోగో వెబ్ సైట్ ను ఆవిష్కరించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి..




**(తాడేపల్లి):** విజయవాడ తాడేపల్లి లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా వైయస్సార్ సేవా సంఘం లోగో అలాగే వెబ్ సైట్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన ఆనందం వ్యక్తం చేస్తూ అందరిని శాలువాతో సత్కరించి వారికి అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మల్లు సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం వైఎస్ఆర్సిపినాయకులుసాతాలగోపాల్,పి.రామచంద్రారెడ్డి,వెంకట్ రెడ్డి,వెంకటస్వామి రెడ్డి,రాంభూపాల్ రెడ్డి,నరేందర్ రెడ్డి,రంగారెడ్డి,రాయల్ తదితరులు పాల్గొన్నారు.

# సభా హక్కుల ఉల్లంఘన ఇస్తే గట్టిగా జవాబిస్తా

## కుక్క వ్యవహారంపై రేణుకా చౌదరి ఘాటు స్పందన

**న్యూఢిల్లీ,డిసెంబరు3:** కాంగ్రెస్ ఫైర్‌బ్రాండ్ ఎంపీ రేణుకా చౌదరి తన కారులో ఒక కుక్కను తీసుకుని పార్లమెంటు ఆవరణలోకి రావడం ఇటీవల సంచలనమైంది. ఎంపీలకు కల్పించిన హక్కులకు ఇది విరుద్ధమని బీజేపీ దీనిపై మండిపడగా, ఆమెపై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం ప్రవేశపెట్టనున్నారనే ప్రచారం జరిగింది. దీనిపై పార్లమెంటు వెలుపల ఆమెను మీడియా బుధవారంనాడు ప్రశ్నించినప్పుడు ఆమె 'బౌ బౌ' అంటూ రియాక్షన్ ఇచ్చారు. 'ఇంతకంటే ఏమి చెప్పాలి? తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు చూద్దాం. సమస్య ఏముంది? అది వచ్చినప్పుడు గట్టి సమాధానమిస్తాను' అని చెప్పారు. పార్లమెంటు సమావేశాల రేణుకా చౌదరి కారులో ఒక శునకాన్ని తీసుకుని పార్లమెంటు ఆవరణలోకి వచ్చారు. వెంటనే భద్రతా సిబ్బంది ఆ కుక్కను వెనక్కి పంపేశారు. తాను రోడ్డుపై వస్తున్నప్పుడు రెండు వాహనాలు ఢీకొని మధ్యలో కుక్కపిల్ల కనిపించిందని, అది గాయపడి ఉంటుందని భావించి కారులో తీసుకువచ్చానని, ఇక్కడకు వచ్చిన వెంటనే ఆ కుక్కను తన ఇంటికి పంపించేశానని చెప్పారు. ఇందులో సమస్య ఏముందని ప్రశ్నించారు. రేణుకా చౌదరి చర్యను బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ తప్పుపట్టడంతో ఆమె తిరిగి స్పందించారు. కాలుష్యంతో జనం చనిపోతున్నారు. దానిపై ఎవరికీ ఎలాంటి బాధ లేదు. బీఎల్ఓలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వాళ్ల కుటుంబాలు అతలాకుతలమవుతున్నాయి. అయినా వాళ్లకు ఎలాంటి పట్టింపూ లేదు. కార్మిక చట్టాలు రుద్దుతున్నారు. సంచార్ సాథీ యాప్ బలవంతంగా మనపై రుద్దుతున్నారు. కానీ రేణుకా చౌదరి కుక్క అందరికీ ఆందోళనకరమైన విషయంగా కనిపిస్తోంది. ఇంతకంటే ఏమి చెప్పాలి? మూగజీవాలను నేను ప్రేమిస్తూనే ఉంటాను' అని అన్నారు. పార్లమెంటు ఆవరణలోకి కుక్కలు రాకూడదనే నిషేధం ఏదీ లేదని, అటల్ బిహారీ వాజ్‌పేయి కూడా ఒకసారి ఎద్దులబండిపై వచ్చారని గుర్తుచేశారు.

# ఢిల్లీ వెళ్లిన డిప్యూటి సిఎం డికె

## నాయకత్వ మార్పుపై మళ్లీ ఊహాగానాలు



**బెంగళూరు,డిసెంబరు3 :** కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బుధవారంనాడు ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. రాష్ట్రంలో నాయకత్వ మార్పు వ్యవహారంపై ముందుగా కలిసి చర్చించుకోండంటూ కాంగ్రెస్ అధిష్ఠానం సూచించడంతో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇటీవల పరస్పరం బ్రేక్‌ఫాస్ట్ ఆతిథ్యం ఇచ్చిపుచ్చుకోవడం జరిగాయి. ఇరువురు నేతలూ మీడియా ముందుకు వచ్చి తమ ఐక్యతను చాటుకున్నారు. ఈ నేపథ్యంలో డీకే శివకుమార్ ఢిల్లీ పర్యటనకు బయలుదేరడం ఆసక్తికరమైంది. అయితే ఇదెలాంటి రాజకీయ పర్యటన కాదని బెంగళూరులో మీడియాకు డీకే తెలిపారు. ఢిల్లీలో ఒక వివాహ కార్యక్రమానికి హాజరవుతున్నాననీ, రెండు మీటింగ్‌లు కూడా ఉంటాయని డిప్యూటీ సీఎం తెలిపారు. 'ఓట్ చోరీ'పై ఈనెల 14న ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించనున్న ర్యాలీ ఏర్పాట్లను కూడా తాను చూసుకోవాల్సి ఉందని చెప్పారు. కాగా సీఎం సిద్దారామయ్యతో పాల్గొనాల్సిన ఒక కార్యక్రమం కోసం ఏఐసీసీ కార్యదర్శి కేసీ వేణుగోపాల్ బుధవారం ఉదయం మంగళూరు వచ్చారు. కేపీసీసీ అధ్యక్షుడు డీకే మద్దతుదారులు ఈ సందర్భంగా 'డీకే-డీకే' అంటూ నినాదాలు చేశారు. దీనిపై డీకేను మీడియా ప్రశ్నించినప్పుడు, కొందరు మోదీ-మోదీ అంటూ నినాదాలు చేస్తారని, మరికొందరు డీకే-డీకే అని, ఇంకొందరు రాహుల్-రాహుల్ అని, సిద్ధు-సిద్ధు అని నినాదాలు చేస్తుంటారని, అందులో తప్పేమీ లేదని అన్నారు. జనం తమ ప్రేమాభిమానాలను చాటుకోవడం సహజమేనని తెలిపారు. మంగళూరులో కేసీ వేణుగోపాల్‌తో కలిసి ఒక కార్యక్రమంలో పాల్గొన్న సిద్ధరామయ్య సైతం.. అధిష్ఠానం పిలిస్తే ఢిల్లీకి వెళ్తానని చెప్పారు.

------

# చెన్నైలో అఖండ-2 ప్రచారంలో బాలయ్య తమిళనాడు జన్మభూమి అంటూ వ్యాఖ్య

**చెన్నై,డిసెంబరు3 :** తన కొత్త సినిమా 'అఖండ 2' ప్రచారంలో భాగంగా ప్రముఖ నటుడు బాలకృష్ణ చెన్నై వెళ్లారు. అక్కడ నిర్వహించిన విలేకరులు సమావేశంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మద్రాస్ తన జన్మభూమి అని చెప్పిన ఆయన.. తెలంగాణను తన కర్మభూమిగా, ఆంధ్రప్రదేశ్ ఆత్మభూమిగా పేర్కొన్నారు. మద్రాస్‌లో తాను గడిపిన జీవితాన్ని, తమిళ దివంగత నటులను గుర్తుచేసుకున్నారు. చిత్రసీమకు వచ్చి 50 ఏళ్లు పూర్తవడం, ఇప్పటికీ హీరోగా కొనసాగుతుండటం గర్వంగా ఉందన్నారు. వరుసగా నాలుగు చిత్రాలు (అఖండ, వీర సింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్ హిట్లు కొట్టానని, 'అఖండ 2' ఆ జాబితాలో చేరనుందని నమ్మకంగా చెప్పారు. రొటీన్ చిత్రాల్లో నటించడం ఇష్టం లేదన్నారు. 'అఖండ 2' పాన్ ఇండియా స్థాయిలో డిసెంబరు 5న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ముంబయి, చిక్కబళ్లాపుర (కర్ణాటక), హైదరాబాద్, విశాఖపట్నంలో వేడుకలు నిర్వహించిన చిత్ర బృందం.. తాజాగా చెన్నై వెళ్లింది. మరోవైపు, బాలీవుడ్ మీడియాకు ఇచ్చిన 'అఖండ 2' టీమ్ ఇంటర్వ్యూ విడుదలైంది. పలు వీడియోలు క్లిప్పింగ్స్ నెట్టింట వైరల్‌గా మారాయి. హిందీలోనూ బాలకృష్ణ అన్‌స్టాపబుల్ అంటూ అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. మహా కుంభమేళాలో చేసిన షూటింగ్‌ను దర్శకుడు బోయపాటి శ్రీను గుర్తుచేసుకున్నారు. కొన్ని సన్నివేశాలు 2 కోట్ల భక్తుల మధ్య దాదాపు 10 గంటలపాటు నీటిలో షూట్ చేశామని తెలిపారు.

# సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

### రూ 16500 లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డ ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ -మరో ఇద్దరు డాక్యుమెంట్ అసిస్టెంట్ రైటర్స్

### మూడు సంవత్సరాల కిందట ఇదే నెలలో ఏసీబీ కి దొరికిన సబ్ రిజిస్టర్

**తాండూరు డిసెంబర్ 3 (రిపబ్లిక్ న్యూస్)**
తాండూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు జరిగాయి. బుధవారం తాండూరు పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలోడాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం ఒక వ్యక్తి వద్ద రూ 16 వేల 500 డిమాండ్ చేసిన ఇంచార్జ్ సబ్ రిజిస్ట్రార్ సాయి కుమార్ డబ్బులు తీసుకుంటుండగా ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఇట్టి వ్యవహారంలో ఇంచార్జ్ సబ్ రిజిస్ట్రార్ సాయి కుమార్, అసిస్టెంట్ డాక్యుమెంట్ రైటర్ సాయికుమార్,ప్రవేటు డాక్యుమెంట్ రైటర్ అసిస్టెంట్ అశోక్,ను పోలీసులు అదుపులో తీసుకొని కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ..
ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి తన ఫ్యామిలీ మెంబర్స్ పైన 7 ఫ్లాట్లను రిజిస్ట్రేషన్ చేయవలసి ఉండగా అతనికి ఇక్కడున్న ఓ ప్రైవేటు డాక్యుమెంట్ రైటర్ అసిస్టెంట్ అశోక్, ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ సాయి కి లంచం ఇవ్వవలసిందిగా పేర్కొనడంతో. ఫిర్యాదరుడు ఏసీబీని ఆశ్రయించడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు ఏడు డాక్యుమెంట్లకు రూ 16500 డబ్బులు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ సాయి, మరియు అసిస్టెంట్ డాక్యుమెంటల్ సాయికుమార్, అదేవిధంగా ప్రైవేటు డాక్యుమెంటర్ రైటర్ అసిస్టెంట్ అశోక్ ను పట్టుకోవడం జరిగిందని తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్టుగా తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1064 కి సమాచారం ఇవ్వవలసిందిగా డీఎస్పీ ఆనంద్ కుమార్ పేర్కొన్నారు.



ఏసీబీ కి పట్టుబడ్డ ముగ్గురు



వివరాలు వెల్లడిస్తున్న ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్

### 3 సంవత్సరాల క్రితం...

తాండూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మూడు సంవత్సరాల క్రితం ఇదే నెల డిసెంబర్ 5న 2022 నా రూపాయలు 25000 లంచం తీసుకుంటూ సప్ రిజిస్టర్ పట్టు పడ్డారు. మళ్లీ పునరావతం అయింది. తాండూర్ నియోజకవర్గం అక్రమాలకు ,అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారిందని పలువురు మేధావులు విమర్శిస్తున్నారు.

# అమెరికాలో తల్లీబిడ్డల హత్య కేసు

## హంతకుడు నజీర్ హమీద్‌పై రివార్డు ప్రకటన

**న్యూయార్క్,డిసెంబరు3 :** అమెరికాలో ఎనిమిదేళ్ల క్రితం కుమారుడితో సహా దారుణ హత్యకు గురైన శశికళా నర్రా మర్డర్ కేసు నిందితుడిపై రివార్డ్ ప్రకటిస్తూ ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును ఛేదించే క్రమంలో గత నెలలో నజీర్ హమీద్‌ను నిందితునిగా తేల్చిన దర్యాప్తు బృందం.. ప్రస్తుతం అతను పరారీలో ఉండటంతో అతడి ఆచూకీ తెలిపిన వారికి యాభై వేల అమెరికన్ డాలర్ల ప్రోత్సాహకం ఇస్తామని పేర్కొంది. అమెరికా న్యూజెర్సీలోని మాపుల్‌షేడ్ లో 2017 మార్చి 23న.. ఆంధ్రప్రదేశ్ కు చెందిన 40ఏళ్ల శశికళా నర్రా, ఆమె ఏడేళ్ల కుమారుడు అనీశ్ సాయిలు ఇంట్లో దారుణ హత్యకు గురయ్యారు. ఈ కేసులో తొలుత భర్త





హనుమంత రావు నర్రాపై అనుమానం వ్యక్తం చేసిన అధికారులు.. ఆ తర్వాత గత నవంబర్‌లో ల్యాప్‌టాప్ ఆధారంగా అసలు నిందితుడిగా నజీర్ హమీద్‌ను తేల్చారు. అయితే.. అతను హత్య జరిగిన ఆరు నెలలకే భారత్‌కు తరలిపోయి.. ప్రస్తుతం అక్కడే తలదాచుకుంటున్నట్టు అమెరికా అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే హమీద్‌పై అరెస్ట్ వారెంట్ జారీచేసినట్టు ఎఫ్బీఐ తెలిపింది. దీంతో పాటు అతడిని మోస్ట్ వాంటెడ్ నిందితుల జాబితాలో చేర్చి, ఆచూకీ తెలిపిన వారికి 50వేల డాలర్లు ఇస్తామని వెల్లడించింది. అయితే.. ఈ హత్యకు సంబంధించి ఇప్పటివరకూ ఎలాంటి కచ్చితమైన కారణాలూ తెలియరాలేదని దర్యాప్తు బృందం తెలిపింది. ఇంకా దర్యాప్తు కొనసాగుతుండటంతో మృతురాలి భర్త హనుమంతరావు కార్యకలాపాలపై నిఘా ఉంచినట్లు బర్లింగ్టన్ కౌంటీ ప్రాసిక్యూటర్ కార్యాలయ(ఃబీసెతినిణబీనీని అనీబీనిబా ఖననీబఃఇఃబీబినీస'బ క్షౌతిఇఃః) అధికారులు స్పష్టం చేశారు. ఇండియాలో తలదాచుకుంటున్న హమీద్‌ను అమెరికాకు రప్పించేందుకు అధికారులు చర్యలు ముమ్మరం చేశారు. అందులో భాగంగా అమెరికాలోని భారత రాయబారి వినయ్ క్వాత్రాకు.. న్యూజెర్సీ గవర్నర్ ఫిల్ మర్ఫీ ఇటీవల ఓ లేఖ కూడా రాశారు. భారత్‌తో ద్వైపాక్షిక ఒప్పందాల్లో భాగంగా హమీద్ అప్పగింతకు సంబంధించి భారత విదేశాంగ శాఖ సాయం కావాలని అందులో కోరారు.

# బెంగాల్‌లో సర్ సక్రమంగా సాగేలా చూడండి

## బిజెపి ఎంపిలకు మోడీ హితోక్తులు

**న్యూఢిల్లీ,డిసెంబరు3 :**
పశ్చిమబెంగాల్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అక్కడ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరుగుతోంది. దాని నిర్వహణపై బెంగాల్‌కు చెందిన భాజపా ఎంపీలకు ప్రధాని నరేంద్రమోదీ కీలక సూచనలు చేశారని సమాచారం. ఆ ప్రక్రియ సరళంగా, పారదర్శకంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. అర్హత ఉన్న ఓటర్లను చేర్చడం, అర్హత లేని వారిని తొలగించడమే దాని ఉద్దేశమని, ఇదే సందేశం క్షేత్రస్థాయికి చేరేలా చూసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు ప్రధాని సన్నిహితవర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇదిలాఉంటే.. ఎస్ఐఆర్‌కు



వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆందోళన చేపడుతోన్న సంగతి తెలిసిందే. ఈసీ 'భాజపా కమిషన్'గా మారిందని, దిల్లీ నుంచి వచ్చిన సూచనల ప్రకారం నడుచుకుంటోందని ఆరోపణలు చేస్తున్నారు. ఎన్ని కేంద్ర సంస్థలను రాష్ట్రంలోకి తీసుకువచ్చినా.. ఎంత ఖర్చుపెట్టినా తనను రాజకీయపరంగా ఓడించలేరని గతంలో విరుచుకుపడ్డారు. అలాగే 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉండాలని ఎంపీలకు మోదీ సూచించారు. అలాగే తృణమూల్ కాంగ్రెస్, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేర్లను ప్రస్తావించకుండా.. విపక్షాల ట్రాప్‌లో చిక్కవద్దని బెంగాల్ భాజపా ఎంపీలకు హితబోధ చేశారు. అంతేగాకుండా ఆ రాష్ట్రంలో భాజపా ఎదిగిన తీరును ప్రస్తావించారు. 2011లో అసెంబ్లీలో ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారని గుర్తుచేశారు. 2021లో ఆ సంఖ్య 65కు చేరింది. స్థానిక అంశాలపై ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని ఎంపీలతో పేర్కొన్నారు. కాగా.. కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తోన్న ఎస్ఐఆర్‌ను విపక్షాలు తొలి నుంచి వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మోదీ స్పందన వచ్చింది.

# ఇకపై అన్ని రకాల పాన్ మసాలా ప్యాకెట్లపై ధర ముద్రించడం తప్పనిసరి

### ఇప్పటివరకు ఉన్న చిన్న ప్యాకెట్ల మినహాయింపు రద్దు

### 2026 ఫిబ్రవరి 1 నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి

### పన్నుల వసూలు, వినియోగదారుల ప్రయోజనాలే లక్ష్యంగా ఈ మార్పు



పాన్ మసాలా ప్యాకెట్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్యాకెట్ పరిమాణం, బరువుతో సంబంధం లేకుండా ప్రతి పాన్ మసాలా ప్యాకెట్‌పై రిటైల్ అమ్మకం ధర ను తప్పనిసరిగా ముద్రించాలని ఆదేశించింది. ఈ కొత్త నిబంధనలు 2026 ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ మేరకు వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ 'లీగల్ మెట్రాలజీ (ప్యాకేజ్డ్ కమోడిటీస్) రెండవ (సవరణ) నిబంధనలు, 2025'ను అధికారికంగా విడుదల చేసింది. ఇప్పటివరకు 10 గ్రాములు లేదా అంతకంటే తక్కువ బరువున్న చిన్న ప్యాకెట్లకు ధర ముద్రణ నుంచి మినహాయింపు ఉండేది. తాజా సవరణతో ఆ మినహాయింపును తొలగించారు. దీంతో అన్ని రకాల ప్యాకెట్లపై ఎమ్మార్పీతో పాటు ఇతర చట్టబద్ధమైన ప్రకటనలన్నీ ముద్రించాల్సి ఉంటుంది.ఈ నిర్ణయం వెనుక రెండు ప్రధాన కారణాలున్నాయని కేంద్రం తెలిపింది. మొదటిది, వినియోగదారుల హక్కుల పరిరక్షణ. ప్యాకెట్ ఎంత చిన్నదైనా దానిపై ధర స్పష్టంగా ఉండటం వల్ల, కొనుగోలుదారులు మోసపోకుండా సరైన నిర్ణయం తీసుకునేందుకు వీలవుతుంది. రెండవది, జీఎస్టీ వసూళ్లను సులభతరం చేయడం. ఎమ్మార్పీ ఆధారిత పన్నుల విధానం సక్రమంగా అమలు కావడానికి, పన్నుల లెక్కింపు, వసూళ్లు పారదర్శకంగా జరగడానికి ఇది దోహదపడుతుందని మంత్రిత్వ శాఖ వివరించింది.ప్రస్తుతం పాన్ మసాలా, పొగాకు ఉత్పత్తులపై 28 శాతం జీఎస్టీతో పాటు అదనంగా పరిహార సెస్ కూడా విధిస్తున్నారు. ఈ అధిక పన్నులను కొనసాగించేందుకు జీఎస్టీ పరిహార సెస్‌ను ఎక్సైజ్ లెవీతో భర్తీ చేసేందుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ త్వరలో బిల్లులు ప్రవేశపెట్టనున్నారు.

# ఆటోలో అనుమానాస్పదంగా ఇద్దరు మృతదేహాలు

### దర్యాప్తు చేపట్టిన పోలీసులు




**హైదరాబాద్,డిసెంబర్3:** నగరంలోని చాంద్రాయణగుట్టలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో మృతిచెందడం కలకలం రేపింది. రోమన్ హోటల్ ఎదురుగా ఉన్న ఓ ఆటోలో ఇద్దరి మృతదేహాలను స్థానికులు గుర్తించారు. పోలీసులకు సమాచారం అందించడంతో వారు అక్కడికి చేరుకుని పరిశీలించారు. మృతులను జహంగీర్ (24), ఇర్ఫాన్ (25)గా గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అధిక మోతాదులో డ్రగ్స్ తీసుకోవడంతోనే వారు మృతిచెందినట్లు భావిస్తున్నారు. ఘటనాస్థలంలో క్లూస్ టీమ్ ఆధారాలను సేకరించింది. అక్కడ మూడు సిరంజీలు లభ్యమయ్యాయి. మరో వ్యక్తి పరారైనట్లు సమాచారం. ఆ ప్రాంతంలోని సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు.. ఘటనా స్థలంలో క్లూస్ టీమ్ సాయం తో ఆధారాలు సేకరించారు. అక్కడ మూడు సిరంజీలు లభించాయి. దీంతో అధిక మోతాదులోడ్రగ్స్ తీసుకోవడంతోనే వారు చనిపోయి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

# ఎన్నికల సంస్కరణలపై చర్చించే దమ్ముందా?





న్యూఢిల్లీ, **డిసెంబర్ 3 :**
పార్లమెంట్ బృహత్తర బాధ్యతను నిర్వహించాల్సిన సమయం వచ్చింది. సమగ్ర ఎన్నికల సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. దీనిపై పార్లమెంటులో విస్తృతంగా చర్చించాలి. అప్పుడే ఎన్నికల సంస్కరలప చర్చకు అర్థం ఉంటుంది. రాజ్యాంగం గురించి గొప్పగా మాట్లాడుతున్న వారు అప్పుడు రాజ్యాంగ వ్యవస్థ అయిన ఎన్నికల సంఘంపై విమర్శలు చేయకుండా చూడాలి. అలా చేస్తే శిక్షార్హులు అయ్యేలా చేయగలగాలి. సర్‌పై చర్చకు అనుమతించినందున పార్లమెంటులో ఈ అంశాలన్నీ చర్చించాలి. అనేకానేక అంశాలు చర్చ చేయాలి. దేశానికి గుదిబండగా మారిన గవర్నర్ వ్యవస్థ, మండలి వ్యవస్థ, ఒకే వ్యక్తి వరుసగా చట్టసభలకు ఎన్నికవ్వడం, డబుల్ పెన్షన్లు పొందడం వంటివన్నీ ఈ ఎన్నికల సంస్కరణలపై జరిగే చర్చలో భాగం కావాలి. అప్పుడే ప్రభుత్వ చిత్తశుద్ధి కూడా బయట పడుతుంది. అలాగే విపక్షాల నిజాయితీ కూడా ప్రజలకు తెలుస్తుంది. ఎన్నికల సంస్కరణలపై తూతూ మంత్రంగా చర్చించకుండా ఈ అంశాలను చర్చించాలి. విపక్షాల సూచనలనలు పరిగణించాలి. అంతా కలసి సమగ్ర ఎన్నికల విధానం రూపొందించాలి. అలాగే ఇటీవల పదవీ విరమణ చేస్తూ..సుప్రీం ప్రధాన న్యయామూర్తి బిఆర్ గవాయ్ చేసిన వ్యాఖ్యలను కూడా చర్చించాలి. ఎస్సీల్లో క్రిమిలేయర్ వర్తింప చేయాలన్న సూచనలు సభముందు చర్చించాలి. ఇకపోతే... ఇంతగా టెక్నాలజీ పెరిగినా..దానిని కేంద్ర ఎన్నికల సంఘం వినియోగించుకోవడం లేదేమో అని అనిపిస్తోంది. ఓటర్ల జాబితా మొదలు, ఓటరు నమోదు ప్రక్రియన సులువుగా చేయడం, లేని ఓట్లను తొలగించడం అన్నది సులువుగా జరగాలి. కానీ అలా జరగడం లేదనడానికి సర్ ప్రక్రియపై వస్తున్న ఆరోపణలు రుజువు చేస్తున్నాయి. ఇటీవల ఉడాయ్ 2కోట్ల ఆధార్ కార్డులన నంబర్లను తొలగించింది. ఎక్కడా గందరగోళ రాలేదు. కాన ఓటు వషయంలో మాత్రం గందరగోళం ఏర్పడుతోంది. పక్కాగా ఓటు నమోదు, జాబితా రూపకల్పన, ఓటు అడ్రస్ మార్చుకోవడం అన్నది కంప్యూటర్ ముందు కూర్చుంటే అయిపోవాలి. నకిలీ ఓటు నమోదయితే కఠిన శిక్షలు అమలు కావాలి. మనదేశంలో తప్పులకు కఠిన శిక్షలు లేకపోవడం వల్లనే నేరాలకు ఆస్కారం ఏర్పడుతోంది. ఇప్పటికైనా కేంద్ర ఎన్నికల సంఘం ఈ తరహాలో ఆలోచన చేయాలి. ఓటును ఆధార్‌తో అనుసంధానం చేయడమే గాకుండా పక్కా ఓటరు కార్డు, జాబితాను రూపొందించాలి. సర్ లాంటి ప్రక్రియను ప్రతి ఎన్నికలకు ముందు జరపాలి. దొంగ ఓట్లను, చనిపోయిన వారి ఓట్లను నిరంతరం తొలగించేలా వ్యవస్థను రూపొందించాలి. ఇకపోతే భారత ఎన్నికల సంఘం 12 రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్, దాని అమలు విధానం సర్వత్రా చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో భవిష్యత్‌లో ఇలాంటి వివాదాలు రాకుండా పక్కాగా లక్ష్యాలను నిర్దేశించేలా పార్లమెంట్ చట్టాలను ఆమోదించాలి. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌తోపాటు గుజరాత్‌లో సర్‌పై వివాదాలు రాకుండా చేయగలగాలి. ఇకపోతే బిఎల్ఓల మృతి వార్తలను దీనికి ఆపాదిస్తూ అసలు వ్యవస్థ పనిచేయకుండా చేయాలన్న మమతా బెనర్జీ లాంటి వారికి గట్టిగా సమాధానం చెప్పాలి. బీహార్‌లో ప్రారంభమైన ఎస్ఐఆర్ పక్రియ రాజ్యాంగబద్ధతపై సుప్రీంకోర్టు విచారించింది. ఇసి నుంచి వివరాలు తీసుకుంది. అయినా వివాదాలు సృష్టించేందకు విపక్షాలు చేస్తున్న ప్రయత్నాలు సరికాదు. ఇది రాజ్యాంగ విధులను అడ్డుకోవడం తప్ప మరోటి కాదు. ఓటర్లు బూత్ లెవల్ అధికారుల ద్వారా అందజేయ బడిన ఎన్యూమరేషన్ ఫారాలను నింపి, తమ వివరాలను 2002-2005 నాటి ఓటర్ల జాబితాలతో సరిపోల్చాలి. 12 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎక్కువ మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశామని ఇసిఐ చెబుతున్నది. నిజమైన ఓటర్లు నింపాదిగా ఉండవచ్చు.
వచ్చే నెలలో విడుదల కాబోయే ముసాయిదా జాబితాల్లో నమోదుకి అవసరమైన పత్రాలపై కూడా గందరగోళం లేకుండా చూడాలి. ఇంటింటికీ వెళ్లాలని చెప్పిన మార్గదర్శకాలకు అనుగుణంగా క్షేత్రస్తాయిలో బిఎల్‌వోలు పనిచేయాలి. పక్కాగా సమాచారం సేకరించాలి. ప్రతి ఓటరూ పాత రికార్డులు లేదా ఇసిఐ పేర్కొన్న పత్రాల ఆధారంగా తన చెల్లుబాటు నిరూపించాలి. సవరించిన జాబితాల్లో తప్పుడు నమోదు సమస్యలను కూడా పరిశీలించడం ద్వారా ఎక్కడా ఎలాంటి అపోహలకు తావులేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిదే. సార్వత్రిక వయోజన ఓటుహక్కును పరిరక్షించేందుకు, సాంకేతిక ఆధారిత డీ డూప్లికేషన్ తోపాటు, మరింత ఓర్పుతో ఇంటింటికీ వెళ్లి ధృవీకరణ చేసే పద్ధతిని ఇసిఐ ఎంచుకోవాలి. ప్రధానంగా టెక్నాలిజితీ నకిలీ ఓట్లకు చెక్ పెట్టవచ్చు. ఎఐ వినియోగం పెంచుకోవాలి. వయోజనులందరికీ ఓటుహక్కు పరిరక్షణ కంటే మరో ధర్మం ఉండరాదు. ఎన్నో సంవత్సరాలుగా ఓటర్ల జాబితాల్లో ఉన్న పౌరులు తమ అర్హతను నిరూపించుకోవాల్సిన పరిస్థితి రాకుండా చూడాలి. ఖచ్చితమైన నమోదు బాధ్యతను కేంద్ర ఎన్నికల సంఘం పాటించాలి. అంతేగాక గందరగోళానికి దారితీసేలా చర్యలు ఉండరాదు. ఈ క్రమంలో కేంద్రం కూడా చిత్తశుద్ధితో వ్యవహరించాలి. ఓటరు నమోదు అన్నది వ్యవస్థీకృతం కావాలి. పక్కాగా ఓటు నమోదు సాగాలి. ఎన్నికల సంస్కరణలపై చర్చలో ఇలాంటి అంశాలను అన్నింటినీ చర్చించాలి. విపక్షాల సూచనలను కూడా పరిగణలోకి తీసుకోవాలి. దేశం అభివృద్ధి చెందాలంటే పక్కా ఓటు నమోదు వ్యవహారం ఉండాలి. లోటుపాట్లను చర్చించి సమగ్ర విధానంతో ముందుకు సాగేలా సవరణలకు వెనకాడరాదు.

## అడ్డూ అదుపులేని వెండి ధరలు

**వేలల్లో పెరుగుతూ బంగారానికి సవాల్**

**రూ.1,84,727 వద్ద ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరిక**

న్యూఢిల్లీ, **డిసెంబర్ 3**



వెండిధరలు అదరగొడుతున్నాయి. బంగారంతో నాకేంటి పోటీ అన్నట్లుగా అమాంతంగా పెరుగుతున్నాయి. పెరగడమే తప్ప తగ్గడం లేదు. సరిగ్గా ఏడాది క్రితం వెండి ధర కిలో తొలిసారి లక్ష రూపాయలు దాటితే అంతా అబ్బో అనుకున్నారు. కానీ, ఇప్పుడు అదే వెండి పసిడికి ఏమాత్రం తక్కువ కానంటోంది. పట్టపగ్గాల్లేకుండా దూసుకెళుతోంది. దేశీయంగా కిలో వెండి రూ.1.84 లక్షల వద్ద సరికొత్త రికార్డు గరిష్ఠాలను నమోదు చేసింది. అటు పసిడి సైతం రూ.1.30 లక్షల పైనే పలుకుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ధర పెరగడానికి తోడు, రూపాయి విలువ పతనం కావడమూ ఈ లోహాల ధరల పెరుగుదలకు కారణమని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు. వెండి అత్యధికంగా రూ.3,126 పెరిగి రూ.1,84,727 వద్ద ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరింది. బుధవారం డాలరుతో రూపాయి మారకం విలువ 90 మార్కు దాటింది. దీంతో దేశీయంగా వీటి ధరలు పెరిగాయి. దీనికితోడు యూఎస్ ఫెడ్ వడ్డీరేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు కూడా అంతర్జాతీయ మార్కెట్‌లో ఫ్యూచర్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు పెరుగుదలకు కారణమని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు. అంతర్జాతీయ విపణిలో స్పాట్ గోల్డ్ ఔన్సు 4,204 వద్ద ట్రేడవుతోంది. వెండి ఔన్సు 57.90 డాలర్ల వద్ద కొనసాగుతోంది. మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి రూ.1.32 లక్షలు పలుకుతుండగా.. కిలో వెండి రూ.1.83 లక్షలుగా ఉంది. గతంలో దేవుళ్ల బొమ్మలు, పూజా సామగ్రి, సంపన్నుల ఇళ్లల్లో పళ్లాలు, గ్లాసులకు వెండిని దేశీయంగా వినియోగించేవారు. కొవిడ్ తర్వాత పరిస్థితులు మారాయి. పారిశ్రామికంగా వెండి వినియోగం పెరిగింది. సౌర విద్యుత్ రంగం, విద్యుత్ కార్లు, మొబైల్స్ తదితర రంగాల నుంచి దీనికి డిమాండ్ పెరిగింది. దీనికితోడు చిన్న మదుపరులు పెట్టుబడి కోసం వెండిని కొనడం ప్రారంభించారు. ద్రవ్యోల్బణాన్ని తట్టుకునే శక్తి బంగారంతో పాటు వెండికీ ఉందని చెబుతుండటంతో, మదుపరుల్లో ఆసక్తి పెరుగుతోంది. దీంతో ఈటీఎఫ్‌లలో పెట్టుబడులు పెడుతున్నారు.

-----------

## మరింతగా క్షీణించిన రూపాయి

ముంబై, **డిసెంబర్ 3**



యుఎస్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ కనిష్ట స్థాయికి పడిపోయింది. ఉదయం ట్రేడింగ్‌లో 6 పైసలు తగ్గి చరిత్రలో తొలిసారిగా 90.02కి చేరుకుంది. గ్రీన్‌బ్యాక్‌తో పోలిస్తే 89.96 వద్ద ప్రారంభమైన రూపాయి, రికార్డు స్థాయిలో 90.15కి చేరుకుంది. తరువాత కొంత కోలుకుని 90.02 వద్ద ట్రేడవుతోంది. ఇది దాని మునుపటి ముగింపు కంటే 6 పైసలు తగ్గింది. బ్యాంకులు అధిక స్థాయిలో యుఎస్ డాలర్లను నిరంతరం కొనుగోలు చేయడం, ఎఫ్ఐఐ ఇన్‌ఫ్లోలు కొనసాగడం దీనికి కారణమని చెబుతున్నారు. దేశీయ స్టాక్ మార్కెట్లలో, సెన్సెక్స్ 165.35 పాయింట్లు తగ్గి 84,972.92కు, నిఫ్టీ 77.85 పాయింట్లు తగ్గి 25,954.35కు చేరుకుంది. రూపాయి క్షీణత అకస్మాత్తుగా సంభవించలేదు. ఇది 2025 అంతటా క్రమంగా తగ్గుతూ వచ్చింది. అప్పుడప్పుడు తిరిగి పుంజుకునే సంకేతాలు వచ్చినప్పటికీ కొనసాగలేకపోయింది. 2025 ప్రారంభంలో రూపాయి బలహీనపడటం ప్రారంభమైంది. 2025 జనవరి మధ్య నాటికి, రూ.86.70కి పడిపోయింది. మార్చి 10న 30 పైసలు తగ్గి సుమారు రూ.87.25కి చేరుకుంది. సెప్టెంబర్‌లో ఇది ఆల్‌టైమ్ కనిష్ట స్థాయికి చేరుకుంది. దాదాపు రూ.88.79కి చేరుకుంది. నవంబర్ 21న రూ.89.49కి పడిపోయింది. నవంబర్ చివరిలో ఇది కోలుకునే సంకేతాలను చూపించింది. కొన్ని రోజుల్లో రూపాయి రూ.89.26- రూ.89.28 మధ్య ట్రేడవుతూ నిలిచింది. కానీ దీనిని నిలబెట్టుకోలేకపోయింది. డిసెంబర్ నాటికి ఇది 90 దాటి దిగువకు పడిపోయింది.


## లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఎంపిల ఆందోళన

న్యూఢిల్లీ, **డిసెంబర్ 3** మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా బుధవారం ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంటు ఆవరణలో నిరసన చేపట్టారు. ఈ నిరసనలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, ఇండియా బ్లాక్ ఎంపీలు పాల్గొన్నారు. 'కార్పొరేట్ జంగిల్ రాజ్‌కి నో ? కార్మిక న్యాయానికి ఎస్' అని రాసిన బ్యానర్లు పట్టుకుని ప్రతిపక్ష ఎంపీలు నిరసన తెలిపారు.
కాగా, పార్లమెంటు సమావేశాల రెండో రోజు కూడా ఎస్ఐఆర్‌పై చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుబట్టడంతో.. కేంద్ర ప్రభుత్వం దీనిపై డిసెంబర్ 9న చర్చించేందుకు ఆమోదించింది. డిసెంబర్ 1 నుంచి 19 వరకు పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరగనున్నాయి.

## పల్నాడు జిల్లాలో స్క్రబ్ టైఫస్ కలకలం

**ఇప్పటికే ఇద్దరు మృతి చెందగా..కొందరికి లక్షణాలు**

**పల్నాడు, డిసెంబర్ 3**




పల్నాడు జిల్లాలో స్క్రబ్ టైఫస్ కలకలం సృష్టిస్తుంది. ఈ లక్షణాలతో ఇద్దరు మహిళలు మృతి చెందారు. అలానే మరొకరు చికిత్స పొందుతున్నారు. ముప్పాళ్ల మండలం రుద్రవరం గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థిని జ్యోతి జ్వరం, ఒంటినొప్పులతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 20 రోజుల క్రితం మరణించింది. రాజుపాలెంకు చెందిన వృద్ధురాలు నాగమ్మ కూడా జ్వరంతో చికిత్స పొందుతూ 20 రోజుల క్రితం మృతి చెందింది. అలానే రాజుపాలెం మండలం కొత్తూరుకు చెందిన మరో వృద్ధురాలు సాలమ్మ కూడా స్క్రబ్ టైఫస్ లక్షణాలతో ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. చనిపోయిన జ్యోతి, నాగమ్మల శాంపిల్స్ ను టెస్టుల కోసం ముంబై పంపించారు. పరీక్షల్లో స్క్రబ్ టైఫస్‌తో మృతిచెందినట్లు రిపోర్టుల్లో తేలినట్లు ప్రచారం జరుగుతుంది. దీని గురించి స్పష్టత రావాల్సి ఉంది.
స్క్రబ్ టైఫస్ వ్యాధి గురించి వైద్యులు పలు వివరాలు తెలిపారు. నల్లిని పోలిన చిన్న కీటకం స్క్రబ్ టైఫస్. గత కొన్నేళ్లుగా జిల్లాలో తన ఉనికిని చాటుకుంటూనే ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దీని బారినపడి ఇబ్బంది పడుతున్న వారి సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. స్క్రబ్ టైఫస్ కాటుతో సోకే బ్యాక్టీరియా ప్రభావాన్ని గుర్తించేందుకు గుంటూరు సమగ్రాసుపత్రిలో ప్రయోగశాల ఉందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి తెలిపారు. అనుమానిత లక్షణాలున్న వారి రక్త నమునాలు పంపితే నిర్ధారణ పరీక్షలు చేస్తామని వైద్యులు తెలిపారు. పాజిటివ్‌గా గుర్తిస్తే చికిత్స అందిస్తారని వైద్యాధికారి డాక్టర్ రవి తెలిపారు. ఇది మనుషుల నుంచి మనుషులకు వ్యాపించదని వివరించారు. తగిన జాగ్రత్తలు తప్పనిసరి అని వైద్యనిపుణులు సూచిస్తున్నారు.

## అమరావతికి అధికారిక హోదా.. కేంద్రం లైన్ క్లియర్?

అమరావతి **డిసెంబర్ 3**



ఏపీ రాజధాని అమరావతికి అన్ని రకాల చిక్కులు తొలగిపోనున్నాయి. ఆంధ్రప్రదేశ్ కు అమరావతి ఏకైక రాజధానిగా నోటిఫై చేస్తూ కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు శీతాకాల సమావేశాలలోనే ఈ మేరకు బిల్లు ప్రవేశపెట్టి చట్టం చేయాలని కేంద్రం అడుగులు వేస్తోందని అంటున్నారు. న్యాయశాఖ పరిశీలనలో ఉన్న ఈ బిల్లు త్వరలో లోక్ సభ ముందుకు రానుందని, ఆ తర్వాత రాజ్యసభలో ప్రవేశపెట్టి రాష్ట్రపతి ఆమోదానికి పంపుతారని అంటున్నారు.
ఏపీ రాజధానిగా 2015లోనే రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. అయితే దీనిపై కేంద్రం గెజిట్ విడుదల చేయకపోవడంతో పలు రకాల సమస్యలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో గత ఏడాది జరిగిన ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిపై గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని కేంద్రాన్ని కోరుతూ వస్తున్నారు. ఆయన వినతిపై కేంద్రం కూడా సానుకూలంగానే స్పందిస్తూ వచ్చింది. అయితే గత 18 నెలలుగా పార్లమెంటులో ఈ దిశగా ఒక్క అడుగు ముందుకు పడలేదు. ఈ నేపథ్యంలో ఇటీవల అమరావతి రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనలకు సిద్ధమయ్యారు.
ఈ పరిస్థితులను గమనించిన ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి రాజధాని రైతుల తరఫున, రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొంటున్న ఇబ్బందులపైన కేంద్రంతో చర్చించారని అంటున్నారు. ఇక ప్రధాని మోదీ కూడా అమరావతిపై తక్షణం బిల్లు పెట్టాలని ఆదేశించడంతో ఈ డిసెంబరులో పార్లమెంటుకు అమరావతి బిల్లు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంపై పునఃసమీక్షించి సెక్షన్ 5లో అమరావతి రాజధానిగా చేర్చితే.. రాజధానికి అధికారిక గుర్తింపు వస్తుందని అంటున్నారు. దీనివల్ల భవిష్యత్తులో ఎవరూ రాజధానిని అమరావతి నుంచి కదపలేరని అంటున్నారు.
2015లో రాష్ట్ర ప్రభుత్వం అమరావతిని రాజధానిగా ప్రకటించింది. ఎక్కడా లేనట్లు రైతుల నుంచి 34 వేల ఎకరాలను భూమిని సమీకరించి రాజధాని నిర్మాణాన్ని ప్రారంభించింది. అయితే కేంద్రం గెజిట్ లో రాజధానిగా అమరావతిని నోటిఫై చేయకపోవడం వల్ల 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం అమరావతిపై యూటర్న్ తీసుకుంది. మూడు రాజధానుల ప్రతిపాదనను తెరపైకి తీసుకువచ్చింది. దీంతో రాజధాని రైతులు తీవ్ర ఆందోళనలు వ్యక్తం చేశారు. దీంతో గత ఎన్నికల్లో రాజధాని అమరావతికి అనుకూలంగా ప్రజలు తీర్పునిచ్చారు. ఇక రైతులు కూడా చంద్రబాబు అధికారంలోకి వస్తే రాజధానిని తరలించకుండా చట్టం చేయాలని పట్టుబట్టారు. ఈ నేపథ్యంలో కేంద్రంపై సీఎం ఒత్తిడి చేస్తూ వస్తున్నారు. ఎట్టకేలకు సీఎం ఒత్తిడి ఫలించి రాజధాని అమరావతికి అధికారిక హోదా ఇచ్చేలా అడుగులు పడుతున్నాయని అంటున్నారు.


# ప్రియాంక చోప్రాకు కల్కిలో ఆఫర్?



ప్రపంచవ్యాప్తంగా స్టార్‌డమ్ సంపాదించిన గ్లోబల్ ఐకాన్ ప్రియాంక చోప్రాకు తెలుగు ప్రేక్షకులలోను ప్రత్యేక గుర్తింపు ఉంది. మోడల్‌గా కెరీర్ ప్రారంభించి, ఆ తర్వాత బాలీవుడ్ నుంచి హాలీవుడ్ వరకు తనదైన ముద్ర వేసుకున్న ఆమె మహేష్ బాబు- ఎస్.ఎస్.రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం వారణాసిలో మందాకిని అనే కీలక పాత్రలో కనిపించనున్నారు. మహేష్ బాబు కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఈవెంట్‌లో ప్రియాంక తన లుక్‌తో ఆకట్టుకుంది. అయితే ఒకవైపు వారణాసి చిత్రం చేస్తున్న ప్రియాంక చోప్రా ఇప్పుడు మరో తెలుగు సినిమాకి సైన్ చేసిందని అంటున్నారు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కనున్న కల్కి 2 కోసం ఆమెని సంప్రదించగా దానికి ప్రియాంక గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని అంటున్నారు. కల్కి తొలి పార్ట్‌లో నటించిన దీపికా పదుకొణెళి పలు కారణాల వలన తప్పుకోవడంతో ఆ స్థానంలో ప్రియాంకని తీసుకుంటున్నట్టు టాక్.సీక్వెల్‌లో కమల్ హాసన్ విలన్‌గా కనిపించి తన నటనతో ప్రేక్షకుల మైండ్ బ్లాక్ చేయనున్నాడు. సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. మరి ప్రియాంక ఇందులో నటించనుందని వస్తున్న వార్తలలో నిజం ఎంత ఉందనేది తెలియాల్సి ఉంది. 2000లో మిస్ వరల్డ్‌గా కిరీటాన్ని గెలుచుకున్న ప్రియాంక, తర్వాత హిందీ చిత్రాల్లో వరుస విజయాలు సాధించారు. ఫ్యాషన్ చిత్రంతో జాతీయ ఉత్తమ నటి అవార్డును గెలుచుకుని దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందారు. ఆ తర్వాత హాలీవుడ్‌లో క్వాంటికో, బేవాచ్, సిటాడెల్ వంటి ప్రాజెక్టులతో అంతర్జాతీయ స్థాయిలో స్టార్‌డమ్ సంపాదించారు. రామ్ చరణ్‌తో కలిసి ఆమె నటించిన జంజీర్ రీమేక్‌తో టాలీవుడ్ ప్రేక్షకులకు సుపరిచితురాలయ్యారు. ఆ చిత్రం తెలుగులో తుఫాన్‌గా విడుదలైంది.

# సమంతకు నిడుమోరు గృహంలోకి ఆహ్వానం

## ఎమోషనల్ పోస్ట్ పంచుకున్న రాజ్ సోదరి శీతల్



అగ్ర కథానాయిక సమంత, దర్శకుడు రాజ్ నిడిమోరు జంటకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఇక డిసెంబర్ 2న సమంతకు అత్త వారింట్లో గ్రాండ్ వెల్‌కమ్ లభించింది. ఈ మేరకు రాజ్ సోదరి శీతల్ ఈ జంటకు విషెస్ చెబుతూ ఒక ఎమోషనల్ నోట్ పంచుకున్నారు. నిడిమోరు ఫ్యామిలీలోకి సమంతను ఆహ్వానిస్తూ ఎప్పుడూ ఆమెకు అండగా ఉంటానని అన్నారు. ప్రస్తుతం ఈ ఫ్యామిలీ ఫొటోను అభిమానులు షేర్ చేస్తున్నారు. ఆనందంతో మాటలు రావడం లేదు. గొప్ప భక్తుడు ఆర్తితో నిండిన హృదయంతో శివలింగాన్ని ఆలింగనం చేసుకుంటే ఎంత ఆనందంగా ఉంటాడో ఈరోజు నేను అలా ఉన్నాను. ఆనందబాష్పాలతో నా హృదయం ఉప్పొంగుతోంది. నేడు మా కుటుంబం పరిపూర్ణమైంది. సమంత- రాజ్ ఒకరినొకరు అర్థం చేసుకుంటూ ముందుకుసాగుతుండడం చూసి మాకెంతో గర్వంగా ఉంది. ఒకరిపై ఒకరికి గౌరవం, నిజాయతీతో రెండు హృదయాలు ఒకే మార్గాన్ని ఎంచుకున్నప్పుడు వారి జీవితం ప్రశాంతతో నిండిపోతుంది. మేము వీరికి ఎప్పుడూ అండగా ఉంటాము' అని రాసుకొచ్చారు. ఈషా ఫౌండేషన్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు.



# ఐటమ్ సాంగ్‌లతో పూజ అదుర్స్

## అల్లు అర్జున్-అట్లీ సినిమాలో ఛాన్స్ వచ్చినట్లు ప్రచారం

తెలుగు సినీ పరిశ్రమలో ఒకప్పుడు టాప్ హీరోలందరి సరసన వరుసగా నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న పూజా హెగ్డే, గత కొన్నేళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఆమె నటించిన కొన్ని పెద్ద సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడకపోయినా స్టార్ ఇమేజ్ ఏమాత్రం తగ్గలేదు. గ్లామర్, డాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్ లాంటి అంశాల్లో పూజాతో సరితూగే వారు లేరని చెప్పాలి. అల్లు అర్జున్, మహేశ్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, ప్రభాస్, రామ్ చరణ్ వంటి అగ్రనటులతో నటించటం ఆమె కెరీర్‌కే ప్రత్యేక గుర్తింపునిచ్చింది వరుస ఫ్లాప్‌ల వల్ల లీడ్ రోల్స్ తగ్గినా, పూజా మాత్రం వెనక్కి తగ్గలేదు. హీరోయిన్‌గా కాకపోయినా, స్పెషల్ సాంగ్స్, స్పెషల్ రోల్స్ చేసుకుంటూ తన స్టార్ ప్రెజెన్స్‌ను కొనసాగించాలని నిర్ణయించుకుంది. 'కూలీ' సినిమాలో 'మౌనిక' సాంగ్ విజయంతో పూజా మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఆమె డాన్స్, లుక్స్, గ్లామర్ ఆ పాటను దక్షిణాది వ్యాప్తంగా వైరల్ చేశాయి. ఈ సాంగ్ హిట్ తర్వాత పూజాకు స్పెషల్ సాంగ్ ఆఫర్లు వరుసగా వస్తున్నాయి. ఇండస్ట్రీ టాక్ ప్రకారం, అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ ప్రాజెక్ట్‌లోని ప్రత్యేక గీతం కోసం పూజా హెగ్డేను ఫైనల్ చేసినట్లు సమాచారం. ఈ సాంగ్ కోసం ఆమెకు రూ.5 కోట్లు పారితోషికం ఆఫర్ చేసినట్లు టాలీవుడ్ సర్కిల్స్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి.. ఒక ఐటెమ్ సాంగ్‌కి ఇది అరుదైన భారీ రేమ్యునరేషన్. ఇది పూజా మార్కెట్ ఇంకా బలంగానే ఉందని మరోసారి నిరూపిస్తోంది. సినిమా అవకాశాలు తగ్గినా, సోషల్ మీడియాలో మాత్రం పూజా హాట్ ఫేవరెట్. 2010లో మిస్ ఇండియా పోటీలో రెండోస్థానం సాధించి గ్లామర్ రంగంలోకి అడుగుపెట్టిన పూజా హెగ్డే 2012లో తమిళం 'ముగమూడి' ద్వారా సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. 2014లో వరుణ్ తేజ్ సరసన 'ముకుంద' తో టాలీవుడ్‌కి పరిచయం కాగా, ఆ తర్వాత 'ఒక లైలా కోసం', బాలీవుడ్‌లో 'మోహెంజో దారో' వంటి సినిమాలతో ప్రయాణం కొనసాగించింది. ప్రస్తుతం ఆమె ప్రధాన పాత్రలకంటే స్పెషల్ సాంగ్‌లపైనే దృష్టి పెడుతుంది. స్పెషల్ సాంగ్‌లతో తన మార్కెట్‌ను తిరిగి పదిలం చేసుకుంటున్న పూజా, త్వరలోనే మళ్లీ స్టార్ హీరోల సరసన హీరోయిన్‌గా కనిపించే అవకాశాలు బలంగా ఉన్నాయని టాక్.



# కార్తీ...తెలుగులో అన్నగారు వస్తారు

**స్టార్ నటుడు కార్తీ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం వా వాతియార్ . తెలుగులో ఈ చిత్రం అన్నగారు వస్తారు అనే పేరుతో విడుదల కాబోతుంది. నలన్ కుమారస్వామి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కృతి శెట్టి కథానాయికగా నటిస్తుండగా.. సత్యరాజ్, రాజ్‌కిరణ్, జిఎం సుందర్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. స్టూడియో గ్రీన్ పతాకంపై కెఇ జ్ఞానవేల్ రాజా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం నుంచి తాజాగా విడుదల తేదీని ప్రకటించింది చిత్రబృందం. ఈ సినిమాను డిసెంబర్ 12న తమిళంతో పాటు తెలుగులో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమాలో కార్తీ పోలీస్ పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు కార్తీ సర్దార్ 2ని కూడా విడుదలకు సిద్ధం చేస్తున్నాడు.**





# ఐఎండీబీ 2025 పాప్యులర్ స్టార్స్

## : జాబితాలో టాలీవుడ్‌కు నిరాశ.. టాప్‌లో బాలీవుడ్ కుర్రాళ్లు!




సినిమా రేటింగ్స్, రివ్యూలకు అత్యంత ప్రామాణిక వేదికగా భావించే ఇంటర్నెట్ మూవీ డేటా బేస్ (ఐఎండీబీ) ఈ ఏడాదికి గాను మోస్ట్ పాప్యులర్ భారతీయ తారల జాబితాను విడుదల చేసింది. ప్రతి ఏడాదిలాగే ఈసారి కూడా విడుదలైన ఈ లిస్ట్ సినీ అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. అయితే, ఈ జాబితాలో తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి ఒక్క నటుడికి కూడా స్థానం లభించకపోవడం గమనార్హం.ఐఎండీబీ విడుదల చేసిన వివరాల ప్రకారం ఈ ఏడాది పాప్యులర్ స్టార్స్ జాబితాలో 'సైయారా' సినిమాతో విజయం అందుకున్న బాలీవుడ్ యువ నటులు అహన్ పాండే, అనిత్ పడ్డా వరుసగా తొలి రెండు స్థానాల్లో నిలిచారు. 'కూలీ' చిత్రంలో ప్రత్యేక పాత్రలో కనిపించిన అగ్ర నటుడు ఆమిర్ ఖాన్ మూడో స్థానాన్ని దక్కించుకున్నారు. 'హెూమ్ బౌండ్' సినిమాతో మెప్పించిన ఇషాన్ ఖట్టర్ నాలుగో స్థానంలో, 'బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్' ఫేమ్ లక్ష్య ఐదో స్థానంలో నిలిచారు. ఇక దక్షిణాది నుంచి రష్మిక మందన్న ఆరో స్థానంలో నిలవగా, 'లోక' చిత్రంతో ఆకట్టుకున్న కళ్యాణి ప్రియదర్శన్ ఏడో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. 'ధడక్' సినిమా నటనకు గాను తృప్తి డిమ్రీ ఎనిమిదో స్థానం, రుక్మిణి వసంత్ తొమ్మిదో స్థానం, కన్నడ నటుడు రిషబ్ శెట్టి పదో స్థానంలో నిలిచారు.




# దురంధర్ మూవీపై సద్దుమణిగిన వివాదం

బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ హీరోగా రాబోతున్న తాజా చిత్రం 'ధురంధర్' పై తలెత్తిన వివాదంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ సినిమా కథకు, అమరుడైన మేజర్ మోహిత్ శర్మ జీవితానికి ఎటువంటి సంబంధం లేదని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ స్పష్టం చేసింది. మేజర్ మోహిత్ శర్మ జీవిత చరిత్ర ఆధారంగా తమ అనుమతి లేకుండా ఈ సినిమాను తెరకెక్కించారంటూ ఆయన తల్లిదండ్రులు కొద్ది రోజుల క్రితం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. మీడియాతో పాటు, సోషల్ మీడియాలోనూ ఈ సినిమా మేజర్ మోహిత్ శర్మ జీవితాధారంగానే తెరకెక్కిందన్న చర్చ జరిగిందని, దీనిపై చిత్ర బృందం తమను సంప్రదించడం గానీ, స్పందించడం గానీ చేయలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కారణంగా, సినిమాను తమకు ప్రత్యేకంగా చూపించాలని, అప్పటివరకు విడుదలను నిలిపివేయాలని వారు కోర్టును అభ్యర్థించారు. దీంతో ఢిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు ఈ సినిమాను పునః పరిశీలించింది.పునః పరిశీలన అనంతరం 'ధురంధర్' చిత్రం కేవలం ఒక కాల్పనిక కథ అని, ఇది మేజర్ మోహిత్ శర్మ జీవితాన్ని ఆధారంగా చేసుకుని రూపొందించబడలేదని కోర్టుకు నివేదించింది. దీంతో ఈ సినిమాపై ఉన్న వివాదం తాత్కాలికంగా సద్దుమణిగినట్లు అయింది.